చెరువు గట్టు జన్మకేంద్ర

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 75 పేజీలు: 16 వెల: 6.50


**4 నెలల్లోనే 85 వేల వీసాలు జారీచేసిన చైనా!**

వక్ఫ్‌చట్టంపై దాఖలయిన పిటిషన్ల విచారణ షురూ!

5లో

## 'సుప్రీం' చీఫ్‌జస్టిస్‌గా బిఆర్ గవాయి




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా నియమితులవుతున్నారు. ప్రస్తుత న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా పదవీకాలం వచ్చేనెల 13వ తేదీతో పూర్తి కావస్తుండటంతో బిఆర్‌గవాయిపేరును ఖన్నా ప్రభుత్వానికి సిఫారసుచేసారు. దీనితో దేశ అత్యున్నత న్యాయస్థానానికి రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తిగా గవాయి నియమితులవుతున్నారు. 1960 నవంబరు 24వ తేదీ జన్మించిన జస్టిస్ గవాయి కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్న కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి రామకృష్ణ సూర్యభాన్ గవాయి అంబేద్కర్ భావజాలం ఉన్న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు. మహారాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసారు. 1964 నుంచి 1998వరకూ కూడా ఆయన ఆర్‌పిఐనుంచి లోక్‌సభకు అమ్రావతి నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు.

బీహార్, సిక్కిం, కేరళ రాష్ట్రాల గవర్నర్‌గా కూడా పనిచేసారు. 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ అధికారంలోకి వచ్చింది. ఆయన సోదరుడు డాక్టర్ రాజేంద్ర గవాయి కూడా 2009లో రామ్‌దాస్ అథవాలేతో కలిసి పనిచేసారు. అయితే ఇద్దరిమధ్య తేడాలు రావడంతో గవాయి కూటమి ఒకటి తెరపైకి వచ్చింది. కాంగ్రెస్‌తో పొత్తులు కుదుర్చుకుంది. ఇక జస్టిస్ గవాయి పరంగాచూస్తే 1985లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ ప్లీడర్‌గా కూడా పనిచేసారు. 2003 నవంబరు 14వ తేదీ బాంబే హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. 16 ఏళ్లపాటు జడ్జిగా పనిచేసిన తర్వాత సుప్రీం కోర్టుకు పదోన్నతి పొందారు. ఆయన పేరును ఆనాటి సిజెఐ రంజన్ గగోయ్ ఆధ్వర్యంలోని కొల్లిజియం 2019లో ప్రతిపాదించారు. ఇపుడు కొత్తగా సిజెఐగా బాధ్యతలు స్వీకరించే గవాయి మే 14నుంచి 2025 నవంబరు 24వరకూ మాత్రమే పని >>2

# 15% ఆర్థిక వృద్ధి లక్ష్యం

**• 16వ ఆర్థిక సంఘం చైర్మన్‌తో సిఎం చంద్రబాబు భేటీ • రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు • రాష్ట్ర స్థితిగతులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**



**విజయవాడ, ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం 15శాతం గ్రోత్‌రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని సిఎం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నామని సిఎం అన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సిఎం వివరించారు. ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

2019 తరువాత నాటి ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్ర ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని సీఎం వివరించారు. గత 10 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు ప్రజెంటేషన్ ద్వారా సిఎం వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం అందించాలని కోరిన సిఎం..రాష్ట్రంలో నెలకొన్ని ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా కేంద్రం కేటాయింపులు జరిపేలా సిఫారసులు చేయాలని విన్నవించారు. నేను ప్రస్తుతం నాలుగవ సారి సిఎంగా ఉన్నాను. కానీ ఇన్ని సవాళ్లు, ఇన్ని ఆర్థిక కష్టాలు ఎప్పుడూ చూడలేదు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకత్వానికి రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అప్పుల కోసం గత ప్రభుత్వం తహసీల్దార్ ఆఫీస్‌లు కూడా తాకట్టు పెట్టింది. 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టింది. ఇలాంటి సమస్యల నుంచి బయటకు వచ్చి రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు గట్టి సంకల్పంతో పనిచేస్తున్నాం.

సంక్షేమ, అభివృద్ధి బ్యాలెన్స్ చేసుకుంటూ, సుపరిపాలన అందిస్తున్నాం. ఇలాంటి సమయంలో...ఈ రోజు మేం నిలబడేందుకు, ముందుకు వెళ్లేందుకు మీరు సాయం చేస్తే...రేపు పుంజుకుని మాకున్న బలంద్వారా అనూహ్య విజయాలు సాధిస్తాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో మా వంతు పాత్ర పోషిస్తాం. తద్వారా దేశ నిర్మాణంలో ముఖ్యమైన రాష్ట్రంగా నిలుస్తాం. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు, ఉద్యోగ కల్పనకు అవసరమైన పెట్టుబడులు సాధించేందుకు మేం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. జాబ్ ఫస్ట్ అనే నినాదంతో స్పీడ్ ఆఫ్ >>2

# మెగా సిటీగా అమరావతి

**గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ విలీనం**



**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తులో అమరావతి, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ అన్నీ కలిపి మెగాసిటీగా సిఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించారని పురపాలక శాఖమంత్రి పి. నారాయణ వెల్లడించారు. మెగాసిటీకి ఒక అంతర్జాతీయ విమానాశ్రయం అవసరమన్నారు. దాని నిర్మాణానికి 5 వేల ఎకరాలు కావాలని, ఆ మేరకు భూమి పరిశీలించాలని చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు. రాజధాని అమరావతిపై కొంతమంది లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతుల భూముల ధర నిలవాలన్నా, పెరగాలన్నా స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని చెప్పారు. విదేశాల నుంచి వచ్చి పరిశ్రమలు పెట్టాలంటే ఫ్లైట్ కనెక్టివిటి ఉండాలని, అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం కట్టాలనేది సిఎం చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి, >>2

## దోచుకున్న సొమ్ముతో సినిమా

**లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు**

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వంలో మద్యం కుంభకోణంలో భారీగా నిధులు దుర్వినియోగమైనట్లు అభియోగాలున్నాయి. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. కీలక నిందితునిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖరరెడ్డిపై సిట్ విచారణలోను, ఆయన ఇళ్లపై జరిగిన దాడుల్లో పలు సంచలన విషయాలు వెల్లడవుతు >>2

## యేటా పెరుగుతున్న రెవెన్యూ లోటు

**పనగారియాతో సిఎం చంద్రబాబు నాయుడు**

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.77,249 కోట్లు అవసరం కాగా... వరల్డ్ బ్యాంక్, హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా ఫండింగ్ రూ.31,000 కోట్లు సమకూరాయి. ఇంకా కావాల్సిన నిధులు రూ.47,000 కోట్లు అవసరమని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.బుధవారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో కలిసి స్వాగతంపలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం >>2




17-4pg2exHMNWJQE.qxd:17-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1



# 15% ఆర్థిక వృద్ధి లక్ష్యం



16వ ఆర్థిక సంఘం చైర్మన్ పనగారియాను సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో డి.సిఎం పవన్

>> డూయింగ్ బిజినెస్ అనే విధానంతో మేం పని చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన దేశానికి చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. పనగారియా నీతి ఆయోగ్‌లో పని చేసిన సమయంలోనే పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించారు. దేశంలో ఉన్న ఇతర జాతీయ ప్రాజెక్టుల పురోగతి మందగించడంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని సిఫారసు చేశారు. వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మీరు కూడా రావాలని కోరుతున్నాను" అని సిఎం అన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం... 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఎపిలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా" అని సిఎం అన్నారు. వివిధ అంశాలపై ఆర్థిక సంఘం తమ అభిప్రాయాలు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ పై చైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు ప్రశంసలు తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లారా అని సీఎంను పనగరియా అడిగారు... ఇంకా లేదని, వచ్చే నెలలో ప్రధానితో భేటీ సందర్భంగా ఆయనకు ఈ ప్రాజెక్ట్‌పై వివరిస్తామని సిఎం తెలిపారు. ప్రభుత్వ సేవలకు కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ వాట్సాప్ ద్వారా సేవలు పొందే పరిస్థితి తీసుకువస్తున్నామని రానున్న రోజుల్లో 1000 సేవలు అందిస్తామని సిఎం ఈ సందర్భంగా చెప్పారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం తమను ఎంతో ఆశ్చర్య పరిచిందని, వృద్ధి గణాంకాలపై ఇంత లోతుగా విశ్లేషించడం, కేంద్ర సాయం పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను పనగారియా ప్రశంసించారు. మరోవైపు 30 ఏళ్ల క్రితం తాను హైదరాబాద్ వెళ్లిన నాటికి... నేటికీ ఎంతో అభివృద్ధి చెందిందని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైందని ఆర్థిక సంఘం సభ్యురాలు అన్నెజార్జ్ మాథ్యూ అన్నారు. అమరావతి కూడా అదే స్థాయిలో చంద్రబాబు అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ సమావేశంలో వివరించారు. ఎపి వృద్ధికి అనుకూలతలు గురించి వివరించారు. అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖచెన్నయ్, చెన్నయ్-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6పోర్టులు, 7ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచేఅవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్, ఐవోటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్ వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారత దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది. భారతదేశాన్ని 2047 కల్లా వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు విజన్ రూపొందించుకున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వర్ణాంధ్ర2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కుళాయి కనెక్షన్, వంటగ్యాస్, సమృద్ధిగా విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, విద్యుత్ ఆదా చేసే వీధి లైట్లు, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం.జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకేనే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం.

**స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు**

ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించేలా కృషి చేస్తున్నాం. తలసరి ఆదాయం 42,000 వేల డాలర్లకు చేరడంతో పాటు ఎగుమతులు 450 బిలియన్ డాలర్లు, సగటు జీవిత కాలం 85 ఏళ్లు, అక్షరాస్యత 100 శాతం సాధించడం, నిరుద్యోగ రేటు 2 శాతానికి మించకుండా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం. రాష్ట్రానికి రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరమన్నారు.ప్రస్తుతం జీఎస్డీపీ రూ.18.25 లక్షల కోట్లు ఉండగా, 202829 నాటికి రూ.29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యమన్నారు. 2014లో రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు అన్నీ తెలంగాణకు వెళ్లాయి. కేవలం ప్రాథమికరంగంపైన మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. 2014లో ఏపీకి 31శాతం ఆదాయం ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వస్తే, తెలంగాణ రాష్ట్రానికి 16 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అలాగే పరిశ్రమల రంగం నుంచి ఏపీకి 25 శాతం, తెలంగాణకు 22 శాతం, సేవల రంగం నుంచి ఏపీకి 44 శాతం, తెలంగాణ 61 శాతం వాటా ఉంది.2023- 24 నాటికి ఏపీ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 34 శాతం ఉంటే, భారతదేశానికి 20 శాతం, తెలంగాణకు 15 శాతం ఉంది. ఏపీలో పరిశ్రమల రంగం వాటా 24 శాతం ఉంటే, భారతదేశంలో 26శాతం, తెలంగాణలో 18 శాతం ఉంది. ఏపీలో సేవలరంగం వాటా 42 శాతంఉంటే, భారత దేశంలో 54శాతం, తెలంగాణలో 67శాతం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ ఆదాయం ఏపీ కోల్పోయింది. దీంతో తెలంగాణకు ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇది తెలంగాణ వృద్ధికి, తలసరి ఆదాయం పెరుగుదలకు, ఏపీ వెనకబాటు తనానికి కారణమైంది. 2014 - 2019 మధ్య 13.49 శాతం సరాసరి వృద్ధి వుంటే.2019-2024 మధ్య సరాసరి వృద్ధి బాగా తగ్గిందన్నారు.

## మెగా సిటీగా అమరావతి

>> జనాభా పెరుగుతుందని వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ కోసం భూసేకరణ లేదా భూ సమీకరణ అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. ఇప్పటికే అమరావతిలో పనులు ప్రారంభం అయ్యాయని చెప్పారు. టెండర్లు అన్నీ దాదాపు పూర్తి అయిపోయాయి. ఈ నెలాఖరు నాటికి ఈ ప్రాంతంలో దాదాపు 15వేల మంది పనులు చేస్తూ ఉంటారు. ఒక సంవత్సరంలోపు అధికారుల భవనాలు పూర్తి చేస్తాం. ఏడాదిన్నర లోపు ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తాం. లే ఔట్లలోపు రోడ్లు రెండు సంవత్సరాలలో, ఐకానిక్ టవర్లు మూడు సంవత్సరాలలో కంప్లీట్ చేస్తాము. అన్నీకూడాకచ్చితమైన ప్రణాళికతో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో వందసంవత్సరాలు ముందుకి వెళ్లి ఆలోచిస్తారు. ఇప్పుడు సిటీ అభివృద్ధి చెందాలంటే మంచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కావాలి, ఒక స్పోర్ట్స్ సిటీ కట్టాలి అనే ఆలోచన ఉంది. అయితే భూ సేకరణ అయితే 5 వేల ఎకరాలు చేయొచ్చు. అయితే భూ సేకరణ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ విలువ కంటే రెండున్నర రెట్లువస్తుంది. దీని వలన రైతులు నష్టపోతారు. దానికంటే భూ సమీకరణకే ఇష్టపడుతున్నారని ఎమ్మెల్యేలు చెప్పడం జరిగింది. అయితే ఎయిర్ పోర్టుకు అయిదు వేల ఎకరాలు మిగలాలి అంటే కనీసం 30 నుంచి 40వేల ఎకరాలు తీసుకోవాలి. భూ సేకరణ, భూ సమీకరణ అనేది చర్చిస్తాము. త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటాము. భూములిచ్చిన రైతు సోదరులకు ఎలాంటి అపోహ వద్దని, ఇచ్చిన మాట ప్రకారం అన్నీ చేస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు అపోహపడాల్సిన పనేం లేదు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్‌తో మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అధికారుల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలను ఏడాదిలోపు పూర్తి చేస్తాం. ఏడాదిన్నరలో అమరావతిలో సుమారు 360 కి.మీ. ట్రంక్ రోడ్లు నిర్మిస్తాం. రెండున్నరేళ్లలో రైతుల రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్లలోని రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ టవర్లు నిర్మిస్తాం. ఇప్పటికే అమరావతి పునర్నిర్మాణానికి అవసరమైన 68 పనులకు సంబంధించి రూ.42,360 కోట్ల విలువైన టెండర్లు పూర్తి చేశాం. రాజధానిలో రూ.64,912 కోట్లతో మొత్తం 92 పనులు చేపడతాం అని మంత్రి నారాయణ వివరించారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం రాజధానిని కట్టనప్పుడు 2014-19 వరకు ఇచ్చిన టెండర్లను రద్దు చేసినా బాగుండేది. వాటికి డబ్బులు చెల్లించకుండా అలాగే ఉంచడంతో న్యాయపరమైన సమస్యలు తలెత్తాయి. వాటిని పరిష్కరించడానికి 7,8 నెలలు పట్టింది. మళ్లీ టెండర్లు పిలిచాం అని చెప్పారు. విమానాశ్రయంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో క్రీడానగరాన్ని నిర్మించాలనే ఆలోచనా ఉంది. దీనిని నిర్మిస్తే.. దేశవిదేశాల నుంచి క్రీడాకారులు, అభిమానులు వస్తారు. వారి వసతి కోసం హోటళ్లు ఏర్పాటవుతాయి. ఇలా ఆర్థిక కార్యాకలాపాలు అభివృద్ధి చెందుతాయి.

నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. దానిని దృష్టిలో పెట్టుకుని పని చేస్తున్నాం అని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్, కంకర సరఫరా చేయటానికి గనులశాఖ 5 జిల్లాల్లో 851 ఎకరాలను సీఆర్‌డీఏకు కేటాయించింది. వీటిలో ఏలూరు జిల్లాలో 355, కృష్ణాలో 428, పల్నాడులో 28, గుంటూరులో 21, ఎన్టీఆర్ జిల్లాలో 18 ఎకరాలు ఉన్నాయి. రాజధాని గ్రామం అనంతవరంలోని కొండ ప్రాంతాన్ని 2014-19లోనే సిఆర్‌డిఎకు ఇచ్చారు. వాటిలో గ్రౌండ్ లెవల్ కంటే 6 నుంచి 8 మీటర్ల లోతు వరకు భూమిని తవ్వారు. ఆ ప్రాంతాన్ని మొత్తం డ్రోన్లతో సర్వే చేయిస్తాం. అధికారులతో చర్చించిన అనంతరం గోతులు పూడ్చుతాం. ఆ భూమిని కూడా ఏదో ఒక అవసరాలకు వినియోగించాలనే ఉద్దేశంతోనే అనంతవరం వచ్చా అని తెలిపారు.

## యేటా పెరుగుతున్న రెవెన్యూ లోటు

>> ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు అంశాలు వివరించారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలును గమనిసే పోలవరం -బనకచర్ల అనుసంధానం,సాగనీటి ప్రాజెక్టులు అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం, ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంటర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు.నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత, పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్‌పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు అవసరమన్నారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు..ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫారసులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు. ప్రతీ ఏటా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ లోటు పెరిగిపోతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,28,146 కోట్లుఉంటే, 2030-31 నాటికి రూ.1,43,640 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నాం. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరించారు.

వికసిత్ భారత్ సాధనలో రాష్ట్రాలు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుంది. దీనికి ఆర్థిక సంఘం వర్టికల్ డెవల్యూషన్ వాటా ప్రస్తుతం ఉన్న 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి. అటు, హారిజెంటల్ డెవల్యూషన్‌లోనూ దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గిపోతోంది. 10వ ఆర్థిక సంఘం సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు హారిజెంటల్ డెవల్యూషన్ 24.30 శాతం ఉంటే, 15వ ఆర్థిక సంఘానికి వచ్చే సరికి 15.80 శాతానికి తగ్గింది. హారిజెంటల్ డెవల్యూషన్‌లో ఎపి వాటా పరిశీలిస్తే... దేశ జిడిపి, జాతీయ జనాభా వాటా కన్నా తక్కువుగా ఉంది. ఇది ఆర్థికంగా ఎపికి నష్టంకలిగిస్తోంది. రాష్ట్రాల్లో గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు కేటాయించేటప్పుడు 70 శాతం వెయిటేజీ జనాభాకు, 20 శాతం వెయిటేజీ వ్యవసాయం, అనుబంధ రంగాలకు 10 శాతం వెయిటేజీ ప్రాంతానికి ఇవ్వాలని ప్రతిపాదన. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు రూ.69,897 కోట్లు నిధులు అవసరం కాగా, రూ.7,381 కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో రూ.62,516 కోట్ల నిధులు కావాల్సి ఉంది.పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు అవసరం ఎక్కువగా ఉందన్నారు. పట్టణ, స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థల కోసం రూ.19,871 కోట్ల గ్రాంట్లు అవసరం అవుతుంది. అలాగే 2026-2031 మధ్య కాలానికి ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు రూ.16,181 కోట్లు కావాల్సి ఉంది. క్లీన్ ఎనర్జీకి రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాం. 2030 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం. దీనికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం ఉంది. 7.5 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ,మంత్రులు అచ్చెన్నాయుడు, పి.నారాయణ, నిమ్మల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చీఫ్‌జస్టిస్‌గా బిఆర్ గవాయి

>> చేస్తారు. తన పదవీకాలంలో జస్టిస్ గవాయి కీలకమైన తీర్పులు వెలువరించారు. రాజ్యాంగ ధర్మాసనంలో కూడా ప్రాతినిధ్యం వహించారు. 370వ అధికరణం రద్దు, జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు వంటి వాటి తీర్పుల్లో భాగస్వామి అయ్యారు. 2023లో ఇడి డైరెక్టర్ సంజయ్‌కుమార్ మిశ్రాకు మూడో సారి పొడిగింపుపై ఇచ్చిన తీర్పు సలచలనం అయింది. 2023 జులై 31వ తేదీనాటికి దిగిపోవాలని ఖచ్చితమైన ఉత్తర్వులు జారీ చేసారు. అలాగే పెద్దనోట్ల రద్దుపైనా దాఖలయిన తీర్పు అప్పట్లో సంచలనం కలిగించింది. తమిళనాడులో రాజీవ్‌గాంధీ హత్యకేసు నిందితుల విడుదలపైనా, ఆ తర్వాత వన్నియార్ల విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను రాజ్యాంగ వ్యతిరేకమని, ఎంతమాత్రం చెల్లదని ఈ కులాన్ని అత్యంత వెనుకబడిన తరగతుల కేటగిరీలో చేర్చడం రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తుందని చెప్పిన తీర్పులో సభ్య న్యాయమూర్తుల్లో గవాయి కూడా ఒకరు.

## 30 ఎఎంసిలకు చైర్మన్ల నియామకం

### టిడిపికి 25, జెఎస్పీకి 4, బిజెపికి1

**విజయవాడ,ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది.కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపిలకు చెందిన వారిని ఈ పదవులకు నామినేట్ చేసారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత టిడిపి 25, జనసేన4, బిజెపి 1 నామినేటెడ్ ఎఎంసి చైర్మన్ పదవులు కేటాయించారు.త్వరలో మిగతా మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తారు. సింహాద్రిపురం ఎఎంసి చైర్మన్‌గా బండి రామాసురరెడ్డి. కాకినాడకు బచ్చు శేఖర్,ఆకివీడుకు బొల్లా వెంకటరావు, పత్తిపాడు బొందలపాటి అమరేశ్వరి(జెఎస్పీ), ఇచ్ఛాపురానికి బుదా మణిచంద్ర ప్రకాశ్, ఎర్రగొండపాలానికి చెకూరి సుబ్బారావు, అంబాజీపేటకు చిట్లూరి శ్రీనివాస్,అత్తిలి దాసం ప్రసాద్ (జెఎస్పీ),పాకాల కె.సుధాకరయ్య, సామాల కరణం శ్రీనివాసుల నాయుడు, బంగారు పాలెంకు కర్రావుల భాస్కరనాయుడదు,బనగాలపల్లికి కట్టారెడ్డి మల్లిఖార్జునరెడ్డి, కంచికచర్లకు కొగంటి వెంకట నారాయణ(బాబు), అవనిగడ్డకు కొల్లూరు వెంకటేశ్వరరావు,ఉయ్యూరుకు కొండా ప్రవీణ్‌కుమార్,పాడేరుకు మాచాల మంగతల్లి(బిజెపి),రాజమండ్రికి మర్ని వాసుదేవ్, కొవ్వూరుకు నాదెళ్ళ శ్రీరామ చౌదరి, విజయవాడకు నర్రా వాసు, బంటుమిల్లికి ఒడుగు తులసీరావు.కోడూరు(రైల్వే) పగడాల వరలక్ష్మి(జెఎస్పీ),అనకాపల్లికి పి రాము,మైలవరానికి పోనకళ్ళనవ్యశ్రీ, మాడుగులకు పుప్పాలఅప్పలరాజు, మచిలీపట్టణంకు ఎస్జీఎస్వీ వెంకట దుర్గా ప్రసాద్, చంద్రగిరికి ఎస్.గౌస్‌భాషా,భీమడోలుకు శేషపు శేషగిరిరావు, జమ్మలమడుగు సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి,మార్కాపురానికి ఇమాం సాహేబ్, పిడుగురాళ్ళకు తురకా వీరాస్వామి నియమితులయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 17-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.చవితి మ.3.21
అనూరాధ తె.5.55
వర్జ్యం మ.12.05-మ.1.50
దు.ఉ.10.03-10.53, 2) మ.3.04-3.54
శుభసమయం : ఉ.7.48-8.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

మేషం : వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

వృషభం :ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. పనులు నిదానంగా సాగుతాయి.

మిథునం: కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

కర్కాటకం: ఆర్థిక ఇబ్బంది ఎదురై చికాకులు పెడతాయి. ప్రయోగాలలో తొందరపాటువద్దు.

సింహం: అనుకోని అతిథుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. రుణాలు తీరతాయి.

కన్య : దీర్ఘకాలిక సమస్యల నుండి గట్టెక్కుతారు. భూవివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ధనలాభం.

తుల : పాత మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఖర్చులు పెరుగుతాయి. వాహనయోగం.

ధనుస్సు: అనుకోని అవకాశాలు లభిస్తాయి.వీటిని సద్వినియోగం చేసుకోండి. సన్నిహితుల నుండి శుభవార్తలు.

మకరం: మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. విలువైన పత్రాలు ఖాగ్రత్త.

కుంభం : కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు.

మీనం:పనులు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను చేర్చడంపై బుధవారం న్యూఢిల్లీలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న కాంగ్రెస్ కేడర్

## రాజధానిలో టవర్ల నిర్మాణానికి టెండర్లు

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సిఆర్‌డిఎ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సిఆర్‌డిఎ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్‌లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1,2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లు జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలనో ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్‌వోడీ టవర్లకు టెక్నికల్ బిడ్లను సిఆర్‌డిఎ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించాలని సిఆర్‌డిఎ టెండర్ షెడ్యూల్‌లో పేర్కొంది. ఈ టెండర్ రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణమే అత్యంత కీలకమని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయ టవర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెండున్నర సంవత్సరాల గడువు విధించారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకుతో పాటు, ఎడిబి, హడ్కో, జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రాజధాని అమరావతిలో పలు నిర్మాణాల కోసం రూ.31వేల కోట్లు రుణాలుగా సమకూర్చాయి. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇప్పటికే రూ.480 కోట్లు మొదటి విడత రుణం కూడా మంజూరు అయ్యింది. ఈ మొదటివిడత రుణంతోనే సచివాలయటవర్ల నిర్మాణానికి టెండర్లను పిలిచింది.

## సిట్ విచారణకు ఒకరోజు ముందుగానే విజయసాయి

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఈ నెల 17వ తేదిన గురువారం ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు హాజరు కాబోతున్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఆయన సమాచారం అందించారు. విజయ సాయిని తొలుత ఈ నెల 18న విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అయితే అయితే తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ఉండటంతో 17వ తేదీన విచారణకు వస్తున్నానని సిట్‌కు మాజీ ఎంపీ సమాచారం పంపారు. దీంతో 17వ తేదీన విచారణకు రావాలని, తాము రెడీ అంటూ విజయసాయికి సిట్ అధికారులు సమాచారం పంపారు.ఈ కేసుకు సంబంధించి కసిరెడ్డి రాజశేఖర రెడ్డికి సిట్ మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈనెల 19వ తేదీన విచారణకు రావాలని ఆదేశాలు ఇచ్చారు. విజయవాడ సిపి కార్యాలయంలోని సిట్ కార్యాలయాని నోటీసుల్లో పేర్కొంది. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే మూడు సార్లు రాజ్ కసిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన హాజరు కాలేదు.

# అభివృద్ధికి సహకరిస్తాం

### రాజకీయ పార్టీలతో ఆర్థిక సంఘం చైర్మన్ పనగారియా

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహకరిస్తామని 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్, డా. అరవింద్ పనగారియా స్పష్టం చేసారు.16వ ఫైనాన్స్ కమిషన్ సభ్యులతో కలిస ఛైర్మన్, డా. అరవింద్ పనగారియా రాష్ట్ర పర్యటనకు వచ్చారు ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం తరువాత ఆర్థిక సంఘం ఛైర్మన్ సభ్యులు డా. మనోజ్ పాండా, అన్నే జార్జ్ మాథ్యూలతో కలసి వివిధ రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయాలను ముఖాముఖి సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతినిధులుగా శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి. చిరంజీవిరావు, మాజీ శాసనమండలి సభ్యులు పి. అశోక్ బాబులు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో రాష్ట్ర రెవెన్యూలోటును పరిగణలోకి తీసుకుందన్నారు. 16వ ఆర్థిక సంఘం కూడా రెవెన్యూ లోటును పరిగణలోకి తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న ఆర్థిక క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. సెక్టార్ల వారీగా గ్రాంట్స్‌ను విద్య, ఆరోగ్య రంగాలకు అందివ్వాలన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అనే విషయం గుర్తించాలన్నారు. పాపులేషన్ లెక్కలను కూడా 1971 జనాభా లెక్కల ప్రకారంగా సిఫార్సులు ఉంటే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. పాపులేషన్ గ్రోత్‌రేట్ ఆధారంగా నిధులు పంపకాలు ఉండాలన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ వాటా పెంచాలన్నారు. రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ప్రాంతాలకు నిధులు పెంచాలన్నారు.

అదేవిధంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు నిధులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలకు ప్రత్యేక నిధులు అందించాలన్నారు. జనసేన పార్టీ ప్రతినిధులుగా శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, బొలిశెట్టి శ్రీనివాస లు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రానికి వెనుకబడిన రాష్ట్రాలకు ఇచ్చే విధంగా ఆర్థిక సాయం అందించాలని కోరారు. వెనుకబడిన రాష్ట్రాల జాబితాలో రాష్ట్రాన్ని చేర్చి ఆర్థికంగా చేయూతను అందించాలన్నారు. స్థానిక సంస్థల బలోపేతానికి చేయూతను అందించాలన్నారు. రాష్ట్రంలో రోడ్లు చాలా వరకు ఇబ్బందికరంగా ఉన్నాయని వాటి అభివృద్ధికి నిధుల సాయం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న 972 కిమీ కోస్టల్ లైన్ అభివృద్ధి చేయాలన్నారు.

రాష్ట్రానికి 90 శాతం గ్రాంటు గా నిధులు అందించాలన్నారు. త్రాగు నీరు, రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని నగర, గ్రామ పంచాయతీలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. వాటర్ వర్క్స్ నిధులు, జలజీవన్ మిషన్ ఫండ్స్ రాష్ట్రానికి ఇవ్వాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వర్క్స్ కు నిధులు పెంచాలన్నారు. వైఎస్సార్సీ ప్రతినిధులుగా మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన,కృష్ణలు మాట్లాడుతూ గతంలో జనాభా, ప్రాంతాల అభివృద్ధి ఆధారంగా నిధులు అందించారన్నారు. రాష్ట్రంలో కోవిడ్ ఉన్నా కూడా వివిధ సంక్షేమ పథకాలు, కులాలకు, మతాలు, పార్టీలకు అతీతంగా ఇచ్చామన్నారు. రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం నిధులు అందించాలన్నారు. పన్నుల వాటాలో ప్రత్యేక బోనస్ కూడా ఇవ్వాలన్నారు.

## దోచుకున్న సొమ్ముతో సినిమా

>> న్నాయి.కసిరెడ్డి మద్యం కుంభకోణంలో వెనకేసుకున్న డబ్బుతో 'స్పై' అనే చలనచిత్రాన్ని నిర్మించినట్లు సిట్ అధికారులు చెబుతున్నారు.మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో భాగంగా సిట్ బృందాలు ఇటీవల ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్ రిజిస్టర్ చిరునామా అయిన హైదరాబాద్ మణికొండ ప్రశాంతి హిల్స్‌లోని ప్లాట్ నంబర్ 26, 27లో డోర్ నంబర్ 766/2/26, 27కు వెళ్లి తనిఖీలు జరిపాయి. అక్కడ ప్రస్తుతం ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు సంబంధించి ఎలాంటి కార్యకలాపాలు కొనసాగట్లేదని గుర్తించాయి. ఇదే చిరునామాలో రీసోర్స్ వన్ ఐటీ సొల్యూషన్స్ అనే ఐటీ కంపెనీ కూడా ఉంది. దీనికి రాజ్ కసిరెడ్డి సతీమణి సోదరి పైరెడ్డి మేఘనా ప్రియదర్శినిరెడ్డి ఎండీగా, ఆమె తల్లి పైరెడ్డి సుజాతరెడ్డి డైరెక్టర్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ కంపెనీకి, ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు మధ్య లావాదేవీలు ఏమైనా సాగాయా అన్నదానిపై కూడా సిట్ బృందాలు ఆరా తీస్తున్నాయి. రాజశేఖరరెడ్డి దోచుకున్న నల్లధనాన్ని వైట్‌లోకి మార్చుకునేందుకు ఏకంగా సినిమాల నిర్మాణం చేపట్టారు. ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్ అనే సంస్థను నెలకొల్పి నిఖిల్ సిద్ధార్థ్ (కార్తికేయ2 ఫేమ్) హీరోగా 'స్పై' అనే పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించారు. దీన్ని తెలుగు, హిందీ, మలయాళం, తమిళం, కన్నడ భాషల్లో 2023 జూన్ 29న ఈ సినిమాను విడుదల చేశారు. ఈ సినిమాకి కథ కూడా రాజ్ కసిరెడ్డే సమకూర్చినట్లు టైటిల్స్‌లో వేసుకున్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ అదృశ్యం వెనకున్న రహస్యాన్ని స్పృశిస్తూ ఓ గూఢచారి ఇతివృత్తంతో రూపొందించిన ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. అయితే ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థకు ఉప్పలపాటి చరణ్‌తేజ్ అనే ఓ డైరెక్టర్, రచయితను సిఇఒగా పెట్టుకున్నారు. ఒకేసారి భారీగా సినిమాలు నిర్మించడం కోసం పలువురు యువ డైరెక్టర్లు, రచయితలకూ అడ్వాన్సులిచ్చారు. ఆ మధ్యకాలంలో మిడ్ రేంజ్, కొత్త హీరోలతో హిట్ సినిమాలు తీసిన నలుగురైదుగురు డైరెక్టర్లతో కథలపై చర్చించి సినిమాల నిర్మాణానికి ప్రయత్నించారు.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మద్యంకుంభకోణంపై దర్యాప్తు తీవ్రతరం కావడంతో ఆ కొత్త ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. స్పై సినిమాను ఎంత బడ్జెట్‌లో నిర్మించారు. దానికి వాస్తవంగా చేసిన వ్యయంఎంత? ఈసొత్తు ఎక్కడినుంచి సమకూరింది? ఏయే రూపాల్లో చెల్లించారు? ఈసినిమాకు జరిగిన వ్యాపారమెంత? తదితర విషయాలన్నీ ఇప్పటికే సిట్ సేకరించింది. కొంతమందికి నగదు రూపంలో చెల్లించినట్లు గుర్తించింది. ఇంకా ఏయే సినిమాలు లైన్‌లో పెట్టారు? వాటి కోసం ఎంత వెచ్చించినట్లు లెక్కలు కూడా చూపించారు. అలాగే ఇందుకు మనీ రూటింగ్ ఎలా చేశారు? అనే దానిపై సిట్ దర్యాప్తులో పలు కీలక అంశాలు వెలుగుచూశాయి. నగదు రూటింగ్ చేసే క్రమంలో భాగంగా ఏయే స్థాయిల్లో ఎవరెవరు ఏ పాత్ర పోషించారనేదానిపైనా సిట్ వివరాలు తీసుకుంది.

# తులాభారంలో భారీ స్కాం!



**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు ప్రియంగా సమర్పించే మొక్కుల్లో తులాభారం ఒకటి. ఇక్కడ తులాభారం రూపంలో వచ్చిన కానుకలను రోజువారీగా టిటిడి ఖాతాలో జమచేయాల్సి ఉంటుంది. అయితే గత ఐదేళ్ళ వైసిపి పాలనలో, గత ట్రస్ట్‌బోర్డుల హయాంలో తులాభారం కానుకలు కోట్లాదిరూపాయలు స్వాహా చేశారని ,అక్రమాలు జరిగినట్లు టిటిడి విజిలెన్స్ నివేదిక ఇచ్చినా చర్యలు తీసుకోలేదని టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఉదయం తిరుమల ఆలయం ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. గత వైసిపి హయాంలో శ్రీవారి ఆలయంలో తులాభారంలో భారీస్కాం జరిగిందని వెల్లడించారు. అంతేగాక ఈ అక్రమాల్లో సూత్రధారులు ఎవరనేది తేల్చి ఉద్యోగం నుండి తొలగించాల్సిన పాలకమండలి, గత అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండిపోయారని ఆరోపించారు. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా నిలువుదోపిడీలు, తులాభారం కానుకలు సమర్పించుకుంటారు.

## - టిటిడిలో కోట్లాది రూపాయలు స్వాహా అంటూ బోర్డు సభ్యుడు భాను సంచలన వ్యాఖ్యలు

భక్తులు తాము అనుకున్న కోరికలు నెరవేరితే తులాభారం వేస్తామని, లేదా దంపతులు పిల్లలు పుడితే తులాభారం వేయిస్తామని మొక్కుకుంటుంటారు. అలా వారి కోరికలు నెరవేరితే తిరుమలేశునికి తులాభారం కానుకలుగా చిల్లరనాణేలు,కరెన్సీ, బెల్లం, బియ్యం, పప్పులు ఇలా వారివారి స్థాయిలో సమర్పిస్తారు. రోజువారీగా 10లక్షలు రూపాయలు తులాభారం ద్వారా ఆదాయం చేకూరుతుంది. గత ఐదేళ్ళలో కోట్లాదిరూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేశారని బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. తులాభారం కానుకలను స్వాహాచేశారన్నారు. తులాభారంలో అక్రమాలు జరిగాయని విజిలెన్స్ నివేదిక అందిస్తే అప్పటి అధికారులు మిన్నకుండి పోయారని విమర్శించారు. తులాభారంలో అక్రమాలపై విజిలెన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నా మన్నారు. శ్రీవారి ఆలయం పరిసరాల్లో డ్రోన్‌కెమెరా ఎగురవేసి పరిసరాలు ఛిత్రీకరించడంపై బోర్డు సభ్యుడుగా భానుప్రకాశ్‌రెడ్డి వివరణ ఇచ్చారు. డ్రోన్ ఎగరడం నిఘా వైఫల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రత సిబ్బంది కొరత ఉందని, సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే తిరుమలలో యాంటీడ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని తెలిపారు. డ్రోన్ కెమెరా ఎగురవేసి యూట్యూబర్ నుండి మెమరీకార్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

# మైనింగ్ వ్యవస్థలో మార్పులు అవసరం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి సరైన ప్రణాళికతో ముందుకు వెళ్తే అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంటుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నిన్న కేబినెట్ సమావేశం సందర్భంగా మైనింగ్ రంగంలో ఉండే అవకాశాలను మంత్రి వర్గం ముందుంచారు. మైనింగ్ అనేది వ్యాపార వర్గాలకే అనుకోవడం సరికాదని, రాష్ట్ర జీడీపీలో మైనింగ్ రంగం అత్యంత కీలకమైనదన్నారు. రాష్ట్ర జీడీపీలో ప్రస్తుతం 3 నుండి 4 శాతం మాత్రమే ఉన్నప్పటికీ.. 15 నుండి 20 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్వావలంబనకు అండగా నిలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో మైనింగ్ శాఖలో తీసుకున్న అసంబద్ధ నిర్ణయాల కారణంగా గందరగోళ పరిస్థితులు నెలకున్నాయి. మైనింగ్ వ్యవస్థ మొత్తం దోపిడీకి గురైంది. ఫలితంగా మైనింగ్ అంటేనే ప్రజల్లో, ప్రభుత్వ పెద్దల్లో చెడు అభిప్రాయం కలిగింది. ఇలాంటి సమయంలో మైనింగ్ ఇండస్ట్రీ మొత్తాన్ని పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది. తద్వారా మెరుగైన మైనింగ్ పాలసీని ప్రజలకు అందించబోతున్నాం. మైనింగ్ లీజు అప్లికేషన్స్ ఫస్ట్ ఇన్ ఫస్ట్ సర్వ్ విధానం ప్రారంభించాం. ఈ విధానం ఏడాది వరకు అమలులో ఉంటుంది. లీజు గ్రాంట్స్, రెన్యువల్ మరియు లీజు ట్రాన్స్ ఫర్ కోసం 10 రెట్లుగా ఉన్న డెడ్ రెంట్‌ను 5 రెట్లకు తగ్గించాం. మైనింగ్ లీజుల కాల పరిమితిని 20 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలకు పెంచడం ద్వారా అండగా నిలుస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా క్రిటికల్ మినరల్స్ పాలసీని రూపొందించబోతున్నాం. వినూత్న ఆలోచనలతో మైనింగ్ వ్యవస్థలో అద్భుతాలు సృష్టించవచ్చని, యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేయొచ్చు. మన రాష్ట్రంలో ఉండే మేజర్, మైనర్ మరియు క్రిటికల్ మినరల్స్‌తో విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చు. కనుక విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు చేసుకునేందుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. భారతదేశ పారిశ్రామికాబివృద్ధికి క్రిటికల్ మినరల్స్ సేకరణ, అభివృద్ధి ఉపయోగపడేలా మన రాష్ట్రంలో క్రిటికల్ మినరల్స్ పాలసీ రూపొందించడానికి మైనింగ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా కీలక ఖనిజాలపై దృష్టి సారించలేదు. అందుబాటులో ఉండే వనరుల్ని తవ్వుకుని అమ్ముకునే ధోరణి మారాలి. విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించడంతో పాటుగా, మన వద్దనున్న వనరులను ఇక్కడే ప్రాసెస్ చేయడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌ను అందిపుచ్చుకునే అవకాశం లభిస్తుంది.

మైనింగ్ రంగంలో ఉ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, లీజు హోల్డర్లు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పరిస్థితిని ఉపయోగించుకుని విలువ ఆధారిత పరిశరమల ఏర్పాటు చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడి అమరావతి పర్యటన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మే 2వ తేదీన అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభించేందుకు రానున్నారని అందుకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.ఈమేరకు ప్రధాని పర్యటన ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్,కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్,నాదెండ్ల మనోహర్,పి.నారాయణలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం ఇప్పటికే నియమించిందని ఈకమిటీ సోమవారం ఉ.11.గంలకు అమరావతి సచివాలయంలో అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై నిర్వహించనుందని పేర్కొన్నారు.రాష్ట్ర సచివాలయం వెనుకవైపున ఇటీవల పి4 కార్యక్రమం ప్రారంభించిన ప్రాంతంలోనే ప్రధాని కార్యక్రమ సభా వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధాని పర్యటన మే 2వ తేదీకి నిర్ధారణఅయిందన్నారు.అయితే ఆ కార్యక్రమం ఉదయం నిర్వహించాలా లేక సాయంత్రం నిర్వహించాలా అనేది ఖరారు కావాల్సి ఉందని అన్నారు.ప్రధాని పర్యటనకు సంబంధించి విస్తృతమైన కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉందని అందుకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు గురువారం తగిన ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇటీవల కాలంలో విశాఖలో జరిగిన ప్రధాని పర్యటన కార్యక్రమంలో విధులు నిర్వహించిన అధికారులకు ఈసారి కూడా తగిన విధులు కేటాయించడం జరుగుతుందని ఆ అధికారుల జాబితాను సిద్ధం చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రధాని పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరు లెవరికీ ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో కనీస సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని సిఎస్ విజయానంద్ అధికారులకు స్పష్టం చేశారు.ముఖ్యంగా వివిధ గ్రామాల మీదగా ప్రముఖులు,సాధారణ ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకోవాల్సి ఉందని ఆయా రోడ్లన్నీ గ్రామీణ రహదారులై ఉన్నందున ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు.మొత్తం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేందుకు వైద్య ఆరోగ్య కుంటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండ్యన్ ను నోడలు అధికారిగా నియమించడం జరిగిందని కావున అధికారులు అందరూ ఆయనతో సమన్వయం చేసుకుని తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన



శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ప్రధాని పర్యటనలో పాల్గొనే విఐపిలు,ఇతర ప్రముఖుల వివరాలను పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఆయా శాఖల అధికారులు చేయాల్సిన ఏర్పాట్లు ఇతర అంశాలకు సంబంధించి తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడలు అధికారిగా నియమించబడిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ సచివాలయం వెనుక వైపున పి4 కార్యక్రమం జరిగిన ప్రాంతంలో ప్రధాని సభావేదిక ఏర్పాటు చేయడం జరుగుతుందని అక్కడి నుండే ప్రధాని మోడి పలు పనులకు ప్రారంభోత్సవాలు,శంఖుస్థాపనలు చేయనున్నారని వివరించారు.

# ఏపిలో రాజ్యసభ ఉప ఎన్నికకు ఇసి షెడ్యూల్ ఖరారు

**విజయవాడ ఏప్రిల్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వైకాంగ్రెస్‌పార్టీ రాజ్యసభ సభ్యుడు(ఎంపీ)గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయింది. వైకాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి సార్వత్రిక ఎన్నికల అనంతర పరిణామాలల్లో ఆ పార్టీకి రాజీనామా చేసారు.అంతేకాకుండా ఎంపీ పదవికి రాజీనామా చేసారు.ఈ క్రమంలో ఆ స్థానానికి ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసింది.ఈ నెల 29 వరకు నామినేషన్ల స్వీకరించనున్నారు. 30న నామినేషన్ల పరిశీలన చేపడతారు. మే 2 వరకు ఉపసంహారణకు గడువు ఇచ్చారు. మే 9న ఎన్నిక నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు.

# రాష్ట్రం నుంచి హాజ్ కు 1630 మంది యాత్రికులు

## న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

### - 29 నుండి ప్రయాణాలు ప్రారంభం

### - ప్రభుత్వం తరపున ప్రత్యేక వసతి ఏర్పాట్లు

**విజయవాడ.ఏప్రిల్ 16.ప్రభాతవార్తప్రతినిధి:** హాజ్ 2025 యాత్ర కు ఆంధ్రప్రదేశ్ నుండి యాత్రికుల ప్రయాణాలు ఈనెల 29వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో హాజ్ యాత్ర ప్రయాణాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 1630 మంది ఈ ఏడాది హాజ్ యాత్రకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో 1170 మంది యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ నుండి బయలుదేరుతున్నారని తెలిపారు. వివిధ దశల్లో హాజ్ యాత్ర ప్రయాణ ప్రణాళిక ఖరారు అయిందని తెలిపారు. ఇందులో భాగంగామొదటి విడతలోమొత్తం 236 మంది ఈనెల 29వ తేదీ నుండి మే 11 తేదీ వరకు హైదరాబాద్ నుండి మదీనా మునవ్వరా కు బయలుదేరుతారని పేర్కొన్నారు.రెండవ విడతలో 934 మంది మే 19 వ తేదీ నుండి 27 తేదీ వరకు హైదరాబాద్ నుండి జెద్దా కు యాత్రికులు బయలుదేరనున్నట్లు వెల్లడించారు.అలాగే బెంగళూరు ఎంబార్కేషన్ నుండి 452 మంది హాజ్ యాత్రికులు ఈ నెల 30 తేదీ నుండి మే 15 వ తేదీ వరకు బెంగళూరు నుండి మదీనా మునవ్వరాకు బయలుదేరుతారని తెలిపారు.హైదరాబాద్ ఎంబార్కేషన్, బెంగళూరు ఎంబార్కేషన్ ల నుండి హాజ్ యాత్ర కు బయలుదేరుతున్న ఆంధ్రప్రదేశ్ హాజ్ యత్రికులకు వసతీ సౌకర్యాలు కల్పించే విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు.తమ ఆరోగ్యరీత్యా హాజ్ నిబంధనల మేరకు ప్రభుత్వం తరపున యాత్రికులు తప్పనిసరిగా టీకాలు వేయించు కోవాలని సూచించారు.హాజ్ యాత్రకు బయలుదేరుతున్న వారందరికీ మైనారిటీ శాఖా మంత్రి ఫరూక్ శుభాకాంక్షలు తెలిపారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి

## - బిసి సంక్షేమ మంత్రి సవిత

**సచివాలయం,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** కందుకూరి వీరేశలింగం పంతులు సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని,సమాజంలోని దురాచారాలు,మూఢ విశ్వాసాలపై పోరాడిన విప్లవ యోధుడని రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు.స్త్రీ అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేష కృషి చేశారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు వీరేశలింగం పంతులు అన్నారు.రాజమండ్రిలో 1848 ఏప్రిల్ 16న జన్మించిన కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త,బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చారని,బాలికలకు పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ,వితంతు పునర్వివాహాలను జరిపించారన్నారు. తెలుగు సాహిత్యానికి కందుకూరి వీరేశలింగం పంతులు ఎనలేని సేవ చేశారని మంత్రి కొనియాడారు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగంతోనే మొదలైందన్నారు.సమాజ సేవ కోసం హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్థిని ఆ సంస్థకు రాసిచ్చారన్నారు.కందుకూరి వీరేశలింగం పంతులు 130కిపైగా గ్రంధాలు రాశారన్నారు. వాటిలో రాజశేఖర చరిత్ర,సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఎంతో ముఖ్యమైనవన్నారు. తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా కందుకూరి వీరేశలింగం పంతులు పేరుగాంచారన్నారు. క ందుకూరి ఆశయ సాధనే లక్ష్యంగా అందరమూ కృషిచేద్దామన్నారు.నేటి యువతకు కందుకూరి వీరేశలింగం పంతులు మార్గదర్శులని,ఆయన ఆశయాలే వారికి లక్ష్యం కావాలని మంత్రి సవిత తెలిపారు.

# తిరుమల సమాచారం

## తనిఖీల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దు!

### - ఆకస్మిక తనిఖీల్లో సివిఎస్ఓ హార్షవర్ధన్‌రాజు



**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రికుల వాహనాలు రద్దీ సమయంలో, తనిఖీల కోసం బారీగా వాహనాలు ఆగిపోయినా నిశితంగా పరిశీలించిన తరువాతే అనుమ తించాలని, వాహనాల తనిఖీల్లో నిర్లక్ష్యం గా ఉండొద్దని తిరుపతి జిల్లాఎస్పీ, టిటిడి సివిఎస్ఓ వి.హార్షవర్ధన్‌రాజు ఆదేశించారు. స్కానర్ మానిటర్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి ఇమేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనుమానంగా ఉన్న వస్తువులను సిబ్బంది ఫిజికల్‌గా తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇటీవల తిరుమలలో భద్రత లోపం, మద్యం,నిషేధిత పదార్థాలు చివరకు డ్రోన్‌కెమెరా ఎగరడం వంటి ఘటనలతో అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రతా సిబ్బంది పనితీరుపై బుధవారం సాయంత్రం సివిఎస్ఓ హార్షవర్ధన్‌రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో టిటిడి సెక్యూరిటీ సిబ్బంది, ఎస్ఎప్‌పిఎఫ్ సిబ్బంది. విజిలెన్స్ సిబ్బంది పనితీరును ఆయన స్వయంగా పర్యవేక్షించారు. తనిఖీ కేంద్రంలో ద్విచక్రవాహనాలు, ఆర్టీసి బస్సుల లేన్లతోబాటు యాత్రికుల వాహనాలు ప్రవేశం, విఐపి గేట్‌లో వాహనాల అనుమతి వంటివాటి వివరాలు గమనించారు. వాహనాలను, లగేజీలను తనిఖీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. తిరుమలకు వచ్చే యాత్రికుల వాహనాల తనిఖీల్లో ఎక్కడా ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. ఇక్కడ వాహనాలను అనుమతించే విషయంలో పలు సూచనలు చేశారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే ఆ వాహనాలను నిలుపుదలచేయాలన్నారు. ఈ తనిఖీల్లో అలిపిరి ఏవిఎస్ఓ ప్రభు, రమేశ్, ఎస్‌పిఎఫ్ భాస్కర్, ఎస్‌పిఎఫ్ ఎస్ఐ మణిసిద్దార్థ్, విజిలెన్స్‌సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వారితో స్వయంగా సమావేశమై అభిప్రాయాలు తెలుసుకుని సూచనలు చేశారు.

# రాష్ట్ర ఫైబర్ నెట్ ఉద్యోగులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**సచివాలయం,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** ఫైబర్ నెట్ లో దాదాపు 500మంది ఉద్యోగులను సర్కార్ తొలగించింది.దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చర్చించిన అనంతరం ఉద్వాసన పలుకుతున్నట్లు సమాచారం.సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరూ కూడా ఈ నెలాఖరుకు ఫైబర్‌నెట్ నుంచి ఔట్ అవనున్నారు.ఇకముందు ఎటువంటి పొడిగింపు

ఉండబోదని సంస్థ యాజమాన్యం స ్పష్టం చేసింది.ఈఉద్యోగులంతా కూడా ఫైబర్ నెట్ కార్యాలయానికి రాకుండా జీతాలు తీసుకున్న పరిస్థితి.దీనిపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500మందిని ఫైబర్‌నెట్ నుంచి తొలగించింది.

# జులైనెల ఆర్జితసేవా టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం 19వతేదీ శనివారం ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. రానున్న జులైనెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 19వతేదీ శనివారం ఉదయం 10గంటలకు ఎలక్ట్రానిక్ డిప్‌ద్వారా అందుబాటులో ఉంటాయి. తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం,తోమాల,అర్చన,అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 19వతేదీ ఉదయం 10గంటల నుంచి 21వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు.

23వతేదీ మధ్యాహ్నం లోపు నగదు చెల్లించాలి. అలాగే గృహస్థులకు ఎస్ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు రెండు రోజుల్లో నగదు చెల్లించాల్సి వుంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు.

22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు 22న మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి.

అంగప్రదక్షణ టోకెన్లు బుకింగ్‌కు 23వతేదీ ఉదయం 10గంటల నుండి అందుబాటులో ఉంటాయి. సినీయర్‌సిటిజన్లు, దివ్యాంగులు టిక్కెట్లు బుకింగ్‌కు 23వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు 24న మధ్యాహ్నం 3గంటలకు అందుబాటులో ఉంటాయి.

# డిక్లరేషన్‌పై నాస్తికుడు విమర్శించడమా..

## కరుణాకర్‌రెడ్డిపై ఎమ్మెల్యే సుధీర్ ఆగ్రహం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** పవిత్రమైన హిందూ దేవాలయ ఛైర్మన్‌గా రెండుసార్లు పనిచేసిన మాజీ టిటిడి ఛైర్మన్, తిరుపతి మాజీ ఎంఎల్ఏ కరుణాకర్‌రెడ్డి డిక్లరేషన్‌పై సంతకం చేయమంటే నిరాకరించారు. ఆయన హయాంలోని తప్పులను తప్పిదాలను కప్పిపుచ్చుకునుటకు కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికి ప్రయత్నించడం శోచనీయమని శాసనసభ్యుడు బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి నిప్పులు చెరిగారు. బుధవారం ఇక్కడి పంచాయతీరాజ్ అతిధిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అపవిత్రం చేయడానికి ప్రయత్నించడం బాధాకరం అన్నారు.నాడు గోశాలపై ఉన్న దయ నేడు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను అడ్డదారి పట్టించేందుకే కరుణాకర్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో కాలం చెల్లిన మందులను గోవులకు పెట్టడం వల్లే అవి మృతిచెందాయని పేర్కొన్నారు. మాజీ టిటిడి బోర్డు ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, మాజీ సిఎం జగన్‌లు నాస్తికులని ఏనాడు వారు కుటుంబసభ్యులతో తిరుమలకు రాలేదని పేర్కొన్నారు. లడ్డు వ్యవహారంలో కల్తీనెయ్యి వివాదంలో తలెత్తినపుడు చెప్పని మాటలు నేడు ఎందుకు మాట్లాడుతున్నారో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నారన్నారు. రాజకీయ లబ్ధికోసమే గోవుల వ్యవహారం తెరపైకి తెచ్చారన్నారు. జగన్ హయాంలో ఏనాడు గోశాలను విజిలెన్స్, వెటర్నటీ వారు ఎన్నిసార్లు తనిఖీచేశారో వారికే తెలియాలన్నారు. కడపలో గోశాలను ఏర్పాటు చేస్తున్నామని కేంద్రంకు చెప్పి రూ.780కోట్లు స్వాహాచేసింది నిజం కాదా? ఇక్కడి గోశాల ఏర్పాటులో ఎంతమంది ఉద్యోగులు పనిచేశారో కూడా తెలియజేయాలన్నారు. గోశాలలో గడ్డిస్కాం, పాలు,వెటర్నటీ స్కాంలతో పాటు చివరికి తలనీలాల్లో కూడా స్కాం జరిగినట్లు తెలిసిందని దీనిపై సమగ్ర విచారణ చేయాలని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏప్రిల్ 22నుంచి 23 వరకు టిటిడి గోశాలలో 27గోవులు మృతిచెందాయని పలమనేరులో టిటిడి గోశాలలో 26 మృతిచెందాయన్నారు. మంచితనాన్ని తమ చేతకాని తనం అనుకుంటే పొరపాటని తమ అధినాయకుని సూచనలతో మౌనంగా ఉన్నామన్నారు. సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసేవారిని శిక్షించేందుకు కొత్తచట్టాలను తీసుకువస్తున్నామన్నారు. తిరుమల కొండపై జరిగే పాపాలు ఏది నిజమో ఏది అబద్ధమో తెలుసుకుంటామని తమ 14మంది ఎంఎల్ఏలను తీసుకుని తిరుమలకు వస్తాం..వచ్చి నిజాలు చెప్పారా కరుణాకర్‌రెడ్డి గారూ..అంటూ సవాల్ విసిరారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలును సోషల్‌మీడియా, పత్రికల్లో ప్రచురించుకుని రాజకీయాలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులు చూసి వారు విస్తుపోతున్నారని ప్రజలందరు సంతోషిస్తున్నారన్నారు. అవినీతికి మారుపేరు తొట్టంబేడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అని ఎంఎల్ఏ తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రార్‌పై తనకు 35పైగా పిర్యాదులు వచ్చాయని అయితే మార్టిగేజ్‌ను విడిపించుకునేందుకు ఓరైతు గత 16రోజులుగా తిరుగుతుంటే తిప్పించుకుంటున్నారని తనకు తెలియగానే వెంటనే రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకుని సబ్‌రిజిస్ట్రార్‌ను నిలదీశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

# జగన్ టూర్ లో దెబ్బతిన్న హెలికాప్టర్ పైలెట్, కో పైలెట్ ను విచారించిన సికేపల్లి పోలీసులు

**అనంతపురం, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త బ్యూరో)** వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి టూర్లో హెలికాప్టర్ దెబ్బతిన్న సంఘటన సంబంధించి పోలీసు బృందాలు విచారణకు రంగంలో దిగాయి. ఆ హెలికాప్టర్ కి సంబంధించిన పైలెట్, కో పైలట్ లను శ్రీ సత్యసాయి జిల్లా రాప్తా నియోజకవర్గం సికేపల్లి మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో బుధవారం పోలీసులు నాలుగు గంటల పాటు విచారించారు. మీడియా ప్రతినిధులను పోలీస్ స్టేషన్ ప్రాంతానికి అనుమతించకుండా జగన్ టూర్ లో దెబ్బతిన్న హెలికాప్టర్ కు సంబంధించి, ఎలిపాడ్ లో జరిగిన సంఘటన సంబంధించి ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సికేపల్లి పోలీస్ స్టేషన్ సిఐ శ్రీధర్ నేతృత్వంలో సికేపల్లిపోలీసులు ప్రత్యేకంగా పైలట్, కో పైలట్ లను దాదాపు 28 ప్రశ్నలు వేసి వివరాలు తెలుసుకున్నట్లు తెలియ వచ్చింది. హెలికాప్టర్లో ఏ ఏ విభాగాలు దెబ్బ తిన్నాయి? హెలికాప్టర్లో వైఎస్ జగన్ ఎందుకు వెళ్ళలేదు? హెలికాప్టర్ దెబ్బతిన్నప్పుడు మీరు ఎలా వెళ్లారు? డెస్టినేషన్ పాయింట్ కు వెళ్లారా లేదా? కుంటిమద్ది ఎలిపాడ్ లో నాయకులు, కార్యకర్తలు హెలికాప్టర్ పై దాడి చేశారా ? ఇలాంటి పలు ప్రశ్నలను పోలీసులు వేసినట్లు తెలిసింది.. పైలెట్లు పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారని ఇచ్చారని, అయితే విచారణ సంబంధించి పూర్తి వివరాలు బహిర్గతం చేయలేదు. విచారం తర్వాత పోలీసుల దగ్గరుండి పైలెట్ , కో పైలట్లను ఎస్కార్ట్ వాహనంలో ఎక్కించి బెంగళూరుకు పంపినట్లు తెలియ వచ్చింది.. దీంతో ఇటు పోలీసులు గానీ , అటు పైలెట్లు గాని మీడియా ముందుకు రాకపోవడం గమనించదగ్గ విషయం.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల ఎనిమిదో తేదీన ప్రయాణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న ఘటనపై శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చేపట్టిన విచారణ బుధవారం సాయంత్రం ముగిసింది. బెంగళూరులోని చిప్సన్ ఏవియేషన్ హెలికాప్టర్ పైలెట్, కో పైలెట్ లను సుమారు నాలుగున్నర గంటల పాటు పోలీసులు విచారిస్తారు.

17-4Pg6exHMNWJQE.qxd:17-4Pg6exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1



# బుద్ధి మాంద్యం పిల్లలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆత్మీయ పలకరింపు



## - కదిరి ఆర్డీటీ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించిన పరిటాల సునీత
## - పిల్లల విషయంలో సిబ్బంది చొరవపై ప్రశంసలు

**అనంతపురం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త బ్యూరో** బుద్ధి మాంద్యం, మెదడు పక్షవాతానికి గురైన పిల్లల విషయంలో ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తిరుపతి నుంచి తిరుగు ప్రయాణంలో భాగంగా ఆమె కదిరి సమీపంలోని ఆర్డీటీ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడున్న బుద్ధి మాంద్యం, మెదడు పక్షవాతాని గురైన పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి. సిబ్బంది ఎంత మంది ఉన్నారు. వారికి ఎలాంటి సేవలందు తున్నాయి. వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. అలాగే అక్కడి పిల్లలతో మమేకమవుతూ చాలా సేపు ఆ కేంద్రంలో గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. మనకు శరీరంలో ఏ అవయం లేకపోయినా జీవించవచ్చు కానీ.. మెదడు పని చేయకపోతే కచ్చితంగా మరొకరి సహాయం అవసరముంటుందన్నారు. కనీసం వారి పనులు వారు కూడా చేసుకోలేని పరిస్థితి ఉంటుందన్నారు. బుద్ధిమాంద్యం పిల్లలైతే కనీసం స్వీయ కార్యక్రమాలు చేసుకోగలుగుతారు కానీ.. మెదడు పక్షవాతానికి గురైన వారికి కచ్చితంగా ఇంకొకరి సాయం కావాలన్నారు. ఇలాంటి ఎంతో మంది పిల్లల్ని ఆర్డీటీ చేరదీసి..

వారి సంరక్షణ చూసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆర్డీటీ సంస్థకు ఏమిచ్చినా ఈ రుణం మాత్రం తీర్చుకోలేమన్నారు. ఇక్కడి సిబ్బంది కూడా పిల్లల విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ, ఓపికను అభినందించాల్సిందేనని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌తో రూ.5 లక్షలు పోగొట్టుకున్న యువకుడు

## - బెట్టింగ్‌కు పాల్పడుతున్న నలుగురి అరెస్టు - ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడిన చిత్తూరు సంతపేట దొంగలబావివీధికి చెందిన రాజా(26) 5 లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో చిత్తూరు సంతపేట పరిసరాల్లో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు టుటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం నలుగురు యువకులను అరెస్టు చేసి వారి నుండి 48 వేల రూపాయలు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లపై టుటౌన్ పోలీసులు పట్టుబడ్డ నిందితులను విచారిస్తే ఇందులో సంతపేట దొంగలబావి వీధికి చెందిన ఆటోడ్రైవర్ రాజా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా 5 లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడని తేలింది. ఈ విషయంపై ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో పట్టుబడిన రాజాను పోలీసులు విచారిస్తే ఇతను డఫబెట్ స్పోర్ట్స్ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్ ద్వారా భారీగా నష్టపోయిన ఘటన వెలుగు చూసిందన్నారు. గత కొన్ని రోజుల క్రితం రాజా డఫబెట్ స్పోర్ట్స్ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్‌లో ఖాతా ప్రారంభించి చిన్న మొత్తాలను బెట్టింగ్‌కు పెట్టాడన్నాడు. కొన్ని సందర్భాల్లో రాజాకు కొద్ది లాభాలు వచ్చాయన్నారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్‌లో వచ్చిన చిన్న లాభాలకు ఆశపడిన రాజా ఎక్కువ మొత్తాలు పెట్టి ఎక్కువ లాభాలు ఆర్జించాలని ఆశపడి తన భార్య బంగారు నగలను సైతం బ్యాంకులో తాకట్టు పెట్టి క్రికెట్ బెట్టింగ్ యాప్‌లో డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా అతనికి తెలిసిన స్నేహితుల నుండి లక్ష రూపాయల వరకు అప్పు చేసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో పెట్టి నష్టపోయాడన్నారు. రాజా గత వారం రోజులుగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.5 నుండి రూ.6 లక్షలు నష్టపోయాడని వివరించారు. ఈ విషయంపై ఎస్పీ మాట్లాడుతూ బెట్టింగ్ యాప్‌లు లాభాలు చూపించే మాయాజాలం మాత్రమేనని, ప్రజల కష్టార్జిత సంపదను మోసం చేసేలా ఈ బెట్టింగ్ యాప్‌లు తయారు అయ్యాయన్నారు. ఈ యాప్‌లు చట్టవిరుద్ధమైనవని, ఇలాంటి యాప్‌ల ద్వారా ఎవ్వరు బెట్టంగ్‌కు పాల్పడకూడదని హెచ్చరించారు.

బెట్టింగ్ ద్వారా సంపాదన సాధ్యపడదని, ఇది ఒక అక్రమ కార్యకలాపం మాత్రమేనని, అత్యధిక యుడత ఎటువైపు వెళ్ళాలో తెలియకుండా బెట్టింగ్ ప్రపంచంలో అప్పులు ఊబిలో చిక్కుకొంటున్నారన్నారు. ఈ బెట్టింగ్‌ల వల్ల ఆత్మహత్యలు, కుటుంబ విభేధాలు, నేర ప్రవృత్తి పెరుగుతున్నాయన్నారు. 2024 అక్టోబర్ నెలలో జిడినెల్లూరు మండలానికి చెందిన దినేష్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిస అయ్యాడని, పెద్ద మొత్తంలో అప్పులు చేసి కుటుంబ ఆస్తిని తాకట్టు పెట్టాడన్నారు. చివరికి ఆర్థిక ఒత్తిడికి గురై తల్లి, తండ్రి, అక్కతో కలిసి అందరు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారన్నారు.

# చందనోత్సవంలో సాధారణ భక్తుల దర్శనాలకే తొలి ప్రాధాన్యం

**ఏప్రిల్ 16:** ఏప్రిల్ 30వ తేదీన జరిగే శ్రీ వరాహ లక్ష్మీ ్మ నరసింహ స్వామి చందనోత్సవ వేడుకలో సాధారణ భక్తుల దర్శనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తామని, దానికి తగ్గట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపడుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చిన్నపాటి తప్పిదం కూడా జరగకుండా సమష్టి కృషి చేసి వేడుకను విజయవంతం చేసేందుకు సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. సింహాచలం పాతగోశాల వద్ద నూతనంగా నిర్మించిన దేవాదాయ కల్యాణ మండపం సముదాయంలో బుధవారం చందనోత్సవ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో సహచర మంత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం సంబంధిత వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు.30వ తేదీ తెల్లవారు ఝాము 3.00 గంటల నుంచే దర్శనాలుచందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 3.00 గంటల నుంచే దర్శనాలు ప్రారంభమవుతాయని దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి ప్రకటించారు. 1.00 గంటకు సుప్రభాత సేవతో పూజా క్రతువులు మొదలవుతాయని, 3.00 గంటలకు ఆలయ వ్యవస్థాప ధర్మకర్త తొలి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. 3.30 నుంచి 4.00 గంటల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పట్టువస్త్రాలు సమర్పిస్తారని, అనంతరం తితిదే వారు పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. 4.15 నుంచి 4.30 గంటల లోపు మొదటి స్లాట్ వీఐపీ దర్శనాలు మొదలవుతాయని వివరించారు. 4.00 గంటల నుంచి రూ.1,000 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. వీఐపీ టిక్కెట్లు 2500 వరకు మాత్రమే ఇస్తున్నామని, ప్రొటోకాల్ దర్శనాల్లో భాగంగా ఒక పాస్ పై సంబంధిత కుటుంబ సభ్యులను ఆరుగురి వరకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. రూ.1500 టిక్కెట్ కొనుగోలు చేసిన భక్తులు భోగమండపం నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. అంతరాలయ దర్శనాలు ఉండబోవని స్పష్టం చేశారు. సంప్రదాయం ప్రకారం 29వ తేదీ సాయంత్రం 6.00 గంటలకు సాధారణ దర్శనాలు నిలిపివేస్తామని, చందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 1.00 గంట నుంచి ఇతర ప్రక్రియలు, దర్శనాలు మొదలవుతాయని మంత్రి వివరించారు. 30వ తేదీ ఉదయం 3.00 నుంచి రాత్రి 7.00 గంటల వరకు దర్శనాలు ఉంటాయని, 7.00 గంటల సమయం కంటే ముందుగా క్యూలైన్లలో ఉన్నవారికి ఎంత టైమ్ అయినా దర్శనాలు చేయిస్తామని తెలిపారు. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు. భక్తులకు ఉచిత అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదంచందనోత్సవం రోజు దర్శనాలకు వచ్చే భక్తులకు ఉచిత అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు ఏర్పాట్లు చేయాలని, చిన్న పిల్లలకు పాలు సమకూర్చాలని సూచించినట్లు చెప్పారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో సంతృప్తికర స్థాయిలో దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దేవాదాయ, రెవెన్యూ, హోం శాఖ అధికారులు శ్రద్ధ వహించి వేడుకలను విజయవంతం చేసేందుకు కంకణం కట్టుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చందనోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించేందుకు ప్రతిష్టాత్మకంగా భావించిందని, ఆ మేరకు చర్యలు తీసుకుందని, అందులో భాగంగానే మంత్రుల బృందాన్ని పంపించిందని గుర్తు చేశారు. అనుభవం కలిగిన అధికారులను నియమిస్తామని చెప్పారు.

# గవర్నర్‌ను కలుసుకున్న రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ డా.డి.వి.జి శంకర రావు

**విజయవాడ ఏప్రిల్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ డా.డి.వి.జి శంకర రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎస్‌టి కమిషన్ 2023-24 వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కమిషన్ షెడ్యూల్డ్ తెగల అభ్యున్నతి కొరకు నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. వారి సంక్షేమం కొరకు అవసరమైన ప్రాంతాల్లో పర్యటనలు జరిపి ఆయా ప్రాంతాలలోని అధికారులకు అవసరమైన మేరకు సూచనలు ఇచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేసిందని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి కమిషన్ ఈ క్రింది విషయాలపై ప్రభుత్వానికి సూచనలు చేయడం జరిగిందని చెప్పారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు నంబరు (3) ను రద్దు చేయటం ద్వారా ప్రభావితమయ్యే షెడ్యూల్డ్ తెగల సామాజిక ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేయటానికి ఒక సర్వే నిర్వహించాలని కోరారు. పెరుగుతున్న విద్యా సదుపాయాలు వలన షెడ్యూల్డ్ తెగలలో విద్యాధికులు అధికమవటమే కాకుండా నిరుద్యోగిత కూడా పెరుగుతోంది అందువలన బ్యాక్ లాగ్ పోస్టులు అన్నీ సత్వరమే గుర్తించి భర్తీ చేయాలని సూచించామని తెలిపారు. వీటికి అనుబంధం గా వృత్తి నైపుణ్యకేంద్రాలు ఏర్పాటు కూడా యువత అభివృద్ధికి దోహదాపుతుందని తెలుపుతూ సాంకేతిక విద్యార్హతలను పొందిన షెడ్యూల్డ్ తెగల యువత కేవలం ఉద్యోగాల పైనే ఆధార పడకుండా ఎంటర్ ప్రన్యూర్స్ గా ముందుకు రావాలని అటువంటి ఔత్సాహిక యువతకు పారిశ్రామిక రాయితీలు కలిపించి ప్రోత్సహించాలని సూచించామన్నారు. పారిశ్రామిక పార్కులను నందు కూడా నిర్ణీత కోటా ప్రకారం స్థలాలు కేటాయించాలని కోరామన్నారు.

## వ్యక్తి దారుణ హత్య

**నెల్లూరు క్రైమ్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** చిన్న వివాదంతో క్షణికావేసానికి గురైన ఇద్దరు వ్యక్తులు మరొక వ్యక్తిని దారుణ హత్య చేసిన ఘటన బుధవారం రాత్రి నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్ కు చెందిన సుల్తాన్ (38), మద్యం తాగే సమయంలో అదే ప్రాంతానికి చెందిన కలీం, నాగరాజులతో ఘర్షణ ఏర్పడింది.

# వికసిత్ భారత్ సాధనలో గ్రామీణాంధ్రప్రదేశ్ పాత్ర కీలకం

## ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ ఆంధ్రప్రదేశ్ బలోపేతం దేశానికి అవసరమని ఏపీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు పవన్ కళ్యాణ్ అన్నారువికసిత్ భారత్ అనే మహా లక్ష్యంతో గ్రామీణాంధ్ర ప్రదేశ్ కీలకమన్నారు.. పంచాయతీల స్వయం ప్రతిపత్తి సాధన గమ్యంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముందుకు వెళ్తోంద్దని స్పష్టం చేశారు. గ్రామాల సమగ్రాభివృద్ధి ద్వారా గ్రామాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడం, వలసలు అరికట్టడం, ఆహార భద్రత వంటి లక్ష్యాల సాధన సాధ్యపడుతుందన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతంలో ఆర్థిక సంఘం సహకారం ఎంతో అవసరమని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను పర్యావరణహితంగా, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఆర్థిక సంఘం సహాయ సహకారాలతో పని చేస్తామన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తామంతా కంకణబద్ధులై ఉన్నట్టు తెలిపారు.

# చైన్ స్నాచర్ల ముఠాల పట్టివేత




స్వాధీనం చేసుకున్న బంగారు నగలతో జిల్లా పోలీసు అధికారులు

## - నలుగురు అంతర్ జిల్లా చైన్ స్నాచర్ల ను అరెస్ట్ చేసిన అనంతపురము పోలీసులు
## - 32.40 లక్షల విలువచేసే 36 తులాల బంగారు నగలు, మూడు బైకులు స్వాధీనం

**అనంతపురం, ఏప్రిల్ 16, (ప్రభాత వార్త బ్యూరో)** అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ ఆదేశాల మేరకు చైన్ స్నాచింగ్ నేరాలకు అనంతపురం పోలీసులు చెక్ పెట్టారు. 32.4 లక్షలు విలువ చేసే 36 తులాల బంగారు నగలను, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు పోలీస్ అధికారులు , సిబ్బంది బృందాలు బృందాలుగా ఏర్పడి చైన్ స్నాచర్స్ ముఠాలను చర్యల గుట్టు రట్టు చేశారు . బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి చైన్ స్నాచర్ల ముఠా అరెస్టు, తదితర వివరాలను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ వెల్లడించారు.అరెస్ట్ అయిన నింధితుల వివరాలు ,, తదితర పూర్తి వివరాలను జిల్లా ఎస్పీ ఇలా వివరించారు.(1) అనంతపురంలోని రాజీవ్ కాలనీ చెందిన కె.పంపాచారి నరేశ్, ఒక కార్పెంటర్ తో పాటు డ్రైవింగ్ పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. పేకాట, క్రికెట్ బెట్టింగ్ లకు అలవాటు పడి సంపాదన అంతా ఈ వ్యసనాలకే ఖర్చు పెట్టేవాడు. కుటుంబ పోషణ, తన వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవడానికి చైన్ స్నాచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. (2) అనంతపురంలోని రాయల్ నగర్ కు చెందిన షేక్ షాకీర్,ఒక కార్పెంటర్ . ఈ వృత్తితో పాటు ప్రస్తుతం ఇతను స్థానిక రాయల్ నగర్ లో ఫర్నీచర్ షాప్ పెట్టుకొని సొంతంగా పని చేసుకుంటున్నాడు. వ్యాపారము సరిగా జరగలేదని అప్పులు ఎక్కువ అయ్యాయి. వీటిని తీర్చుకోవడానికి కె.పంపాచారితో కలిసి ఇద్దరు చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. (3) శ్రీ సత్య సాయి జిల్లా నల్లమడ మండలం కేంద్రంకు చెందిన కంబం నాగార్జున చిన్న బతుకు తెరువు కోసం కుటుంబం సహా ఏడాదిన్నర కిందట అనంతపురం చేరాడు. డ్రైవరు గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు . నాలుగు నెలల కిందట కె.పంపాచారి నరేశ్ పరిచయం అయ్యాడు. ఇద్దరూ స్నేహితులుగా మారి ...ఇద్దరు కలిసి పేకాట , ఆన్లైన్ జూదము ఆడేవారు . ఈ వ్యసనాలలో డబ్బులు పోగొట్టుకుని అప్పులపాలు అయ్యాడు . వీటిని తీర్చుకునే క్రమములో చైన్ స్నాచింగ్ ల బాట పట్టాడు..(4) అనంతపురం నగరంలోని ప్రియాంక నగర్ చెందిన షేక్ ఫజిల్ అహ్మద్ షేక్ ఫజిజ్ అహ్మద్, ఇతను ప్రైవేట్ డ్రైవర్ గా పనిచేసేవాడు. ఆన్లైన్ బెట్టింగ్లు, తదితర వ్యసనాలకు అలవాటు పడి అప్పులపాలయ్యాడు . అప్పు ఇచ్చిన వారినుండి చెల్లించమని వత్తిడి తీవ్రం కావడము ... తనకు పెళ్లి ఖరారు అయి, పెండ్లి ఖర్చులకు అవసరమైన డబ్బులు లేకపోవడము వలన ఎలాగైనా సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. చైన్ స్నాచింగ్ల బాట పట్టాడు . ప్రస్తుతం అరెస్టయిన నలుగురిలో కె.పంపాచారి నరేశ్ ముఖ్యుడు. తనకున్న అప్పులను తీర్చుకోవాలని భావించి సులువుగా డబ్బు సంపాదించాలని ఆలోచించి చైన్ స్నాచింగులు చేయాలనుకున్నాడు. తనతో పాటు అప్పులతో సతమతం అవుతున్న తన స్నేహితులైన షేక్ షాకీర్, కంబం నాగార్జున, చిన్నలను కలుపుకున్నాడు. మొత్తం మూడు ముఠాలుగా ఏర్పాటు చేసుకున్నాడు. తనొక్కడే ఒక ముఠాగా...తను, షేక్ షాకీర్ రెండవ ముఠాగా... తను, కంబం నాగార్జున, చిన్న కలిసి మూడవ ముఠాగా ఏర్పడి చైన్ స్నాచింగులకు ఒడిగట్టాడు. ఒకరికి తెలియకుండా మరొకర్ని చేర్చుకుని మిగితా ఇద్దరితో కలిసి చైన్ స్నాచింగులు చేశాడు. షేక్ ఫజిల్ అహ్మద్ షేక్ ఫజిజ్ మాత్రం ఒక్కడే స్నాచింగులు చేశాడు. ....ఒంటరిగా వెళ్లే మహిళలే టార్గెట్ చేసినా చైన్ స్నాచింగ్ ముఠాలు... ఒంటరిగా వెళ్లే మహిళల్ని టార్గెట్ చేసి కె.పంపాచారి నరేశ్ ఒక్కడే చైన్ స్నాచింగులకు పాల్పడ్డాడు. టూవీలర్ పై ఇతనొక్కడే వెళ్లి శివారు కాలనీలు/ప్రాంతాలలో ఒంటరిగా వెళ్తున్న మహిళలు మెడలో ధరించిన బంగారు నగలును లాక్కొని అదే టూవీలర్ పై పరారు కావడం అలవాటుగా చేసుకున్నాడు. ఇలా... 2023 సంవత్సరం నుండీ కురుగుంట, మన్నీల, రాప్తాడు, కళ్యాణదుర్గం రోడ్డు, గణేష్ నగర్, లలితానగర్ , ఒకటో రోడ్డు, తదితర ప్రాంతాలలో ఇతనొక్కడే 10 చైన్ స్నాచింగులు చేశాడు. రెండవ ముఠాగా షేక్ షాకీర్ తో కలిసి బైకుపై వెళ్లి కళ్యాణదుర్గం రోడ్డు, ద్వారకా విల్లాస్ లలో 02 స్నాచింగులు... కంబం నాగార్జునతో కలిసి హెచ్చెల్సీ రోడ్డు, స్టాలిన్ నగర్, బి.కె.సముద్రం చెరువు, బి.కొత్తపల్లి గ్రామాలలో 04 స్నాచింగులు చేశారు. మొత్తం 16 కేసుల్లో కె.పంపాచారి నరేశ్ నిందితుడు కాగా... ఈ 16 కేసుల్లోనే 02 కేసుల్లో షేక్ షాకీర్ , 04 కేసుల్లో కంబం నాగార్జున నిందితుడిగా ఉన్నారు. ఈ ముగ్గురు కూడా 2023 నుండీ స్నాచింగు నేరాలకు పాల్పడ్డారు.

# ఆంధ్రప్రదేశ్ ఐటిరంగంలో గేమ్ ఛేంజర్ టిసిఎస్!

## - మంత్రి నారా లోకేష్ కృషితో ఐటి హాబ్‌గా విశాఖ

**గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత ఐటి దిగ్గజం టిసిఎస్ కు విశాఖలో 21.16 ఎకరాలను 99పైసలకు కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష యంతో మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. మంత్రి లోకేష్ గతఏడాది అక్టోబర్ లో ముంబయ్ లోని టిసిఎస్ హౌస్ ను సందర్శించి తమ రాష్ట్రంలో డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కు విజ్ఞప్తిచేశారు. ఆ తర్వాత టిసిఎస్ ప్రతినిధులతో నిరంతర చర్చలు సాగించి చివరకు విజయం సాధించారు. విశాఖలో టిసిఎస్ డెవలప్ మెంట్ సెంటర్ కోసం ఆ సంస్థ రూ.1370 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిద్వారా యువతకు 12వేల ఐటి ఉద్యోగాలు లభించనున్నాయి. ఐటి ఇన్వెస్టిమెంట్స్ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ గా దృష్టి సారించదనడానికి ఇదొక ఉదాహరణ.విశాఖ నగరాన్ని ఐటి హబ్ గా మార్చడానికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిలో టిసిఎస్ గేమ్ ఛేంజర్ కాబోతోంది. ఆంధ్రప్రదేశ్ ఐటీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. విశాఖలో డాటా సెంటర్ల ఏర్పాటుకు ప్రముఖ సంస్థలు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ప్రభుత్వ నిర్వాకంతో ఐటి హిల్స్ నుంచి పారిపోయిన కంపెనీలన్నీ ఒక్కొక్కటిగా రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయి. రాష్ట్ర ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చుతున్నాయి.

# నకిలీ వైద్యుడిని కనిపెట్టిన రాష్ట్ర వైద్యమండలి

విజయవాడ ఏప్రిల్ 16 ప్రభాతవార్త ప్రతినిధి: మధ్యప్రదేశ్‌కు చెందిన నకిలీ వైద్యుడి లీలలకు ఏపీ వైద్యమండలి(మెడికల్‌కౌన్సిల్) చెక్ పెట్టింది.ఎటువంటి విద్యార్హతలు లేకుండాపూ మధ్యప్రదేశ్ మెడికల్‌కౌన్సిల్‌లో కార్డియాలజిస్‌గా నరేంద్ర విక్రమాదిత్య యాదవ్ నమోదయ్యాడు. అంతటితో ఆగకుండా సంబంధిత వైద్యానికి సంబంధించి ఏడుగురి ప్రాణాలు బలిగొనడానికి కారణమయ్యాడు.. ఏపీలో కుడా తన ప్రతాపం చూపాలనుకున్న యాదవ్‌కు కౌన్సిల్ గట్టి దెబ్బకొట్టింది.నరేంద్ర విక్రమాదిత్య యాదవ్ అనే వ్యక్తి డాక్టర్ ఎన్.జాన్ కెమ్ పేరుతో బ్రిటిష్ వైద్యుడినంటూ నకిలీ పత్రాలు సృష్టించాడు. మధ్యప్రదేశ్‌లోనూ దమోహ్ పట్టణంలో ఓ ప్రైవేట్ మిషనరీ ఆసుపత్రిలో డాక్టర్‌గా చేరాడు. ఆయన చేసిన శస్త్రచికిత్సలు విఫలమై ఏడుగురు చనిపోయారు. పోలీసులు కేసు పెట్టి, ఇటీవల నిందితుడిని అరెస్టు చేశారు. విచారణ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌తోనూ అతని వ్యవహారాలు వెలుగు చూసాయి.తన రిజిస్ట్రేషన్‌ను కేరళకు మార్చుకునేందుకు ఎన్వోసీ ఇవ్వాలంటూ డాక్టర్ ఎన్.జాన్ కెమ్ పేరిట గతేడాది నవంబర్‌లో ఏపీ వైద్య మండలి కార్యాలయానికి మెయిల్ వచ్చింది. అందులో పేర్కొన్న వివరాలేవీ కార్యాలయంలో లేవు. దీంతో తగిన ఆధారాలతో నేరుగా రావాలంటూ కౌన్సిల్ అధికారులు ప్రత్యుత్తరమిచ్చారు. ఆ తర్వాత జాన్ కెమ్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదని కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఐ.రమేష్ తెలిపారు. ఈ నేపథ్యంలో అతను నకిలీ వైద్యుడిగా బయటపడింది. తాజాగా జాతీయ వైద్య కమిషన్ కార్యదర్శి నుంచి ఏపీఎంసీకి ఓ లేఖ వచ్చింది. నిందితుడు పేర్కొన్న రిజిస్ట్రేషన్ నంబరును ప్రస్తావిస్తూ పూర్తి వివరాలు పంపాలని కోరింది.. జాన్ కెమ్ పేరిట గతేడాది ఎన్వోసీ కోసం మెయిల్ చేసిన లేఖలోని వివరాలే ఎన్ఎంసీ నుంచి వచ్చిన లేఖలోనూ ఉన్నాయి. తన పేరు నరేంద్ర జాన్ కెమ్ అని 2006 ఆగస్టులో ఎంబీబీఎస్ అర్హతతో ఏపీఎంసీలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు నిందితుడు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కింద దొంగ నంబరు సృష్టించాడు. దీన్ని బట్టి ఏపీఎంసీలో రిజిస్ట్రేషన్ చేయించుకోకున్నా, తప్పుడు సమాచారంతో మెయిల్ పెట్టినట్లు అధికారులు గుర్తించారు. వెంటనే అతని ఆటకట్టించారు.

# రాజధాని అమరావతిలో రు.4688 కోట్లతో ఐదు టవర్ల నిర్మాణం

## టెండర్లు ఆహ్వానించిన సి ఆర్ డి ఏ

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవా ర్త** రాష్ట్ర రాజధాని అమరావతికి తలమాణికం కానున్న ఐదు టవర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు బుధవారం టెండర్లు ఆహ్వానించింది. రాష్ట్ర సచివాలయం నిర్మాణంలో భాగంగా ఈ ఐదు టవర్లను నిర్మించేందుకు బుధవారం సి ఆర్ డి ఏ 4688.63 కోట్ల వ్యయంతో టెండర్లను పిలిచింది. హెచ్ ఓ డి ల కోసం జిఏడి టవర్ నిర్మాణానికి 1126.51 కోట్లతోటెండర్ పిలిచారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంతోపాటు హెచ్వోడీల కోసం మరో రెండు టవర్లను నిర్మించనున్నారు. ఈ 1,2 టవర్ల నిర్మాణానికి 1897.86 కోటతో టెండర్లు ఇక 3,4 టవర్లను 1664.45 కోటతో నిర్మించనున్నారు. ఈ ఐదు టవర్లు రాష్ట్ర సచివాలయానికి హైలెట్ గా నిలుస్తాయి. అమరావతి ప్రతిభ మించేలా ఈ 5 టవర్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక సంస్థల సాయంతో ఇప్పటికే ఆకృతులను రూపొందించి ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించి, మెజారిటీ ప్రజల ఆకాంక్ష మెరికే ఈ 5 టవర్లను ఖరారు చేశారు. టెండర్లో పాల్గొనేందుకు మే 1 తేదీ చివరి గడువుగా నిర్ణయించారు. ఇదే రోజున ఫైనాన్షియల్ ,టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేస్తారు. ఈ టవర్ల నిర్మాణానికి ఉపయోగించే మెటీరియల్ మొత్తం మూడేళ్ల పాటు ఏమాత్రం దెబ్బతిన్న గుత్తి దారే నిర్వహణ చేయాల్సి ఉంటుంది.

# స్త్రీ జనోద్ధరణకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కందుకూరి

## - మాజీ సిఎం :జగన్

**విజయవాడ ఏప్రిల్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా ఆయనకు వైసీపీ అధినేత,మాజీ సీఎం జగన్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా "ఎక్స" వేదికగా ఆయన స్పందిస్తూ స్త్రీ జనోద్ధరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కందుకూరి వీరేశలింగం పంతులు అని జగన్ కొనియాడారు. తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అని ప్రశంసించారు. సంఘ సంస్కర్తగా సాహితీవేత్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వీరేశలింగం పంతులు ఆశయాలు ఈ తరానికి స్ఫూర్తిదాయకమని చెప్పారు.

# ముత్యాలమ్మ జాతర సంబరాలు ఆకట్టుకున్న పోతురాజు ముగ్గు




**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు కన్నులపండువగా నిర్వహిస్తున్నారు.. ఆదివారం రాత్రి చాటింపులతో ప్రారంభమైన జాతర సంబరాలు బుధవారం ఉదయం నుంచి ముత్యాలమ్మగుడివీధిలో నివాశస్థులు మొక్కలు తీర్చుకొనుటకు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇళ్ళ వద్ద అంబలి ప్రసాదాల్ని పంపిని చేశారు. ఆలయాన్ని చక్కగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో కన్నులు మిరుమిట్లు గొల్లునట్లు ముస్తాబులు చేశారు. బుధవారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పోతురాజుముగ్గు వేసి చక్కగా కొలుపు గంగపెట్టిపూజ, జరిపించారు. అనంతరం రేణుకాదేవి ముగ్గు, కొలుపు రాత్రి అమ్మవారికి మహాకుంభనైవేద్యం, అలంకరణ చేపట్టారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశాలతో చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య ఉత్సవాల్ని కన్నుల పండువగా నిర్వహించటంలో ఆలయపర్యవేక్షకులు లక్ష్మయ్య, ఎఇఎ సతీస్ మాలిక్‌లు చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. జాతర సందర్భంగా ముత్యాలమ్మగుడి వీధిని పెండ్లి మండపం నుంచి నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా ముస్తాబు చేసారు. ఓ వైపు అరటి చెట్ల కనువిందు మరోవైపు మామిడి తోరణాలు,వీధంతా పసుపు నీళ్ళతో శుభ్రం చేయటం కనబడింది. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ముగ్గులు, అలంకరణలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.

# 4 నెలల్లో 85 వేల వీసాలు జారీచేసిన చైనా!

## భారత్‌పట్ల అంతకంతకూ పెరుగుతున్న బంధం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** అమెరికాతో వాణిజ్య యుద్ధం చేస్తున్న చైనా, ఇప్పుడు అనివార్యంగా భారతదేశానికి తన స్నేహ హస్తం చాస్తోంది. ఇప్పటికే ట్రంప్ చైనా ఉత్పత్తులపై సుంకాలను 245శాతానికి పెంచేసారు. అయినా కూడా చైనా వెనకడుగు వేయడంలేదు. సరికదా తనకు పొరుగునే ఉన్న భారత్‌తో కలిసి పనిచేసేందుకు తహతహలాడుతోంది. ఇందుకు సూచనగా భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం, ఈ ఏడాది జనవరి 1 నుంచి ఏప్రిల్ 9 మధ్య భారతీయ పౌరులకు 85,000 కంటే ఎక్కువ వీసాలను జారీ చేసింది. ఇరుదేశాల ప్రజల మధ్య ఉన్న సంబంధాలను మరింత పెంపొందించడానికి చైనా చేస్తున్న ప్రయత్నంగా దీనిని చెప్పుకోవచ్చు. గతంలో ఎన్నడూ లేని విధంగా చైనా ఇప్పుడు భారతీయులకు అధికంగా వీసాలు ఇస్తోంది. చైనా 2023 సంవత్సరం మొత్తానికి 1,80,000 ఇస్తే, ఈ ఏడాది మొదటి 4 నెలల్లోనే 85,000కు పైగా వీసాలు జారీ చేసింది. దీనికి ప్రధాన కారణం, గతేడాది చైనా వీసా దరఖాస్తు విధానాన్ని మార్చింది. అనేక సడలింపులు కూడా ఇచ్చింది.

ఈ నయా వీసా నిబంధనల ప్రకారం, భారతీయ దరఖాస్తుదారు ఇకపై చైనా వీసా కోసం దరఖాస్తు సమర్పించే ముందు ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవాల్సిన అవసరం లేదు. నేరుగా వీసా కేంద్రాల్లోనే ఆ పని పూర్తి చేయవచ్చు. 180 రోజుల కంటే తక్కువ కాలం చైనాలో బస చేయడానికి వీసా కావాలన్నా, స్వల్పకాలిక, సింగిల్, డబుల్ ఎంట్రీ వీసాలు కావాలన్నా గతంలో వేలిముద్రలు, బయోమెట్రిక్ డేటాను అందించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ అవసరంలేదు. అంతేకాదు చైనా రాయబార కార్యాలయం వీసా దరఖాస్తు రుసుములను కూడా తగ్గించింది. అమెరికా అధ్యక్షుడు పలు దేశాలపై ప్రతీకార సుంకాలు విధించి వాణిజ్య యుద్ధం ప్రారంభించారు. దీనితో ప్రపంచ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. దీనితో కాస్త వెనక్కు తగ్గిన ట్రంప్, చైనా మినహా మిగతా దేశాలకు 90రోజులపాటు టారిఫ్‌రిలీఫ్ ఇచ్చారు. కానీ చైనాపై సుంకాల మోతమోగించారు. ఏకంగా 245శాతానికి సుంకాలు పెంచారు. దీనితో అమెరికాపై 125 శాతం మేర సుంకాలు విధించి చైనా ప్రతీకారం తీర్చుకుంది. దీనితో ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థికశక్తుల మధ్య వాణిజ్యయుద్ధం తారస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలోనే అమెరికాతో జరుగుతున్న వాణిజ్య యుద్ధంలో,తమకు మద్దతుగానిలవాలని భారత్, సహాపలుదేశాలను చైనాకోరింది. భారత్‌లోని చైనా రాయబారకార్యాలయ ప్రతినిధి యు జింగ్ గతవారం మాట్లాడుతూ, చైనా,భారత్ ఆర్థిక, వాణిజ్య సంబంధం పరస్పర ప్రయోజనంపై ఆధారపడి ఉంటుంది. అందుకే రెండు అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలుగా ఇండియా, చైనాలు ఐక్యంగాఉండి, అమెరికా వాణిజ్య యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.




## సిఇసి, ఇసిల నియామకంపై
# మే 14న విచారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** సిఇసి, ఇసిల నియామక చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు సుప్రీంకోర్టు తేదీని నిర్ణయించింది. అన్ని పిటిషన్లపై మే 14న విచారించనున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. ఓ పిటిషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. ఈవిషయంలో త్వరగా విచారణ జరపాలని సర్వోన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వచ్చే నెలలో విచారణకు తేదీని నిర్ణయించింది. భూసేకరణతో పాటు అనేక ఇతర కీలకమైన కేసులను ఈ రోజు ధర్మాసనం విచారిస్తుందని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. అయితే, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ 2023లో కేంద్రం చట్టాన్ని తీసుకువచ్చింది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. అయితే, కమిటీ నుంచి సుప్రీంకోర్టు సిజెఐని తొలగించి కేంద్ర న్యాయశాఖ మంత్రికి చోటు కల్పించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. కొత్త చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్జీవో అయిన అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) తరఫున ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో హాజరయ్యారు. ఎన్నికల కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన స్వతంత్ర కమిటీ నియమించాలని ఆయన గతంలో కోర్టును కోరారు. అలాకాకుండా ప్రభుత్వమే నియమిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని సుప్రీంకోర్టు 2023లో ఇచ్చిన తీర్పు హెచ్చరించిందని.. కానీ, ఆ కమిటీలో ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ మంత్రికి చోటిస్తూ కేంద్రం కొత్త చట్టం తెచ్చిందన్నారు. చట్టాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత జయా ఠాకూర్‌తో పాటు పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.



## లాకమిషన్ ఛైర్మన్‌గా
# దినేశ్ మహేశ్వరి బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ మహేశ్వరి 23వ లా కమీషన్ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. లా కమీషన్ చైర్మెన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు న్యాయవాది హితేశ్ జైన్, ప్రొఫెసర్ డీపీ వర్మలు కమీషన్‌లో సభ్యులుగా నియమితులయ్యారు. ఏప్రిల్ 15,2025 నాడు వాళ్లు ఛార్జ్ తీసుకున్నారు. ఆగస్టు 31, 2027న వాళ్ల పదవీ కాలం పూర్తి అవుతుంది. కేంద్ర న్యాయ మంత్రిత్వాశాఖ దినేశ్ మహేశ్వరి నియామకంపై ట్వీట్ చేసింది.

రాజస్థాన్‌లో సుమారు రెండు దశాబ్దాల పాటు లాయర్‌గా జస్టిస్ మహేశ్వరి ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత 2004లో ఆయన రాజస్థాన్ హైకోర్టు బెంచ్‌కు పదోన్నతి పొందారు. అలహాబాద్ హైకోర్టులో జడ్జిగా చేశారు. మేఘాలయా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, కర్నాటక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా కూడా చేశారు. 2019 జనవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతి పొందారు. 2023 మేలో రిటైర్ అయ్యే వరకు ఆయన సుప్రీంకోర్టులో జడ్జిగా చేశారు. లా కమీషన్ సభ్యుడిగా నియమితులైన హితేశ్ జైన్ పరినం లా అసోసియేట్స్‌లో మేనేజింగ్ పార్టనర్‌గా ఉన్నారు. ముంబై ప్రదేశ్ బిజెపిలో వైస్ ప్రెసిడెంట్‌గా చేస్తున్నారు. రెండు దశాబ్దాల నుంచి ఆయన లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. సివిల్, క్రిమినల్, కమర్షియల్, రాజ్యాంగ అంశాల్లో అనుభవం ఉన్నది. మహారాష్ట్ర తరపున ముంబై హైకోర్టులో, సుప్రీంకోర్టులో స్పెషల్ కౌన్సిల్‌గా హాజరయ్యారు. 22వ భారత లా కమీషన్‌లో ప్రొఫెసర్ వర్మ పూర్తి స్థాయి సభ్యుడిగా చేశారు. న్యాయ విద్య బోధనలో ఆయనకు నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్నది. పబ్లిక్ ఇంటర్నేషనల్ లా, మానవ హక్కుల చట్టాల్లో ఆయన విశేష అనుభవం ఉన్నది. నేషనల్ జుడిషియల్ అకాడమీలో 2017 నుంచి 2020 వరకు అదనపు డైరెక్టర్‌గా చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో లా కమీషన్ నాన్ స్టాట్యుటరీ బాడీగా పనిచేస్తుంది. దేశ చట్టాలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తుంది. సవరించాల్సిన చట్టాలను, రద్దు చేయాల్సిన చట్టాల గురించి లాకమీషన్ తననిర్ణయాలను వెల్లడిస్తుంటుంది. న్యాయం అందరికి అందేరీతిలో, న్యాయ విభాగంలో పరిపాలన సక్రమంగా సాగే రీతిలో లా కమీషన్ వ్యవహరిస్తుంది.

## ఇక రైళ్లలోను ఎటిఎంలు

**ముంబయి, ఏప్రిల్ 16:** ప్రయాణికుల కోసం ఎటిఎం సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా సెంట్రల్ రైల్వే మొదటిసారిగా ముంబయి-మన్మాడ్ పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఓఎటిఎంను ఏర్పాటు చేసింది. త్వరలోనే మిగతా రైళ్లలోనూ ఇలాంటి కదిలే ఎటిఎంలు వచ్చే అవకాశంఉంది. పంచవటి ఎక్స్‌ప్రెస్ ప్రతీ రోజూ నడుస్తుంది. అందుకే దీనిలో ప్రయాణించేవారి కోసం ఓ ప్రైవేట్ బ్యాంక్‌కు చెందిన ఎటిఎంను ఎసిచైర్‌కార్ కోచ్‌లో ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి దీనిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసినప్పటికీ, త్వరలోనే పూర్తి స్థాయిలో ఈ ఎటిఎం సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తాం. పంచవటి ఎక్స్‌ప్రెస్‌లోని ఎసి ఛైర్‌కార్‌లో గతంలో ప్యాంట్రీ ఉండేది. ఆ స్థలంలోనే ఇపుడు ఈ కొత్త ఎటిఎంను ఏర్పాటు చేస్తున్నామని సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ స్వప్నిల్ నీలా తెలిపారు. రైలు కదులుతున్నప్పుడు భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి దీనికి ఓ షట్టర్ డోర్‌ను కూడా అమర్చాం. అలాగే కోచ్‌లో ఎటిఎం ఏర్పాటుకు అవసరమైన మార్పులను మన్మాడ్ వర్క్‌షాప్‌లో చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# వక్ఫ్‌చట్టంపై దాఖలయిన పిటిషన్ల విచారణ షురూ!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** వక్ఫ్ (సవరణ)చట్టం2025 చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ప్రారంభించింది. సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్లపై విచారణ చేపట్టింది. కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ ఇప్పటి వరకు సర్వోన్నత న్యాయస్థానంలో దాదాపు పది పిటిషన్ల దాఖలయ్యాయి. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంపీలు మహమ్మద్ జావేద్, మహువా మొయిత్రా, జియా ఉర్ రెహమాన్, మనోజ్ కుమార్ ఝా, అమనాతుల్లా ఖాన్‌తో పాటు మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్‌తో పాటు పలు పార్టీలు, ముస్లిం సంఘాలు పిటిషన్లు దాఖలు చేశాయి. అయితే, ఈ పిటిషన్లను విచారించే ముందు తమ వాదనలు వినాలని అసోం, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం కేవియెట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. విచారణకు ముందు సుప్రీంకోర్టు తమ ఎదుట రెండు ప్రశ్నలు ఉన్నాయని పేర్కొంది. మొదటిది కేసును విచారించాలా? లేదంటే హైకోర్టుకు అప్పగించాలా? అని.. రెండోది న్యాయవాదులు వాదించాలనుకుంటున్న అంశాలపై తెలిపింది. ఓ పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. పార్లమెంట్ చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాల్లో తలదూర్చడమేనంటూ వాదనలు ప్రారంభించారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీంకోర్టుకు తెలిపారు. 'చట్టం ప్రకారం' అనే పదాలు అనే పదాలు ముస్లిం మతానికి సంబంధించిన ముఖ్యమైన ఆచారాన్ని ప్రభావితం చేస్తాయని, ఈ పదబంధం ఇస్లాం మతానికి సంబంధించి మౌలికమైన ఆచారాలను దూరం చేస్తుందనిపేర్కొన్నారు. వక్ఫ్‌అలల్ ఔలాద్‌ను సృష్టించినప్పుడు మహిళల వారసత్వ హక్కులను నిరాకరించరాదని..దీనిపై ప్రభుత్వం ఎలా నిర్ణయం తీసుకోగలదన్నారు.

ఎవరైనా వక్ఫ్‌ను స్థాపించాలనుకుంటే.. అతను ఐదేళ్ల ఇస్లాంను పాటిస్తున్నాడని నిరూపించుకోవాల్సి ఉందని.. ఆస్తుల సర్వే బాధ్యత కలెక్టర్‌కు ఇచ్చారని.. ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్, బోర్డులో భాగమని.. సవరణ తర్వాత హిందువులు కూడా భాగంకావొచ్చని.. ఇది పార్లమెంటరీ చట్టం ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనన్నారు.

ఈ సందర్భంగా హిందువు లకు సంబంధించిన వారసత్వ విషయాల్లోనూ ప్రభుత్వం చట్టం చేసిందని, ముస్లిం సమాజం కోసం సైతం పార్లమెంట్ చట్టం చేసిన విషయాన్ని గుర్తు చేసిన సీజేఐ సంజీవ్ ఖన్నా.. ఇందులో తప్పేముందని ఇందులో తప్పేముం దని ప్రశ్నించారు. ఆర్టికల్ 26 అనేది సెక్యులర్ అని.. ఇది అన్ని మతాలకు వర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా జామా మసీదు అంశాన్ని సైతం ధర్మాసనం ఎదుట కపిల్ సిబల్ లేవనెత్తారు. అయితే, జామా మసీదుతో పాటు అన్ని పురా తన స్మారక చిహ్నాలును కాపాడబడుతాయని సీజేఐ పేర్కొన్నారు.

# వెంటిలేటర్‌పై ఉన్న ఎయిర్‌హోస్టెస్‌పై లైంగికదాడి

**గురుగ్రామ్, ఏప్రిల్ 16:** అస్వస్థతకు గురై వెంటిలేటర్‌పై ఉన్న ఓ ఎయిర్ హోస్టెస్‌పై హర్యానాలోని గురుగ్రామ్‌లో ఉన్న ఒక ఆస్పత్రి సిబ్బంది ఒకరు లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం పోలీసులు సిసిటివి ఫుటేజీని పరిశీలిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఎయిర్ హోస్టెస్‌గా పనిచేస్తున్న మహిళ (46) కంపెనీ తరఫున శిక్షణ కోసం గురుగ్రామ్ వచ్చి, ఓ హోటల్‌లో బస చేశారు. ఈనెల 5న హోటల్‌లో ఉన్న ఈత కొలనులో స్విమ్మింగ్ చేస్తుండగా కింద పడి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను వెంటనే సమీపంలోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్పించారు. అత్యవసర చికిత్స నిమిత్తం ఐసీయూలోని వెంటిలేటర్‌పై ఉంచారు. ఆ మరుసటి రోజే తనను ఆసుపత్రినుంచి డిశ్చార్జ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఏప్రిల్ 6న వెంటిలేటర్‌పై ఉన్నప్పుడు తనపై ఆసుపత్రి సిబ్బంది ఒకరు లైంగిక దాడికి పాల్పడ్డారని తెలిపింది. ఈ విషయాన్ని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక భర్తకు చెప్పింది.

దీంతో ఇద్దరూ కలిసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎయిర్ హోస్టెస్ ఫిర్యాదు మేరకు ఆస్పత్రిలోని గుర్తు తెలియని సిబ్బందిగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్‌ను పోలీసులు నమోదు చేశారు. బాధితురాలి వాంగ్మూలాన్ని కోర్టులో న్యాయమూర్తి ఎదుట నమోదు చేశారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని పోలీ సులు తెలిపారు. ఆస్పత్రిలోని సిసిటివి కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# ముందస్తు ప్రణాళికతోనే ముర్షిదాబాద్ అల్లర్లు

## బిజెపిపై మమతా బెనర్జీ ధ్వజం



**కోల్‌కత్తా, ఏప్రిల్ 16:** వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్‌లో అల్లర్లు ముందస్తు ప్రణాళికతోనే జరిగాయని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. అందులో బిజెపి, బిఎస్ఎఫ్, ఇతర కేంద్ర ఏజెన్సీల హస్తం ఉందని విమర్శించారు. కోల్‌కతాలో జరిగిన ఇమామ్‌ల సమావేశంలో పాల్గొన్న బెంగాల్ సిఎం మమతా ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం తేవటంతోపాటు అక్రమ చొరబాట్లకు అనుమతి ఇవ్వటం బెంగాల్‌లో అశాంతికి కారణమైనట్లు ఉందన్నారు. వక్ఫ్ చట్టం మూలంగా ముర్షిదాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలు జరిగాయి. ఇందులో బంగ్లాదేశ్ పాత్ర ఉన్నట్లు హోం శాఖ చెబుతోంది. ఒకవేళ ఇదే నిజం అయితే, దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. సరిహద్దు బాధ్యత బిఎస్ఎఫ్ చూసుకోవాలి రాష్ట్రం కాదు. బయట నుంచి వచ్చి అల్లర్లు సృష్టించడానికి బిజెపి వాళ్లు ఎందుకు అనుమతిని ఇచ్చారు. నేను అన్ని మతాల గురించి మాట్లాడుతాను. కాళీమాత ఆలయాన్ని అభివృద్ధి చేసినప్పుడు బిజెపి వాళ్లు ఎక్కడికి వెళ్లారు. మేం దుర్గా పూజ, సరస్వతి పూజ నిర్వహించేటప్పుడు ఇక్కడ చేయనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి. అదే మన సంప్రదాయం. కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. కానీ గోడీ మీడియా మాత్రం అవేవీ పట్టించుకోకుండా బంగాల్‌కు వ్యతిరేకంగా, నా గురించి మాట్లాడుతున్నాయి. ఏమైనా చెప్పాలనుకుంటే నాకు ఎదురుగా వచ్చి మాట్లాడండి. ఫేక్ న్యూస్ పబ్లిష్ చేయకండి. మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన అల్లర్ల కారణంగా మరణించిన కుటుంబాలకు రూ. 10లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. హింస జరగటానికి బీఎస్ఎఫ్‌లోని ఓ వర్గం, కేంద్ర హోంశాఖ పరిధిలోని ఏజెన్సీల పాత్ర ఉందని దుయ్యబట్టారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయొద్దని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. అమిత్ షా సారథ్యంలోని హోంశాఖను నియంత్రించాలని కోరారు. రాజకీయ అజెండా కోసం అమిత్ షా దేశానికి హాని చేస్తున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు.

# రాజకీయ కుట్రలతోనే సోనియా, రాహుల్ పేర్లు

## ఇడి ఛార్జిషీటుపై ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే ధ్వజం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** బిజెపి సారథ్యంలోని నిరంకుశ కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే తమ పార్టీని, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటోందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మోడీ సర్కారు తన పాపాలను కప్పిపుచ్చుకోవడానికే, నేషనల్ హెరాల్డ్ కేసును తెరపైకి తెస్తోందని విమర్శించారు. వీటన్నింటికి కాంగ్రెస్ పార్టీ బెదిరే ప్రసక్తే ఉండదని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తెస్తూనే ఉంటామని ఖర్గే పేర్కొన్నారు. స్పష్టమైన విజన్ లేకుండా దేశ సమస్యలకు పరిష్కారాలను చూపించలేని పరిస్థితుల్లో మోడీ సర్కారు ఉంది. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది. అందుకే ప్రజల దృష్టిని మళ్లించే పన్నాగాలను అమలు చేస్తోంది అని ఖర్గే 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. బిజెపి సర్కారు వైఫల్యం వల్ల మన దేశ ద్రవ్యలోటు మూడేళ్ల గరిష్ఠానికి చేరింది. దిగుమతి సుంకాలు, ట్రేడ్ వార్ గురించి ఈ ప్రభుత్వంలో ఆలోచించే నాథుడే లేడు. మాటలే తప్ప చేతలు లేవు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 2024 డిసెంబరు వరకు పెట్రోలు, డీజిల్‌పై వివిధ పన్నుల ద్వారా కేంద్ర సర్కారు రూ.39 లక్షల కోట్లు వసూలు చేసింది. ఎల్‌పిజి ధరలను మరో రూ.50 పెంచారు.

కనీసం ఆర్థిక బలహీనవర్గాలకు రాయితీలు ఇవ్వడం లేదు. గ్రాడ్యుయేషన్ చేసి కూడా నిరుద్యోగులుగా మిగిలిపోతున్న వారు దేశంలో 13 శాతం మంది ఉన్నారు. నిరుద్యోగ రేటు 10.2 శాతానికి చేరుకుంది. దేశంలోని 23 ఐఐటీల్లో 22, 25 ట్రిపుల్ ఐటీల్లో 23 జాబ్ ప్లేస్‌మెంట్లలో డౌన్ అయ్యాయి. నీట్స్‌లోనూ ప్లేస్‌మెంట్స్ 11 శాతం తగ్గాయి. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఉదయం ఢిల్లీలోని అక్బర్‌రోడ్‌లో ఉన్న ఎఐసిసి కార్యాలయం వద్ద నిరసనకు దిగారు.

# ఔరంగజేబు సమాధికి రక్షణ కల్పించాలి

## మొఘల్ వారసుడు యాకూబ్ హబీబుద్దీన్ డిమాండ్

**ముంబయి, ఏప్రిల్ 16:** మహారాష్ట్రలోని శంభాజీ నగర్ జిల్లాలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ సమాధిని తొలగించాలని ఇటీవల ఆ రాష్ట్రంలో హింసాత్మక నిరసనలు చోటుచేసుకున్నాయి. నాగపూర్‌లో భీకర స్థాయిలో విధ్వంసం జరిగింది. ఈ నేపథ్యంలో మొఘల్ సామ్రాజ్య చివరి చక్రవర్తి బహదూర్ షా జాఫర్ వారసుడు యాకూబ్ హబీబుద్దిన్ ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెర్రస్‌కు లేఖ రాశారు. వక్ఫ్ ఆస్తులకు కేర్‌టేకర్‌గాఉన్న ముతావలి ప్రిన్స్ యాకూబ్ తన లేఖలో ఔరంగబేబు సమాధికి రక్షణ కల్పించాలనికోరారు. వాస్తవానికి ఆ సమాధిని జాతీయ ప్రాముఖ్యత కలిగిన కట్టడంగా ప్రకటించారని, ప్రస్తుతం పురావస్తుశాఖ ఆధీనంలో ఆ సమాధి ఉన్నట్లు చెప్పారు. అయితే 1958 నాటి ప్రాచీన కట్టడాలు, ఆర్కియాలజీ సైట్ల పరిక్షణ చట్టం ప్రకారం ఔరంగజేబు సమాధివద్ద ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని డిమాండ్ చేశారు. తవ్వడం, కూల్చడం, మార్పులు కూడా చేయకూడదన్నారు.

# సైన్‌బోర్డులకు 'ఉర్దూ' వినియోగాన్ని సమర్థించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ:** సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీషన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్.

పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాషఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపింది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లున్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది.

ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండోఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్దాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు కోర్టు వెల్లడించింది.

మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీషనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

# ప్రియుడికోసం భర్తను హత్యచేసిన యూట్యూబర్

**భివాండి, ఏప్రిల్ 14:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో ప్రియుడితో కలిసి భర్తను చంపిన ఘటన మరువకముందే హరియాణాలో మళ్లీ అలాంటి దారుణమే జరిగింది. రవీనా అనే మహిళ తన ప్రియుడుతో కలిసి భర్తను అతి కిరాతకంగా హత్య చేసింది. ఈ కేసులో నిందితులిద్దర్ని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, భివానీకి చెందిన ప్రవీణ్, రేవాడిలోని జూడి గ్రామస్థురాలైన రవీనాకు కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఆరేళ్ల కుమారుడు ముకుల్ ఉన్నాడు. రవీనా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండేది. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 34 వేలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. అందులో వీడియోలు పోస్టు చేస్తుండేది. యూట్యూబ్‌లోనూ షార్ట్స్ అప్లోడ్ చేసేది. రవీనాకు ఇన్‌స్టా అంటే చాలా ఇష్టం. అందులో వీడియోలు చేసేందుకు కుటుంబ సభ్యులు నిరాకరించినప్పటికీ, ఆమె తగ్గేది కాదు. ఇదే విషయంపై పలుమార్లు భర్తతో గొడవ పడేది. సోషల్ మీడియాపై ఇష్టంతో ఉన్న రవీనాకు హిసార్‌లోని ప్రేమ్ నగర్ నివాసి అయిన యూట్యూబర్ సురేశ్ ఏడాదిన్నర క్రితం పరిచయం అయ్యాడు. ఆ తర్వాత వీరిద్దరూ కలిసి షార్ట్ వీడియోస్ చేసేవారు. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది.

రవీనా భర్తకు వీరి ప్రవర్తనపై అనుమానం కలిగింది. ఈ క్రమంలోనే మార్చి 25న సురేశ్, రవీనాను కలిసిఉండటంచూశాడు ప్రవీణ్. దీంతో రవీనాతో ప్రవీణ్ గొడవకు దిగాడు. వెంటనే తన ప్రియుడు సురేశ్‌తో కలిసి మంచం కింద ఉన్న దుప్పటితో ప్రవీణ్ గొంతును నులిమేసింది రవీనా. ప్రవీణ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అదే రోజు సాయంత్రం కుటుంబ సభ్యులు ప్రవీణ్ గురించి అడిగినప్పుడు ఆమె ఏమీ తెలియదన్నట్లు నటించింది. ఆరోజు రాత్రి అందరూ నిద్రలోకి జారుకున్న తర్వాత అర్ధరాత్రి 2:30 గంటలకు భర్త మృతదేహాన్ని ప్రియుడితో కలిసి బైక్ పై తీసుకెళ్లి 6కి.మీ దూరంలో ఉన్న దిన్నోడ్ కాలువ వద్ద పడేసింది.

**కుళ్లిన స్థితిలో మృతదేహం లభ్యం**

మార్చి 28న పోలీసులు దిన్నోడ్ రోడ్డులోని కాలువ వద్ద కుళ్లిన స్థితిలో ప్రవీణ్ మృతదేహాన్ని కనుగొన్నారు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు. ప్రవీణ్ ఇంటి సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. హెల్మెట్ ధరించిన అనుమానితుడికి చెందిన బైక్ ప్రవీణ్ ఇంటి సమీపంలో కనిపించింది.

రవీనా కూడా బైక్ వెనుక కూర్చుని ముఖం మీద గుడ్డ కప్పుకుని ఉంది. ప్రవీణ్ మృతదేహం మధ్యలో ఉంది. అర్ధరాత్రి హెల్మెట్ ధరించి ఉన్న వ్యక్తి ప్రవీణ్ ఇంటికి తిరిగొచ్చాడు. అతడి బైక్‌పై ఓమహిళ మాత్రమే ఉంది. మధ్యలో ఎవరూ లేరు.

ఈ నేపథ్యంలో రవీనా, ఆమె లవర్ సురేశ్‌ను తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయటపడింది. తామిద్దరే ప్రవీణ్‌ను హత్య చేశామని పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు ఇద్దర్ని జైలుకు పంపారు.

# చందన యాత్ర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

## ఏర్పాట్లు పరిశీలించిన బృందం

- ప్రోటోకాల్ దర్శనములు ఉదయం 3 గంటల నుండి 6 గంటల వరకు మాత్రమే
- చందనోత్సవంలో సాధారణ భక్తుల దర్శనాలకే తొలి ప్రాధాన్యం
- ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం సన్నద్ధత,
- ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ సాధనలో చందనోత్సవ వేడుక కీలకఘట్టం కానుంది
- ఏర్పాట్లపై సహచర మంత్రులతో కలిసి సమీక్షించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- పలు సూచనలు చేసిన ధర్మకర్త అశోక్ గజపతిరాజు, మంత్రులు అనిత, సత్యప్రసాద్, స్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు





**30వ తేదీ తెల్లవారు ఝామ 3.00 గంటల నుంచే దర్శనాలు**

చందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 3.00 గంటల నుంచే దర్శనాలు ప్రారంభమవుతాయని దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి ప్రకటించారు. 1.00 గంటకు సుప్రభాత సేవతో పూజా క్రతువులు మొదలవుతాయని, 3.00 గంటలకు ఆలయ వ్యవస్థాప ధర్మకర్త తొలి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. 3.30 నుంచి 4.00 గంటల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పట్టువస్త్రాలు సమర్పిస్తారని, అనంతరం తితిదే వారు పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. 4.15 నుంచి 4.30 గంటల లోపు మొదటి స్లాట్ వీఐపీ దర్శనాలు మొదలవుతాయని వివరించారు. 4.00 గంటల నుంచి రూ.1,000 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. వీఐపీ టిక్కెట్లు 2500 వరకు మాత్రమే ఇస్తున్నామని, ప్రొటోకాల్ దర్శనాల్లో భాగంగా ఒక పాస్ పై సంబంధిత కుటుంబ సభ్యులను ఆరుగురి వరకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. రూ.1500 టిక్కెట్ కొనుగోలు చేసిన భక్తులు భోగమండపం నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. అంతరాలయ దర్శనాలు ఉండబోవని స్పష్టం చేశారు. సంప్రదాయం ప్రకారం 29వ తేదీ సాయంత్రం 6.00 గంటలకు సాధారణ దర్శనాలు నిలిపివేస్తామని, చందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 1.00 గంట నుంచి ఇతర ప్రక్రియలు, దర్శనాలు మొదలవుతాయని మంత్రి వివరించారు. 30వ తేదీ ఉదయం 3.00 నుంచి రాత్రి 7.00 గంటల వరకు దర్శనాలు ఉంటాయని, 7.00 గంటల సమయం కంటే ముందుగా క్యూలైన్లలో ఉన్నవారికి ఎంత టైమ్ అయినా దర్శనాలు చేయిస్తామని తెలిపారు. ఫ్రీ లైన్ లో సుమారు 28,000 మంది ఉండడానికి అణువుగా క్యూ లైన్ ఏర్పాటు చేశామని, క్యూ లైన్ లో ఉన్న భక్తులు నాలుగు గంటల్లో దర్శనం కల్పిస్తామని తెలియజేశారు. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు.

**భక్తులకు ఉచిత అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం**

చందనోత్సవం రోజు దర్శనాలకు వచ్చే భక్తులకు ఉచిత అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు ఏర్పాట్లు చేయాలని, చిన్న పిల్లలకు పాలు సమకూర్చాలని సూచించినట్లు చెప్పారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో సంతృప్తికర స్థాయిలో దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దేవాదాయ, రెవెన్యూ, హోం శాఖ అధికారులు శ్రద్ధ వహించి వేడుకలను విజయవంతం చేసేందుకు కంకణం కట్టుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చందనోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించేందుకు ప్రతిష్టాత్మకంగా భావించిందని, ఆ మేరకు చర్యలు తీసుకుందని, అందులో భాగంగానే మంత్రుల బృందాన్ని పంపించిందని గుర్తు చేశారు. అనుభవం కలిగిన అధికారులను నియమిస్తామని చెప్పారు. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ సాధనలో చందనోత్సవం కీలకఘట్టం కానుందని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని, హైందవ ధర్మాన్ని కాపాడుతూ దేవాలయాల పరిధిలో జరిగే అన్ని వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

**పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి రావొచ్చు..!**

రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి సతీసమేతంగా విచ్చేయనున్నారని దేవాదాయ శాఖ మంత్రి చెప్పారు. అధికారిక సమాచారం అందిన తర్వాత అందరికీ తెలియపరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చందనోత్సవానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ఇలాంటి ఘటనలే ఉదాహరణగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు.

**పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నాం : జిల్లా కలెక్టర్**

సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ చందనోవ్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. నాలుగు రకాల క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడికక్కడ హోల్డింగ్ పాయింట్లు పెడుతున్నామని, ఎండ వేడిమి తగలకుండా షామియానాలు వేస్తున్నామని, రోడ్డుపై వైట్ పెయింట్ వేయిస్తున్నామని చెప్పారు. టిక్కెట్ల విషయంలో గందరగోళం లేకుండా బార్ కోడ్, హోలో గ్రామ్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాధారణ భక్తులను తరలించేందుకు 45 ఆర్టీసీ బస్సులను, మరొక 40 మినీ బస్సులు, ఇన్నోవా కార్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అనుకోని రీతిలో వాహనాలు నిలిచిపోయినట్లయితే వాటిని తరలించేందుకు 5 క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అవసరమైనన్ని పార్కింగ్ ప్రదేశాలను గుర్తించామని, అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 382 టాయిలెట్లను, 326 తాగునీటి పాయింట్లను, 14 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని, వివిధ చోట్ల 10 అంబులెన్సులను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. 320 సీసీ కెమెరాలను అమర్చామని, 70 సేవా సంఘాల ద్వారా భక్తులకు సేవలందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేశ్ బాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్ చంద్, కమిషనర్ చంద్రమోహన్, పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, సింహాచలం ఆలయ ఈవో సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొని విలువైన సూచనలు చేశారు.

# పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

## ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్



**విశాఖపట్నం, ఏప్రిల్ 16, ప్రభాత వార్త :**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి నిజ రూప దర్శనాన్ని ప్రతిష్టాత్మంగా నిర్వహించాలని ఎటువంటి అవాంతర సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ తెలిపారు. అదేవిధంగా ఫ్రీ లైన్లో దర్శించుకునే భక్తులకు తొందరగా దర్శనం ఇచ్చేందుకు చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని చెప్పారు. చందనోత్సవం పూర్తి అయ్యేవరకు తాను పర్యవేక్షిస్తుంటానని ఆయన తెలిపారు. అనంతరం చందనోత్సవం కు

# ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో అధికారులు పనిచేయాలి



(7వ పేజీ నుంచి తరువాయి)

మౌనం పాటించారు. అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీలలో మరియు ఇతర ప్రమాదాలలో ప్రమాదవశాత్తు మరణించిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఒకే రకమైన ఎక్స్ గ్రేషియాను అందించేలా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. అందుకు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం తీర్మానించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో అరకు పార్లమెంటు సభ్యులు గుమ్మా తనుజారాణి, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏ ఎస్ ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్ బాబు, రేగం మత్స్యలింగం, కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి. వి. జి. కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు చెక్కులు



(7వ పేజీ నుంచి తరువాయి)

రూ.15 లక్షల చొప్పున చెక్కులను మంత్రి అనిత అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ఈ ఘటన అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సీఎం, డిప్యూటీ సీఎం స్పందించి, అధికారులను, ప్రజాప్రతినిధులను తక్షణమే సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారని ఆమె తెలిపారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం అందించామని అన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మృతుల కుటుంబాల సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందన్నారు. మహేష్, బాలసాయి అనే పిల్లల విద్యా భవిష్యత్తును కూడా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. క్షతగాత్రులకు కూడా చెక్కులు అందజేస్తామని మంత్రి అనిత పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

**విశాఖపట్టణం, ఏప్రిల్ 16, ప్రభాత వార్త :**

రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికై ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, భవిష్యత్తులో ఇటువంటి భూ వివాదాలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. విశాఖపట్టణం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీ సర్వే పై గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని, ఆ గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. గ్రామ సభలలో వచ్చిన వినతులు, రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ లో వచ్చే దరఖాస్తులలో అధికంగా ఆర్ఓఆర్, రీ సర్వే, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, 22 ఏ నుండి తొలగింపులు, ఇండ్ల స్థలాల మంజూరుకై దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రీఓపెన్ కాకుండా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్. మంత్రికి వివరించారు. అదేవిధంగా రెవెన్యూ శాఖ మంత్రికి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని మంత్రికి వివరించారు. విశాఖ లో 22ఏ లో ఇల్లు ఎక్కువగా ఉన్నాయని వినతులు వస్తున్నాయని, ప్రత్యేకంగా వీటిపై దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు శ్రీలేఖ, సంగీత్ మహదూర్, మండల రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చందనోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించిన సీపీ శంఖబ్రత

**విశాఖపట్నం, ఏప్రిల్ 16, ప్రభాత వార్త :**

ఈ నెల 30 న జరుగబోవు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి చందనోత్సవ ఏర్పాట్లను నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆలయ ఉన్నతాధికారులుతో కలిసి స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగముగా గోశాల జంక్షన్ వద్ద నుండి ఏర్పాటు చేసిన పార్కింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సింహాచల దేవస్థానం కొండ దిగువ నుండి కొండ పైకి దేవస్థానం ఘాట్ రోడ్డులో ప్రయాణం చేసి, ప్రయాణం మధ్యలో రద్దీ ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను, మలుపులు వద్ద ఆగి, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆయా ప్రాంతాలలో తీసుకున్న జాగ్రత్తలు, ఏర్పాటు చేసిన బందోబస్తు వివరాలను పరిశీలించి తగు మార్పులు సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీలను నివారిస్తూ, ప్రోటోకాల్ వాహనాల రాకపోకలతో పాటుగా సామాన్య భక్తులు సైతం యెటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ మరియు ఎల్. %ఉ% ఓ. విభాగాలు ఇతర శాఖలతో పూర్తి సమన్వయంతో విధులు నిర్వర్తించాలని తెలియజేశారు. భక్తులకు దర్శన సమయాలు, ఉచిత మరియు కొనుగోలు చేసిన టిక్కెట్ల దర్శనం, బస్సు సౌకర్యాలు, పార్కింగ్ ప్రాంతాలు, క్యూ లైన్ల ను ఏర్పాటు చేసిన విధానం, ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన స్టాప్ బోర్డు లను పరిశీలించిన సీపీ మరిన్ని సూచనలు చేశారు. అందులో ముఖ్యముగా లైటింగ్ ఏర్పాట్లు పూర్తిగా ఉండాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని, పార్కింగ్ ప్రాంతాలను ఇతర ముఖ్య ప్రాంతాలను క్షుణ్ణంగా తెలిపే విధముగా సైన్ బోర్డులను ఏర్పాటు చేయమని,పార్కింగ్ ప్రాంతాలలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు విశాలంగా ఉండాలని, భక్తులు కొండపై నడిచేటప్పుడు బస్సులతో ఇబ్బంది లేకుండా ప్రత్యేక బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్, లా %ఉ% ఆర్డర్, క్రైం సిబ్బందిని ఏయే ప్రాంతాలలో, ఏయే సంఖ్యలో ప్రణాళికా పరముగా ఏర్పాటు చేశారో మరో మారు పరిశీలించారు. వేసవిని దృష్టి లో ఉంచుకొని పిల్లలను, మహిళలు, వృద్ధులు ఉండే ఉచిత లైన్, ఇతర క్యూ లైన్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అధికారులు మరియు సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, నగర పోలీసు ఉన్నతాధికారులు, ట్రాఫిక్ అధికారులు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ కార్పోరేటర్లకు విప్ జారీ

## మాజీ మంత్రి గుడివాడ అమర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 16, ప్రభాత వార్త :**

జీవీఎంసీలో బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానాన్ని కూటమి నేతలు ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో తమ కార్పోరేటర్ల కు విప్ జారీ చేస్తున్నామని మాజీమంత్రి గుడివాడ అమర్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి దించే ప్రయత్నం చేయడం దారుణమని అన్నారు. వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లపై గత నెల రోజుల నుంచి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే ప్రలోభాలకు గురి చేస్తున్నారని, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లకు విప్ జారీచేస్తున్నామని తెలిపారు. 19 తేదీన జరిగే అవిశ్వాస తీర్మాణంలో పాల్గొనకూడదని తమ కార్పోరేటర్లకు విప్ జారీ చేస్తామన్నారు. అవిశ్వాస తీర్మానం వీగిపోయే%శీ%దుకు సరిపడ బలం మాకు ఉందని, వైస్రాయ్ హోటల్ రాజకీయాలకు చంద్రబాబు స్వస్తి పలకాలని అన్నారు. మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ మహిళల మీద గౌరవంతో వైఎస్ జగన్ మేయర్ గా నాకు అవకాశం కల్పించారని అన్నారు. బీసీ జనరల్ అయిన సరే యాదవ మహిళకు మేయర్ గా అవకాశం ఇచ్చి యాదవులకు వైయస్ జగన్ పెద్దపీట వేశారన్నారు. యాదవుల కోరిక మేరకు భవన నిర్మాణం కోసం 50 సెంట్లు స్థలాన్ని కేటాయించారని, కీలకమైన పదవులు యాదవులకు కట్టబెట్టారని గుర్తు చేశారు. కుట్ర కుతంత్రాలతో యాదవ వర్గానికి చెందిన మహిళను పదవి నుంచి దించేయాలని చూడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. యాదవుల కన్నీరు మంచిది కాదంటూ గతంలో ఎమ్మెల్యే వంశీ చెప్పారని, ఇప్పుడు యాదవుల కన్నీరు వంశీకి కనిపించలేదా అని ప్రశ్నించారు. సోదర సమానులైన పల్లా శ్రీనివాస్, వంశీ అవిశ్వాసాన్ని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మేయర్ పై అవిశ్వాసం వీగిపోతుందని జోక్యం చెప్పారు. అవిశ్వాసం వీగిపోయేందుకు కావలసినంత బలం తమకు ఉందని అన్నారు. వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు 58 మందికి విప్ జారీచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మ్యూజిక్ డైరెక్టర్ దేవీశ్రీకి పోలీసుల ఝలక్

**విశాఖపట్నం, ఏప్రిల్ 16, ప్రభాత వార్త :**

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ కు విశాఖ సిటీ కమిషనర్ ఝలక్ ఇచ్చారు. విశాఖపట్నంలో ఏప్రిల్ 19న విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ లో జరగాల్సిన దేవిశ్రీ ప్రసాద్ మ్యూజికల్ కాన్సర్ట్ కు పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి భద్రతా కారణాలతో అనుమతి నిరాకరించారు. ఇప్పటికే ఆన్లైన్లో టికెట్లు భారీగా అమ్ముడయ్యాయి. అయితే, విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ లో గల వాటర్ వరల్డ్ లో ఇటీవల ఓ బాలుడు మృతి చెందిన ఘటన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో నిర్వాహకుల్లో ఆందోళన మొదలైంది.

# ఆంధ్రప్రదేశ్ ఐటిరంగంలో గేమ్ ఛేంజర్ " టిసిఎస్ "

మంత్రి లోకేష్ గతఏడాది అక్టోబర్ లో ముంబయ్ లోని టిసిఎస్ హౌస్ ను సందర్శించి తమ రాష్ట్రంలో డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కు విజ్ఞప్తిచేశారు. ఆ తర్వాత టిసిఎస్ ప్రతినిధులతో నిరంతర చర్చలు సాగించి చివరకు విజయం సాధించారు. విశాఖలో టిసిఎస్ డెవలప్ మెంట్ సెంటర్ కోసం ఆ సంస్థ రూ.1370 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిద్వారా యువతకు 12వేల ఐటి ఉద్యోగాలు లభించనున్నాయి. ఐటి ఇన్వెస్టిమెంట్స్ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ గా దృష్టి సారించదనడానికి ఇదొక ఉదాహరణ. విశాఖ నగరాన్ని ఐటి హబ్ గా మార్చడానికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిలో టిసిఎస్ గేమ్ ఛేంజర్ కాబోతోంది. ఆంధ్రప్రదేశ్ ఐటీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. విశాఖలో డాటా సెంటర్ల ఏర్పాటుకు ప్రముఖ సంస్థలు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ప్రభుత్వ నిర్వాకంతో ఐటి హిల్స్ నుంచి పారిపోయిన కంపెనీలన్నీ ఒక్కొక్కటిగా రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయి. రాష్ట్ర ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చుతున్నాయి. ఫలితంగా గత 10నెలల్లో 8లక్షల కోట్ల పెట్టుబడులు, 5లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ పారిశ్రామిక సంస్థలు ముందుకొచ్చాయి. బడా సంస్థలను ఆకర్షించేందుకు వివిధరకాల ప్రోత్సాహకాలు ఇవ్వడం ప్రభుత్వాల వ్యూహంలో భాగం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గతంలో గుజరాత్ సిఎంగా పనిచేసే సమయంలో టాటా మోటార్స్‌ను గుజరాత్‌లోని సనంద్‌కు తీసుకెళ్లేందుకు 99 పైసలకు భూమిని కేటాయించారు. ఇది గుజరాత్‌లోని ఆటో పరిశ్రమకు ఒక మైలురాయిగా నిలచింది. అదేతరహాలో ఎపిలో టిసిఎస్ కు భూములు కేటాయించి ఐటి పరిశ్రమకు జవసత్వాలు నింపేందుకు కృషి జరుగుతోంది. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన ఐటిరంగానికి జవసత్వాలు నింపే దిశగా మంత్రి లోకేష్ చర్యలు చేపట్టారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన ఐటి, ఎలక్ట్రానిక్స్ పాలసీలను ప్రకటించారు. దేశంలో మరే రాష్ట్రంలోని లేనివిధంగా అత్యుత్తమ ప్రోత్సాహకాలతో 2024-29 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ తయారీ విధానం, ఆంధ్రప్రదేశ్ సెమీకండక్టర్ %ఉ% డిస్ప్లే ఫ్యాబ్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ %ఉ% గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీలను ప్రకటించారు. అక్టోబర్ 25 నుంచి వారంరోజుల పాటు అమెరికాలో పర్యటించారు. సిలికాన్ వ్యాలీ, సీటెల్, న్యూయార్క్‌తో సహా ప్రధాన %ఖా% నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఎపిలో పెట్టుబడి అవకాశాలపై ప్రపంచస్థాయి టెక్నాలజీ సంస్థల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చలు జరిపారు.టెస్లా, గూగుల్, యాపిల్, అడోబ్, మైక్రోసాఫ్ట్, ఫాల్కాన్ ఎక్స్, సేల్స్ ఫోర్స్, జడ్ స్కాలర్ వంటి 100 ప్రముఖ కంపెనీల ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు గల అనుకూలతలను వివరించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5ఏళ్లలో 5లక్షలు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 17 ఏప్రిల్ 2025







## ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

6 లో



## బాధిత కుటుంబాలకు చెక్కులు

### అందజేసిన హోంమంత్రి అనిత

**అనకాపల్లి, ఏప్రిల్ 16, ప్రభాత వార్త :**
కోటఉరట్ల మండలంలోని కైలాసపట్నం గ్రామంలో జరిగిన దురదృష్టకర ప్రమాదంలో మృతులైన వారి కుటుంబాలను హెూం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు.మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ధైర్యానిచ్చారు. ఈ సందర్భంగా ఆమె బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయం అందజేశారు. కైలాసపట్నం గ్రామానికి చెందిన పురంపాప, జీ.గోవిందు, జీ.వేణుబాబు, చౌడివాడ గ్రామానికి చెందిన యస్.బాబురావు,
రాజుపేట గ్రామానికి చెందిన దాడి రామలక్ష్మి కుటుంబ సభ్యులకు

తరువాయి 6లో..

## ఆంధ్రప్రదేశ్ ఐటి రంగంలో గేమ్ ఛేంజర్ టిసిఎస్



మంత్రి నారా లోకేష్ కృషితో ఐటి హబ్ గా విశాఖ

5 ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనలో మైలురాయి

**విశాఖపట్నం, ఏప్రిల్ 16, ప్రభాత వార్త**
ప్రఖ్యాత ఐటి దిగ్గజం టిసిఎస్ కు విశాఖలో 21.16 ఎకరాలను 99పైసలకు కేటాయిస్తూ రాష్ట్రప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి.

- తరువాయి 6లో..







## చందన యాత్ర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

- ఏర్పాట్లు పరిశీలించిన బృందం
- ప్రోటోకాల్ దర్శనములు ఉదయం 3 గంటల నుండి 6 గంటల వరకు మాత్రమే
- చందనోత్సవంలో సాధారణ భక్తుల దర్శనాలకే తొలి ప్రాధాన్యం
- ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం సన్నద్ధత,
- ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ సాధనలో చందనోత్సవ వేడుక కీలకఘట్టం కానుంది
- ఏర్పాట్లపై సహచర మంత్రులతో కలిసి సమీక్షించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- పలు సూచనలు చేసిన ధర్మకర్త అశోక్ గజపతిరాజు, మంత్రులు అనిత, సత్యప్రసాద్, స్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు

**సింహాచలం ప్రభాతవార్త ఏప్రిల్ 16 ...**
ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఏప్రిల్ 30వ తేదీన జరిగే చందనోత్సవ ఏర్పాట్లను మిత్రుల కమిటీ పరిశీలించింది. చందనోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకుని నలుగురు మంత్రులతో కమిటీ వేసింది. జిల్లా యంత్రాంగాన్ని స్థానిక శాసనసభ్యులను సమన్వయం చేసుకుంటూ దేవాదాయశాఖ ఉత్సాహాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సూచనలు, సలహాలు కోసం కమిటీ బుధవారం సింహాచలం వచ్చింది. ముందుగా దేవాలయానికి చేరుకున్న బృందానికి స్వాగతం పలికి స్వామివారి స్వామివారి దర్శనాన్ని కలుగజేశారు. అనంతరం మంత్రుల బృందం క్యూలైన్లు, ఆలయంలో ప్రవేశించే మార్గాన్ని పరిశీలించారు వేడుకలో సాధారణ భక్తుల దర్శనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తామని, దానికి తగ్గట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపడుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చిన్నపాటి తప్పిదం కూడా జరగకుండా సమష్టి కృషి చేసి వేడుకను విజయవంతం చేసేందుకు సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. సింహాచలం పాతగోశాల వద్ద నూతనంగా నిర్మించిన దేవాదాయ కల్యాణ మండపం సముదాయంలో బుధవారం చందనోత్సవ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో సహచర మంత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం సంబంధిత వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

తరువాయి 6లో..

### ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో

## అధికారులు పనిచేయాలి

### జెడ్పీ ఛైర్పర్సన్ జె.సుభద్ర




**విశాఖపట్నం, ఏప్రిల్ 16 :ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేయాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, పంచాయతీరాజ్ పనులు, రూరల్ వాటర్ సప్లై, ఇరిగేషన్, రోడ్లు మరియు భవనాల శాఖ, తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సంధర్భముగా జెడ్పీ ఛైర్పర్సన్ జల్లేపల్లి సుభద్ర మాట్లాడుతూ జిల్లా పరిషత్ కు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై సూచనలు సలహాలు, సభ్యుల నుండి కోరారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగిన అనంతరం చేపడుతున్న తక్షణ సహాయ కార్యక్రమాల కంటే ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చేపడుతున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ముందుగా అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటనలో మృతి చెందిన ఎనిమిది మంది కార్మికుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో

తరువాయి 6లో..



### మ్యూజిక్ డైరెక్టర్ దేవీశ్రీకి పోలీసుల ఝలక్

6 లో



### చందనోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించిన సీపీ శంఖబ్రత

6 లో..

### వైసీపీ కార్పోరేటర్లకు విప్ జారీ

మాజీ మంత్రి గుడివాడ అమర్



తరువాయి 6లో..

# 50వ వార్డులో పర్యటించిన జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్



మాధవధార :ఏప్రిల్ 16 ప్రభాతవార్త

జీవీఎంసీ 50 వార్డులో జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ నరేష్ కుమార్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో గల సాయిరాం నగర్,సత్య నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీలు, కాలువలను ఆయన పరిశీలించారు. ఎప్పటికప్పుడు శుభ్రత పనులు చేపట్టాలని,డ్రైనేజీలో చెత్త పేరుకుపోకుండా ప్రతిరోజు పారిశుధ్య పనులు చేయాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జోన్ -5 ఏ ఎం హెచ్ ఓ సునీల్ కుమార్, 50వ వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్,సానిటరీ సెక్రటరీ, ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్, సానిటరీ సూపెర్వైస్ చిరంజీవి, గణేష్ ఉన్నారు.

## కెజీహెచ్ ఆవరణలో ఆధార్ కేంద్రం ఏర్పాటుకు సిఫారసులు

### -ఏపీ ఎస్సీపిసి ఆర్ సభ్యులు సీతారాం



జగదాంబ ఏప్రిల్ 16 ప్రభాతవార్త

కెజిహెచ్ జన్మదిన ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్న కేంద్రం ఆవరణలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసేలా విశాఖ జిల్లా ఉన్నతాధికారులకు వివిధ సిఫారసులు చేయనున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం చెప్పారు. ప్రసూతి వార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన జనన ధ్రువీకరణ పత్రాల జారీ కేంద్రాన్ని బుధవారం ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ వి.రవి, ఆంధ్రా మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె.వి.ఎస్.ఎం.సంధ్యా దేవి,ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.వి.రమణ,ఆసుపత్రి సి.ఎస్.ఆర్.ఎం.ఓ.జి.మెహర్ కుమార్ తదితరులతో కలసి సందర్శించారు. అనంతరం సూపరింటెండెంట్ ఛాంబర్ లో వీరితో సీతారాం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులకు,పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తుల స్వీకరణ,తప్పొప్పులు సరిచేయు కేంద్రం,ధ్రువీకరణ పత్రాలను 24 గంటల్లోగా అందజేయాలన్న లక్ష్యాన్ని చేరువ కావడం ఉత్తరాంధ్ర బాలల విజయమని సీతారాం అన్నారు. బయట రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా ఎప్పటికపుడు ప్రణాళికయుత చర్యలు అవసరమని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్టాటిస్టికల్ అధికారి దయానిధి రావు,అసిస్టెంట్ స్టాటస్టికల్ ఆఫీసర్ శంకర్రావు,నోడల్ ఆఫీసర్ శ్రీకళ, చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్లు ఎం.వి.రమణ కుమారి,శ్రీలత,ప్రొటెక్షన్ ఆఫీసర్ బి.మమత తదితరులు పాల్గొన్నారు.

## మేనెల 5 నుండి 9 వరకు అనంతపద్మనాభస్వామి

## ఆలయ శిఖర పునఃప్రతిష్ఠ మహోత్సవాలు.





పద్మనాభం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :

పద్మనాభం గ్రామంలో అత్యంత ఎత్తైన శిఖరంపై స్వయంభువుగా వెలసిన అనంతపద్మనాభస్వామి ఆలయ శిఖర పునఃప్రతిష్ఠ మహోత్సవాలు మేనెల 5 నుండి 9 వరకు జరగనున్నట్లు ఆలయ ఈ ఓ నానాజీబాబు అన్నారు. ఈ మహోత్సవాలు నిర్వాహణపై బుధవారం కుంతీమాధవస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఉత్సవాలను విజయవంతం కావడానికి నాయకులు, భక్తులు విరాళాల రూపంలో సహకరించాలని ఆయన కోరారు.ఈ ఉత్సవాలు కొండపైనే జరుగుతాయని ఆయన అన్నారు. వీటిపై గ్రామాలలో ప్రచారం కూడా చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ రామస్వామినాయుడు, నాయకులు నగేష, రమణ, నారాయణరావు, పైడినాయుడు, సన్యాసినాయుడు,సన్నిబాబు, లీలావతి, రూపాకుల రవికుమార్,పైడిరాజు, అన్నమయ్య, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పాండ్రంగి జెట్లమ్మతల్లి సిరిమాను చెట్టు ఉత్సవం.



పద్మనాభం, ఏప్రిల్16, ప్రభాతవార్త:

మండలంలో పాండ్రంగి గ్రామంలో వచ్చేనెల 13 న జరగనున్న జెట్లమ్మతల్లి పండగకి సంబందించి బుదవారం సిరిమానుచెట్టు కొట్టు ఉత్సవంను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో జరిపారు. అయితే పూజారి కాలలో అమ్మవారు చెప్పిన ప్రకారం అనంతవరం, గందవరం గ్రామాల మద్య తాళ్లచెరువు కళ్లాలలో రౌతు సింహాచలం, జగదీష్ కి చెందిన చింతచెట్టును ఎంపిక చేసారు.దీంతో ఈ చెట్టువద్దకు గ్రామ నాయకులు, ప్రజలు ఉదయం ఆరుగంటలకే చేరుకొని ముందుగా ఆలయ చైర్మన్ పవనకుమార్,పూజారి,నాయకులు పసుపు,కుంకమలతో పూజలు చేసారు. అనంతరం చెట్టును కొట్టి పూర్వ సాంప్రదాయ ప్రకారం అక్కడ నుండి ఎడ్లబండ్లుపై బోనిగ్రామం మీదుగా పాండ్రంగి గ్రామానికి పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సాయంత్రానికి తరలించారు. ఈ సిరిమాను చెట్టుకి ప్రజలు అడుగడుగున పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామరాజు, రవిబాబు, పొట్టిరాజు, అప్పలరమణ, మహేష్, అముజూరి,గందవరం సర్పంచ్ మురళీరాజు, ఎంపిటీసీ రమణరాజు భక్తులు పాల్గొన్నారు.

## 23న ఎస్. జానకి పాటలతో

# ప్రత్యేక సినీ సంగీత విభావరి

### - పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు.



జగదాంబ ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ప్రముఖ సినీ నేపథ్య గాయని ఎస్. జానకి 87 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 23 న ఎస్ జానకి చిత్రాలతో సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్టు యాక్మి అధ్యక్షులు ప్రతాప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కోలనీలో గల ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాక్మి ప్రతాప్ మాట్లాడుతూ జయంతి చౌదరి క్రియేషన్స్, ఎమ్ వి ఆర్ ఈవెంట్స్, యాక్మి సంయుక్త ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఎస్. జానకి పాడిన చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మిలీనియం శేఖర్ ఆర్కెస్ట్రా సంగీత సహకారంతో జరగనున్న సంగీత విభావరిలో ఈటీవీ స్వరాభిషేకం సింగర్స్ మాళవిక, హితేష్ సాయి లతో పాటు పలువురు జానకి గీతాలు ఆలపిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ఫ్లూట్ మాస్ట్రో తాళ్లూరి నాగరాజు, మణి నాగరాజు దంపతులను ఘనంగా సన్మానిస్తున్నామన్నారు. ముఖ్య అతిధిగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, విశిష్ట అతిధిగా ఆదాయ పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ పి. శేషగిరిరావులు హాజరవు తారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్రాంత న్యాయమూర్తి, డి. ధర్మారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త, వి. పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు.

## దళితులకు ఇచ్చిన హామీని

## చంద్రబాబు నిలబెట్టుకున్నారు : టీడీపీ నేతలు



విశాఖపట్నం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు దళితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణలో గ్రూప్ 1 లో 12 ఉప కులాలు, గ్రూప్ 2 లో 18 ఉపకులాలు, గ్రూప్ 3 లో 29 ఉపకులాలు ఉన్నాయి అని తెలిపారు.అందరికి సమన్యాయం జరగాలని ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణ చేశారు.ప్రతి ఒక్క మనిషికి విద్య చాలా అవసరం విద్య ఉంటే దేన్నైనా సాధించవచ్చును అని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పి జయరాజ్ జాన్, విశాఖ పార్లమెంట్ కార్యదర్శి బంగారు రవి శంకర్, అశోక్ పాల్గొన్నారు,

# దెబోర కుమారి కి ఏయూ డాక్టరేట్



విశాఖపట్నం, ఏప్రిల్ 16, ప్రభాత వార్త:-

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్ఈ కళాశాల విద్యా విభాగ పరిశోధక విద్యార్థిని ఇసుకపాటి దెబోర కుమారి కి ఏయూ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు వర్సిటీ వీసీ ఆచార్య జి. పి. రాజశేఖర్ చేతుల మీదుగా ఆమె పీహెచ్ డీ పట్టా పొందారు. "ఇంగ్లీష్ యాజ్ ఏ మీడియం ఆఫ్ ఇన్ స్ట్రక్షన్ ఇన్ అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఇన్ ది డిస్ట్రిక్ట్ ఆఫ్ విశాఖపట్నం- ఎ స్టడీ" అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను దెబోర కుమారి పీహెచ్ డీ పొందారు. ఏయూ ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య డి. నగరాజకుమారి పర్యవేక్షణలో ఆమె పరిశోధనలు కొనసాగాయి. ఈ సందర్భంగా దెబోర కుమారి ను విద్యా విభాగ ఆచార్యులు పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుని చిన్న చూపు చూస్తున్న recs ఈ ఈ రామకృష్ణ.

అగనంపూడి ప్రభాతవార్త

రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుని చిన్నచూపు చూస్తున్న recs ఈఈ రామకృష్ణ. వివరాల్లోకెళ్తే ఆర్ఈఎస్ పరిధిలో ఉన్న అగనంపూడి, దువ్వాడ మంగళ పాలెం, అనేక రెవిన్యూ ఇవ్వడంలో అగనంపూడి సెక్షన్ కార్యాలయంలో లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారు. రాజకీయ నాయకులకి విలువలు లేకుండా పేపర్ పిచ్చుతో తన అనుకున్న విలువలుకి కట్టుబడి ప్రజల చేత ఎన్నుకొనబడిన ఎమ్మెల్యేని విలువ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి ప్రభుత్వం చేత విలువ లేని సంఘం చేత విలువలేని ప్రకటనలు ఇచ్చి స్థానిక ఎమ్మెల్యే అయినా, రాష్ట్ర అధ్యక్షుడు అయిన గాజువాక ఎమ్మెల్యే అయిన పల్లా శ్రీనివాసు కించపరుస్తూ ఉన్నతమైన పదవులు ఉండి కూడా ఆయన విలువ కింత పరుస్తూ ప్రకటన ఇవ్వడం చట్ట పరమైన విరుద్ధం.. ఇలాంటి ప్రభుత్వ ఉద్యోగిని విధులు నుండి తొలగించాలని ప్రజలు ప్రజా సంఘాలు కోరుచున్నాయి. లేదంటే టిడిపి కార్యకర్తలు ప్రజలు ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఉన్నత ఉద్యోగులు ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోకపోతే ప్రజాస్వామ్యానికి, ప్రజా ప్రతినిధులకు విలువ లేకుండా పోతుందని ప్రజల్లో చెన్నై చూపు కలుగుతుందని, రాజకీయ విశ్లేషకులు, ప్రజల వాపోతున్నారని ఆవేదన వ్యక్తులు చేస్తున్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారు లు, స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఫిర్యాదు చేయడం వెనకడం అని ప్రజా సంఘాలు ప్రజలు, బహిరంగంగానే నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకపోతే కోటమి ప్రభుత్వంపై అనేక ఆరోపణ వినిపిస్తాయని ప్రజలు బహిరంగని విమర్శలు ఇప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రభుత్వ ఉద్యోగులపై చర్య తీసుకోపోతే కూటమి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పోతుంది. ఉన్నత అధికారులు ఏం చర్య తీసుకుంటారు వేచి చూద్దాం. ప్రభుత్వ విలువ పెంచుతారా, ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేస్తారా ఉన్నత అధికారుల చర్య పై ఉంటది.

## మద్యం మత్తులో కన్నకూతురిపై

## ఓ కశాయి తండ్రి అత్యాచారం

భీమునిపట్నం, ఏప్రిల్ 16 ప్రభాత వార్త

: మద్యం మత్తులో కన్న కుతురుపై ఓ కశాయి తండ్రి అత్యాచారం చేసిన సంఘటన తగరపువలసలో చోటు చేసుకుంది. వివరాలోకి వెళితే విశాఖపట్నం షిపింగ్ యార్డు ప్రాంతానికి చెందిన అప్పన్న తన కుమార్తె ని పనివుందనినమ్మించి తగరపువలస తీసుకునివచ్చాడు. కాగా మంగళవారం అర్ధరాత్రి సమయం లో పూర్తిగా మద్యంతాగిన మత్తులో అభంశుభం తెలియని తన కన్న కూతురుపై తగరపువలస జంక్షన్ లో ఉన్న పాత కృష్ణ కాలేజ్ ఎదురుగా ఉన్న షాపువద్ద అత్యా చారం చేసాడు. అది గమనించిన స్థానికులు అడ్డుకుని నిందుతుడిని పోలిసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న భీమిలి పోలీసులు అప్పన్న ను అదుపులోకి తీసుకొని, మైనర్ బాలికను చికిత్స నిమిత్తం విశాఖ కెజిహెచ్కు తరలించారు. ఈ విషయమై స్థానికులు మద్యం సేవించి కన్న కూతురిపైనే, కశాయి తండ్రి లాగా ప్రవర్తించిన అప్పన్నకు తగిన విధంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## పరిశ్రమల భాగస్వామ్యంతో

## నూతన ఆవిష్కరణలు

# గీతంలో డిఎస్‌టి శాస్త్రవేత్త కృష్ణకాంత్



విశాఖపట్నం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధన లితాలను మార్కెట్ కు అనుకూల ఉత్పత్తులుగా మారుస్తూ ఇన్నోవేషన్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య బలమైన భాగస్వామ్యం అవసరం అని డిఎస్‌టి శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణకాంత్ పులిచెర్ల తెలిపారు. బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎన్బేబ్లింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రియేట్, ఇన్నోవేట్ ప్రొటెక్ట్ ఐపిఆర్ ఫర్ ద అకడమిక్ వరల్డ్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ భారతదేశం గ్లోబల్ ఇన్నెవేషన:న ఇండెక్స్ లో 39వ స్థానంలో ఉందని, అంతర్జాతీయంగా పరిశోధన పబ్లికేషన్ లో 3వ స్థానంను దక్కించుకుందని అలాగే స్టార్టప్ ల రంగంలో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిందని 1.59లక్షల స్టార్టప్‌లు దేశంలో 2025 నాటికి నెలకొల్పారని తెలిపారు. అయితే ఆవిష్కరణల ఫలితాలను ఉత్పత్తుల రూపంలో తీసుకువెళ్ళే విషయంలో మాత్రం వెనకబడిన స్థితి ఉన్నదన్నారు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం పరిశోధకులు తమ పరిశోధన ఉత్పత్తులను అభివృద్ధిచేయకముందే మార్కెట్ అవసరాలు వినియెఆగదారుల అభిప్రాయాలను పట్టించుకోవకపోవడమేనని వివరించారు. విద్యా సంస్థలు పరిశ్రమలు కలిసి పనిచేస్తే కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణాత్మక ఉత్పత్తులు సేవలు రూపుదిదుకొవచ్చునని ఇది దేశ ఆర్థిక , సామాజిక అభివృద్ధికి దోహదపడుతుంది అని ఆయన వివరించారు. పేటెంట్‌కు దారితీసే పరిశోధనలను ప్రోత్సహించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పలు కార్యక్రమాలను ప్రారంభించిందని ఇందులో ఇన్నొవేషన్ కు ప్రోత్సహం పేటెంట్ దాఖలుకు మద్దతు పరిశోధనకు ఆర్థిక సహాయం వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. గీతం డిఎస్‌టి మద్దతుతో నడుస్తున్న టెక్నాలజీ ఎనేబ్లింగ్ సెంటర్ సేవలను ఆయన కొనియాడారు. పరిశోధయకులు తమ ఆవిష్కరణలను పరిశ్రమల దశల వరకు తీసుకెళ్లేందుకు జి టెక్ గొప్ప వేధికగా నిలుస్తోందని అని ప్రశ్నించారు. సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి ఎన్ రావు మాట్లాడుతూ భారత ఇన్నోవేషన్ వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతుండటం గమనార్హమని బలమైన ఆలోచనలు , వ్యాపార నమూనాలు ఉన్న పరిశోధనకులకు ప్రవేట్‌రంగం ననుంచే మంచి ఫండిరగ్ లభించే అవకాశాలు ఉన్నాయన్నారు. గీతం ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు పరిశోధనలపై మేధో సంపత్తి హక్కుల ప్రభావాన్ని తెలియజేశారు. జి టెక్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ జి టెక్ ఆవిష్కరణలు గెయిల్ సంస్థతో పాటు మిజోరం లడఖ్ ప్రాంతాలలో రైతులకు ఎలా ఉపయెఆగపడుతున్నాయెఆ వివరించారు. ఈ సదస్సులో జి టెక్ సలహదారు డాక్టర్ డి యెఆగేశ్వరారవు, టిసిఎస్ ఐపి సర్వీసెస్ విభాగం అధిపతి కె సుభోద్‌కుమార్ ఐఐటి ఖరగ్‌పూర్ రాజీవ్ గాంధీ స్కూల్ ఆఫ్ లా ప్రొఫెసర్ ఎం పద్మావతి , ఆవిడ్ ఇన్వెంట్ వ్యవస్థాపక భాగస్వామి పునీతా ఆరోరా, సైటెక్ పేటెంట్ ఆర్ట్ ఎగ్జిక్యూటివ్, ఎడ్వైజర్ ఉమాపరమేశ్వరన్ జి టెక్ అధికారులు డాక్టర్ చంద్రమౌళి సోంభట్ శాస్త్ర నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసును ఛేదించిన గాజువాక పోలీసులు



గాజువాక,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:

గత సంవత్సరం నమోదైన మిస్సింగ్ కేసును గాజువాక పోలీసులు ఛేదించారు. తప్పిపోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. గాజువాక తుంగ్లాం లో నివాసం ఉంటున్న గోపి సునీల్ కుమార్ (24) అనే వ్యక్తి గత ఏడాది డిసెంబర్ 2వ తేదీన ఇంటినుండి వెళ్లిపోవడంతో తల్లి భారతి గాజువాక పోలిసులకు పిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసిన గాజువాక పోలీసులు ధర్యాప్తు చేపట్టారు. సునీల్ కుమార్ కర్నూల్ లో ఉన్న సంగతి తెలుసుకున్న పోలీసులు విశాఖ గాజువాక తీసుకువచ్చి బుధవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుమారుడిని అప్పగించడంతో కుటుంబ సభ్యులు గాజువాక సి ఐ పార్థసారధికి, హెడ్ కాన్స్టేబుల్ మహేష్ కు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## మద్యానికి బానిసై...చేసిన అప్పులు తీర్చలేక

## యువకుడు ఆత్మహత్య

గాజువాక,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:



మద్యానికి బానిసై, చేసిన అప్పులు తీర్చలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మల్కాపురం పోలిస్టేషన్పరిధి ప్రకాష్నగర్లో ఈ ఘటన చోటు చేసుకుంది. మల్కాపురం సీఐ విద్యాసాగర్ తెలిపిన వివరాలు ప్రకారం....మల్కాపురం ప్రకాష్నగర్ ప్రాధమిక పాఠశాల ప్రాంతంలో సంతోష్ కుమార్ ( 39) తన తల్లిదండ్రులతో గత కొంత కాలం నుండి నివాసం ఉంటున్నాడు. ఇతనికి భార్య జయశ్రీ కుమారుడు, కుమార్తె కూడ ఉన్నారు. కాగా సంతోష్ ఈ ఏడాది జనవరి నెలలో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లి అదే నెలలో తిరిగి వచ్చేశాడు. అక్కడ నుంచి మద్యానికి బానిసై తెలిసిన ప్రతీ ఒక్కరి దగ్గర అప్పులు చేయడంతో విషయం తెలిసిన తన భార్య భర్త ను అడగడంతో ఆమెతో వాదనకు దిగేవాడు. దీంతో కొద్దిరోజుల క్రితం ఆమె భర్త నుండి తన ఇద్దరు పిల్లలను తీసుకుని వేరే చోట నివాసం ఉంటుంది. ఇది ఇలా ఉంటే బుధవారం మద్యం సేవించిన సంతోష్ తన గదిలోకి వెళ్లి ఊరి పోసుకున్నాడు. సమయం గడుస్తున్న గదిలో నుండి తన కుమారుడు రాకపోవటంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు కిటికీ లోనుంచి చూడగ గదిలో వేళాడుతున్న కుమారుడుని చూసి కేకలు వేస్తు కన్నీరు మున్నిరైయ్యారు. ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని,పోస్ట్ మార్టం నిమిత్తం మృత దేహాన్ని కె జి హెచ్ కు తరలించామని మల్కాపురం పోలీసులు తెలిపారు.

## జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాడుగుల సమస్యలపై మాట్లాడిన బండారు



వి.మాడుగుల, ఏప్రిల్16, ప్రభాతవార్త

విశాఖపట్నంలో జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సమస్యలపై మాడుగుల ఎమ్మెల్యే మాట్లాడారు. బుధవారం విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఉమ్మడిగా ఏర్పాటు చేసిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గ స్థాయిలో ఉన్న సమస్యలను ఛాంబర్ దృష్టికి తీసుకుని వెళ్లి అధికారులకు వివరించారు.

## ఉపాధి పనులపై సమీక్ష!



నక్కపల్లి, ఏప్రిల్16, ప్రభాతవార్త

మండలంలోని జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మరింత వేగవంతం చేయాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు సూచించారు. ఉపాధి హామీ పథకం పనులపై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. అనుకున్న లక్ష్యం ప్రకారం కూలీలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రధానంగా ఇంకుడు గుంతల నిర్మాణం ఫారం పాంట్స్ నిర్మాణం, పశువులకు నీరు తాగే తొట్టిల నిర్మాణం, ఏ ప్రాంతంలో ఏ మేరకు చేశారు. అనేది ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. ఇంకా ఎక్కడైనా చేయకపోతే తక్షణమే చేపట్టాలని ఆదేశించారు ఏపీఓ భాగ్యలక్ష్మి ఉన్నారు.

## విద్యుత్ వంటగ్యాస్‌లపై వచ్చే ప్రమాదాలపై అవగాహన



సబ్బవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

సబ్బవరం మండలంలోఅగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా బుధవారం సబ్బవరం మండలంలో, సాయినగర్ కాలనీ వద్ద నివాసములో విద్యుత్ వలన జరుగు అగ్ని ప్రమాదాలు, వంట చేస్తుండగా జరుగు అగ్ని ప్రమాదాలు, ప్రమాదం జరకముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్థానిక ప్రజలకు తెలియజేయడమైనది, కరపత్రములు పంపిణీ చేయడం అయినది. వంట గ్యాస్ దగ్గర జరుగు అగ్ని ప్రమాద నివారణ చర్యలు, మంటలను అదుపు చేయు విధానమును చేసి ప్రజలకు చూపించడమైనది. ప్రజలు, స్థానిక అగ్ని మాపక అధికారి, సబ్బవరం జివి సత్య రాజు, లీడింగ్ ఫైర్మన్ పి.శివ ప్రసాద్, రథసారథి పి.అప్పారావు, ఫైర్మన్ కె.మహేశ్వర రావు, బి.ఉదయ కుమార్, యం.సత్తిబాబు, ఎం.శివ పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో అధికారులకు మొరపెట్టుకున్న నిర్వాసితులు.!



నక్కపల్లి,ఏప్రిల్ 16, ప్రభాతవార్త

వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై డిఎల్ పురం, బోయపాడులో గ్రామ సభలు తహశీల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆర్డీవో వివి రమణ బుధవారం నిర్వహించారు. ఈ గ్రామసభలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ, ఉపాధి కోల్పోతున్న వారుకి పదిహేను లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని, మత్స్యకారుల ఉపాధి కొరకు ఫిషింగ్ జెట్టీలు నిర్మించాలని నిర్వాసితులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముందుగా నక్కపల్లి మండలం డి ఎల్ పురం ,బోయపాడు గ్రామాలలో ఈరోజు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పై గ్రామ సభ లు నిర్వహించారు.



ఈ సందర్భంగా నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ మాట్లాడుతూ నిర్వాసితులు సమస్యలు త్వరితగతిన పూర్తి చేసి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నదని, అందువల్ల నిర్వాసితులకు 2013 భూ సేకరణ ప్రకారం 2024 డిసెంబర్ 31 నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండి ప్యాకేజీకి అర్హులుగా డి ఎల్ పురం, రాజయ్య పేట,బోయపాడు గ్రామంలో 346 మంది లబ్ధి దారులు వచ్చారని వీరికి ఒక్కొక్కరికి ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల రూపాయలు ప్యాకేజీ, పెద్ద బోదుగాలం రెవెన్యూలో 5 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు.,ఇతర భూమి సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి నిర్మాణ ఖర్చు లు పరిగణనలోకి తీసుకుని పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారికి ఇరవై ఐదు లక్షలు రూపాయలు, రైతుల దగ్గర భూములు స్వాధీనం చేసుకోవడం వలన ఉపాధి కోల్పోతున్న కూలీలు, వృత్తిదారులకు, దళితులకు, మత్స్యకారులకు పదిహేను లక్షలు రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని, అలా అయితే మరలా పునరావాసం కల్పించే ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోగలమని లేకపోతే ఇల్లు నిర్మించు కోలేక ఇక్కడ నివాసాలు కోల్పోయి, ఉపాధి కోల్పోయి తీవ్రంగా నష్టపోతామని ఆవేదన చెందారు, డి ఎల్ పురం, బోయపాడులో ఫిషింగ్ జెట్టీ లు మత్స్యకారుల ఉపాధి కొరకు నిర్మించాలని కోరారు. బోయపాడు గ్రామ సభలో పాల్గొన్న బోయపాడు గ్రామస్తులు మొత్తం గ్రామాన్ని తరలించాలని, లేకపోతే ఏ ఒక్క ఇల్లు తొలగించి వద్దని ,సగం ఇల్లు లు తొలగించి, సగం ఇల్లులు తొలగించకపోతే మిగతా వారు ఇక్కడ నివాసం ఉండటం సాధ్య పడదని తెలిపారు.పరిశ్రమలు అభివృద్ధి కోసం భూములు, జీవితాలు త్యాగం చేస్తున్న మా సమస్యలు పరిష్కారం చూపకుండా నిర్మాణాలు ప్రారంభించారని, పరిశ్రమలకు భూములు కేటాయించారని ఇది ఎంత వరకు సమంజసమని నిర్వాసితులు అందరూ మమ్మల్ని ఆదుకోవాలని ముక్తకంఠంతో ఆర్డీవో ను కోరారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ ప్యాకేజీ పెంచే విషయం వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని, అర్హత కలిగి ప్యాకేజీ లిస్ట్‌లో పేర్లు లేని వారు వారం రోజులో దరఖాస్తు చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహ మూర్తి, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, డిఎల్ పురం సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ, ఎంపిటీసి కొండ్ర కనకారావు, మాజీ సర్పంచ్ గింజాల లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ గింజాల వెంకట రమణ, గింజాల శ్రీను, సింహాద్రి, అప్పలరాజు, కొండలరావు, సత్తియ్య, గోవింద్, నూకరాజు, రాజు, యేసు తదితరులు ఉన్నారు.

## అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు



అనకాపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

శ్రీ నూకాంబిక అమ్మవారికి భక్తులు హుండి ద్వారా తే 15-3-2025 ది నుండి నుండి 16-04-2025 ది వరకు మొత్తం 32రోజులలో సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను బుధవారం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఉత్సవ మండపంలో హుండీ లెక్కింపు జరిగినది. సదరు లెక్కింపులో నగదురూ రూ41.51.973లు, బంగారం 15 గ్రాములు-500, మిల్లీగ్రాములు, వెండి 700 గ్రాములు వచ్చినది. సదరు హుండీ లెక్కింపులో ఉత్సవ కమిటీ ఛైర్మన్ పీలా నాగశ్రీను ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వాహణాధికారి వెంపలి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు నూలి సతీష్, దాడి రవికుమార్ పెలిమేరి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు,మజ్జి శ్రీనివాసరావు కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వసంత కుమార్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, పర్యవేక్షణ లో లెక్కింపు జరిగినది. హుండీల లెక్కింపునకు దేవస్థానం సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులు తోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసు వారు, భక్తులు పాల్గొన్నారు.

## మునిసిపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ నూకరాజు

మాకవరపాలెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం మునిసిపాలెం పంచాయితీ గ్రామీణ ఉపాధి హామీపథకం ఫీల్డ్ అసిస్టెంట్గా రుత్తల నూకరాజు(బబ్లు) నియామక మాత్రం స్వీకరించారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఎన్ఆర్ఈజీఎస్ ప్రోగ్రాం అధికారి సీతా మహాలక్ష్మి చేతుల మీదుగా రెండు పంచాయితీలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలోని వివిధ కారణాల రీత్యా ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఖాళీలు ఏర్పడ్డాయి. ఖాళీలను భర్తీ చేసే భాగంగా మండలంలోని భీమబోయినపాలెం ఫీల్డ్ అసిస్టెంట్గా చింతల దేవి, మునిసిపాలెం పంచాయితీ ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్గా రుత్తల నూకరాజు ను నియమిస్తూ జిల్లా అధికారుల నుండి ఉత్తర్వులు అందాయి. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి చేతులమీదుగా నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి పని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి పని కల్పించి వలసిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉపాధి కల్పించాలన్నదే ప్రధాన ధ్యేయమన్నారు. నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ కాశి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్ వై పాత్రుడు టీడీపీ సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, మండల టీడీపీ మహిళా విభాగం నుంచి రుత్తల రమణమ్మ టీడీపీ నాయకులు వజ్జలరెడ్డి శివలింగం, యర్రా తాతబాబు పాల్గొన్నారు.

## రథోత్సవంలో గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సాయం.!



నక్కపల్లి, ఏప్రిల్16, ప్రభాతవార్త

మార్చి నెలలో నిర్వహించిన ఉపమాక శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఏకాదశి పర్వదినం సందర్భంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో గాయపడ్డ వాహన బేరర్గా పనిచేసిన పొన్నాడ ప్రభాకరాచారికి దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు బుధవారం ఉదయం కుటుంబ సభ్యులకు రూ.15 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. గత నెల 10వ తేదీ ఆదివారం రాత్రి నిర్వహించిన స్వామివారి రథోత్సవంలో వాహన బ్యారర్గా విధులు నిర్వహించిన పొన్నాడ ప్రభాకర్ ఆచారి కాలు మడమ భాగం రథం చక్రాల కింద నలిగిపోవడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. దీనికి సంబంధించి దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు వీరి కుటుంబ సభ్యులకు బంధువుల సమక్షంలో బుధవారం ఉదయం పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మొల్లేటి రాజు బ్రదర్స్ కేసనగుత్తి వీరేంద్ర పొన్నాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు కూలింగ్ గాగుల్స్, టోపీలు

అనకాపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులకు వాసవి క్లబ్, కెమిస్ట్ అసోసియేషన్, అలయన్స్ క్లబ్ సహకారంతో టోపీలను, సాయిరాజా వెల్ఫేర్ ట్రస్ట్, రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి సహకారంతో కూలింగ్ కళ్లజోళ్లు బుధవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ సిఐ ఎం వెంకట నారాయణ చేతులమీదుగా పోలీసులకు అందజేసారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వాసవి క్లబ్, కెమిస్ట్ అసోసియేషన్ అలయన్స్ క్లబ్ వారిని అలాగే ఎంతోమంది పేద ప్రజలకు సొంత నిధులతో ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తూ ఉచిత ఆపరేషన్లు చేయిస్తూ ఈరోజు ట్రాఫిక్ పోలీసులకు ఉచితముగా కూలింగ్ కళ్ళజోళ్ళను అందించిన పూసర్ల రాజాను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సాయిరాజా వెల్ఫేర్ ట్రస్ట్ మరియు రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి అధినేత పూసర్ల రాజా మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ కుటుంబాన్ని ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఎండలో సైతం ప్రజా సేవకే అంకితమైన పోలీసులకు కళ్ళజోళ్ళు ఇవ్వడం చాలా ఆనందదాయకమని అన్నారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం వారి సహాయ సహకారాలతో ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి వారి సహాయ సహకారాలతో పూర్తి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నామని, ఎవరికైనా ఎక్కడైనా ఉచిత కంటి శిబిరాలు నిర్వహించాలన్న, ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాలన్న 903 222 3330కు సంప్రదించాలని పూసర్ల రాజా కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, అలయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, కెమిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివ, ట్రాఫిక్ సిఐ శేఖర్ హెడ్ కానిస్టేబుల్ రెడ్డి శీను సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం.!



నక్కపల్లి,ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మండలంలోని ముకుందరాజుపేట శివారు ఎస్సీ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆ గ్రామ సర్పంచ్ వియ్యపు వెంకట రమణమ్మ, శ్రీనివాస రావు ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. కొత్త్వాల సత్తియ్య, కొత్త్వాల లోవబాబు కుటుంబాలకు 65 కేజీల బియ్యం, రూ.5వేలు నగదు అందజేశారు. ఆయనతోపాటు చెక్క చంద్రరావు, చొప్ప శ్రీనివాసరావులు ఉన్నారు.

## ప్రతి ఒక్క మహిళ లక్షాధికారి కావాలి: ఏపీడి

నక్కపల్లి,ఏప్రిల్ 16, ప్రభాతవార్త



ప్రతి ఒక్క మహిళ లక్షాధికారి కావాలంటే తీసుకున్న రుణం జీవనోపాధి కోసం ఉపయోగించినప్పుడే ఆర్థిక పురోగతి సాధించడానికి అవకాశాలు ఉంటాయని డిఆర్డిఏ ఏపీడి డ్రైజి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం మండల మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా సమైక్య నిర్లక్ష్యం వహించకుండా సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, మినిట్స్ సక్రమంగా నిర్వహించాలని, సూచించారు. ఈ సమావేశంలో డిపిఎం కుమారస్వామి, జిల్లా ఫైనాన్స్ డిపిఎం శ్రీనివాస్, శ్రీనిధి ఏజీఎం వెంకు నాయుడు, ఏపీఓ శ్రీనివాస్ లతోపాటు సీసీలు, గ్రామ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో గల డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్..



ఎలమంచిలి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో గల డంపింగ్ యార్డ్‌ను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ నుండి తడి చెత్త ప్రాసెసింగ్ చేసే విధానాన్ని పరిశీలిం చారు. కొబ్బరి బొండాలు ఎక్కువగా ఉండటంతో వీటిని ఇటుకుల బట్టి తయారు చేసే కేంద్రం వారు తీసుకుంటే వారికి వెంటనే విక్రయించాలని సూచించారు. అనంతరం ఇక్కడ నుండి మెయిన్ రోడ్డుకు డైరెక్ట్ వెళ్లేందుకు రోడ్డు మార్గాన్ని ఎమ్మార్వో తో పరిశీలించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజుకు సూచించారు. పట్టణంలోని స్మశాన వాటిక వర్గాల జిటిఎస్ ఎలా వినియోగిస్తున్నారు. పొడి చెత్తను ఎలా పంపిస్తున్నారు అన్నది ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ పర్యవేక్షించారు. అనంతరం చేసుకొండ కాలనీ ప్రజలను రోడ్లు డ్రైనేజీల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాలు వెలగడం లేదంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే వీధి దీపాలను వెలిగించాలంటూ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, మున్సిపల్ ఏఈ నానాజీ, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా సత్యనారాయణ, మున్సిపల్ ఏఈ గణపతి సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీని వీడి జనసేన పార్టీలోకి భారీగా చేరికలు..

ఎలమంచిలి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలోని చిప్పాడు పంచాయతీలోని వైసీపీకి చెందిన రెడ్డి శీను ఆధ్వర్యంలో 200 మంది వైసీపీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీలోనికి చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అచ్చుతాపురం అంతర్జాతీయ పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. మాజీ జడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బైలపూడి రామదాసు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి మోటూరు శ్రీవేణి, కరెడ్ల ప్రకాష్, కూటమీ నాయకులు పాల్గొన్నారు.

## చోరీ జరిగినప్పుడే గుర్తుకు వస్తున్న సీసీ కెమెరాలు..

### సీసీ కెమెరాలు మరమ్మతు చేస్తున్న సిబ్బంది..

ఎలమంచిలి,ఏప్రిల్ 16, ప్రభాతవార్త



పట్టణంలోని వారం రోజుల్లోనే పట్టపగలు రోడ్డు మీద వెళ్తున్న మహిళల మెడలోంచి బంగారు చైన్లు లాక్కెళ్ళిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. పట్టణంలోని విధిగా పోలీసు అధికారులు బహుళ అంతస్తుల భవనాలు, జంక్షన్ల వద్ద షాపులు వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలంటూ సూచించిన, కొందరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు కానీ అవి పనిచేస్తున్నాయా లేదా కూడా చూడటం లేదు. మంగళవారం ఒక మహిళ మెడలోంచి మూడు తులాల చైన్ అపహరించిన సంఘటన మీద పట్టణ పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా చాలా వరకు సీసీ కెమెరాలు పనిచేయకపోవడంపై విస్మయానికి గురయ్యారు. వెంటనే సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు ప్రారంభించారు, బుధవారం మెయిన్ రోడ్డు వద్ద పాత హాస్పటల్ వద్ద గల సీసీ కెమెరాలు మరమ్మతులు చేపట్టారు. ఇకనైనా పోలీస్ సిబ్బంది తరచూ సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అని తరచూ చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.



## ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు...

ఎలమంచిలి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని నూతన గృహ నిర్మాణాలు జరుగుతూ ఉన్నాయి. నూతన గృహ నిర్మాణాలకు సంబంధించి ఇంటి వెలివేషన్ పనిచేస్తున్న కార్మికులకు ప్రాణాలు తెగించి నిర్మాణాలు చేస్తున్నారు. ఒక పక్కన కరెంటు తీగలు, పరంజీలు కరెంటు స్తంభాలకు కలిపి కట్టి వాటి పైనే నిర్మాణం పనులు సాగిస్తున్నారు, జరిగిన అంతసేపు బాగానే ఉంది వారి ప్రాణానికి ఏమైనా అయితే బాధ్యులు ఎవరు. టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ కరెంటు సిబ్బంది గానీ నిర్మాణాలు జరుగుతున్న వాటిని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా టౌన్ ప్లానింగ్ సచివాలయ సిబ్బంది విద్యుత్ శాఖ సిబ్బంది ఇలాంటి నిర్మాణాలు జరిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ డిమాండ్లు పరిష్కరించాలని ఎంపీటీవోకి వినతిపత్రం

సబ్బవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



సబ్బవరం మండలంలో ఎన్ఆర్ఇజిఎస్‌లో పనిచేస్తున్న వారి డిమాండ్లు పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవో పి.పద్మజాకి బుధవారం వినతిపత్రం అందించారు. ఆ ఇంటి పత్రంలో వారి నాణ్యమైన డిమాండ్లను 19 సంవత్సరాల సర్వీసును గుర్తించి మా అందరినీ గ్రామ పంచాయతీ ఉద్యోగిగా గుర్తించి మా విధులను క్రమబద్ధీకరించాలి. మండలం యూనిట్‌గా తీసుకొని అంతర్గత బదిలీలు చేయడం ద్వారా స్థానిక వత్తిడులు అధిగమించి మరింత సమర్థవంతంగా పనిచేయుటకు అవకాశం ఇప్పించాలి. ఎఫ్ ఏ లందరికీ ఎఫ్ టి ఈ ఇచ్చి పూర్తి స్థాయి హెచ్ ఆర్ పాలసీతో హెల్త్ కార్డులు, ప్రమాద భీమా, గ్రాట్యుటీ (అంగన్వాడీలకు ఇచ్చారు) వంటి సంక్షేమ కార్యక్రమములు అమలు చేయాలి.విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇప్పించి మరణ పరిహారం 10 లక్షలు ఇవ్వాలి. 2016-2019లో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్‌లో అన్ని క్యాటగిరి వాళ్లకు జీతాలు పెరిగినాయి. కానీ ఫీల్డ్ అసిస్టెంట్‌కు పెరగలేదు. అదే నిష్పత్తిలో మాకు కూడా పెంచాలి. మా విద్యార్హతలు ఆధారంగా పదోన్నతులు ఇచ్చి మాలో అర్హతలు ఉన్నవారిని కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లుగా నియమించవలసినదిగా కోరి ప్రార్దిస్తున్నామని పై విషయాలన్నింటిని సానుకూల దృక్పథంతో పరిశీలిస్తారని, మా సమస్యలను పరిష్కరించి జీవితాలలో వెలుగులు నింపుతారని ఇన్ని రోజులు ఎంతో ఆశగా ఎదురుచుసాము. కానీ ఎటువంటి పరిష్కారం లభించకపోగా మాపై మానసిక, భౌతిక దాడులు జరిగుతున్నాయి. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో మాకు మద్దతుగా నిలవకపోగా మీరెంత, మీ ఉద్యోగాలెంత, ఒక్క పేపర్ మీద పెన్ను పెడితే ఊడిపోయే ఉద్యోగాలు మీవని రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి వరకూ చులకనగా అంటుంటే తట్టుకోలేక సమస్యలు పరిష్కారానికి మరొక్క 10 రోజులు వేచి చూసి, పరిష్కారం దొరక్కపోతే, విధులు బహిష్కరించి ఈ క్రింది విధంగా ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామని ఇందుమూలంగా తెలియజేయడమైనదని 16న అందరు పిఓ, ఎంపీడీవోలకు బ్లాక్ రిబ్బన్లతో విధులకు హాజరు అగుచూ సమ్మె నోటీసు ఇవ్వడం 21న ఒక్క రోజు పనులు పూర్తిగా ఆపేసి, పెన్ డౌన్ కార్యక్రమం చేయడంతో పాటు, అందరు జిల్లా కలెక్టర్లకు సమ్మె విషయం తెలియజేస్తూ వినతిపత్రాలు ఇవ్వడం, 28 తేదీనుండి విధులను పూర్తిగా బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టడం సబ్బవరం మండలం ఫీల్డ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ నాయకులు ఆర్.సన్యాసిరావు, పీ,సంతోషి, రామకృష్ణ పాల్గొన్నారు.

## డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థుల ప్రతిభ



సబ్బవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

సబ్బవరం డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, విద్యార్థులు టిసిఎస్ వారి ఆధ్వర్యంలో గో-ఐటి డిజిటల్ ఇన్నోవేషన్, కెరీర్ రెడినెస్ ప్రోగ్రాంకి, డి విశ్వనాథ్, ఎల్ మున్నా, ఎం.అశోక్, జై నిశాల్ అనే 8వ తరగతి విద్యార్థులు, కే యోగేంద్ర, జె సందీప్ 9వ తరగతి విద్యార్థులు పృథ్వీ యాప్‌ను డెవలప్ చేసి సబ్మిట్ చేసి ప్రథమ స్థానం పొందినారు. అలాగే విప్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విప్రో యర్తినకు ఎం.ధనుంజయ్, డి.విశ్వనాథ్, కే. శ్రీను 8వ తరగతి విద్యార్థులు, పి ప్రవీణ్ కుమార్, డి.ధర్మతేజ 9వ తరగతి విద్యార్థులు ప్రాజెక్టును సబ్మిట్ చేసి అప్రిసేషన్ సర్టిఫికెట్స్ పొందినారు. గైడ్ టీచర్స్, సైన్స్ ఉపాధ్యాయులైన టి.రాంబాబు, జి.జానకి రామ్ మరియు విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎన్.రామకృష్ణ, జిల్లా సమన్వయ అధికారి డా.సి.ప్రభావతమ్మ అభినందనలు తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు గుడ్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్, వేస్ట్ మేనేజ్మెంట్ మీద ప్రాజెక్టులు సబ్మిట్ చేసినారు. వీటివలన పొల్యూషన్, వ్యర్థ పదార్థాలను తొలగించడానికివీలవుతుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే.చిరంజీవి, ఇతరఉపాధ్యాయులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## ఎన్‌సిసిలో విద్యార్థులకు ప్రశంస పత్రాలు

### పూర్వ విద్యార్థి ట్రైనర్ ఏఎస్ఐ నూకరాజుకు అభినందనలు

గొలుగొండ ఏప్రిల్ 16, ప్రభాతవార్త



ఏఎల్ పురం హైస్కూల్ విద్యార్థులు ఎన్‌సిసిలో ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు అందుకోవడం అభినందనీయమని కృష్ణదేవిపేట ఎస్ఐ తారకేశ్వర రావు అన్నారు. ఇక్కడే చదువుకొని పూర్వ విద్యార్థిగా ప్రస్తుతం ఏఎస్ఐగా పనిచేస్తున్న నూకరాజు విద్యార్థులను తీర్చిదిద్ది క్రమశిక్షణగా తయారు చేసినందుకు పాఠశాల తరపున అభినందించారు. విద్యార్థులు ఈ దశ నుండే క్రమశిక్షణతో కలిగిన విద్యను అభ్యసించడమే కాకుండా సమాజంలో సేవాభావం కూడా కలిగి ఉండేలా ఎన్‌సిసి తోడ్పాటు అందిస్తుందన్నారు. నూకరాజు పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించి తాను చదివిన పాఠశాలకు సేవను అందించడం ఆదర్శప్రాయమని కొనియాడారు. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన పీరియడ్ కి గాను విద్యార్థులకు పాఠశాల తరపున ప్రోత్సాహ సర్టిఫికెట్స్‌ను ముఖ్యఅతిథి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వై.తారకేశ్వరరావు అందజేశారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు లోచల రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు టీ.వీ రమణ, ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం దేవుడుబాబు మరియు పోలీస్ సిబ్బందితో సర్టిఫికెట్లు అందించడం జరిగినది. విద్యార్థి దశ నుండే ఆటల పట్ల ఆసక్తి దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలని వీటి ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని యువత ప్రక్కదారి పట్టకుండా ఉండాలని తెలియపరిచారు. అలాగే ఉపాధ్యాయులు ఎల్.రమేష్, యమ్.దేవుడు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ అసాంఘిక సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే ఈ తర్ఫీదును అందించిన ఏఎస్ఐ నూకరాజును అభినందించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లను గ్రామస్థాయి ఉద్యోగులుగా గుర్తించాలి



### ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్

నక్కపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను గ్రామ స్థాయి ఉద్యోగులుగా గుర్తించాలంటూ ఎంపిడివో సత్యన్నారాయణకు వినతిపత్రం బుధవారం వినతి పత్రం అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ గడచిన 19సం.గా గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న తమను గ్రామపంచాయితీ సిబ్బందిగా క్రమబద్ధీకరించాలన్నారు. మండలం యూనిట్‌గా తీసుకుని అంతర్గత బదిలీలు చేపట్టడం ద్వారా స్థానిక ఒత్తిడులను అధిగమించి మరింత సమర్ధంగా పనిచేసేందుకు వీలుకల్పించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్‌టిఈ ఇచ్చి పూర్తిస్థాయి హెచ్ఆర్ ఫాలసీ, హెల్త్ కార్డు, ప్రమాదభీమా, గ్రాట్యుటీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వడంతో పాటు, పదిలక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలన్నారు. 2016-2019 సంవత్సరాల కాలంలో ఎన్ఆర్ఈజిఎస్‌లో పనిచేస్తున్న అన్ని కేటగిరీల ఉద్యోగులకు జీతాలు పెరిగాయని, ఫీల్డ్ అసిస్టెంట్లకు మాత్రం పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్హతల ఆధారంగా కంప్యూటర్ ఆపరేటర్లుగా టెక్నికల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శ్రీరాంపురంలో రైతులకు 9 (2) నోటీసులు జారీ చేసిన తహశీల్దారు సత్యనారాయణ

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరాంపురంలో బుధవారం స్థానిక రైతులకు తహశీల్దారు జి.సత్యనారాయణ 9 (2) నోటీసులు జారీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ నోటీసులను రైతులకు అందజేశారు. శ్రీరాంపురం గ్రామంలో గత కొంత కాలంగా రైతులకు సంబంధించిన భూముల రీ సర్వే కార్యక్రమం జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా రీ సర్వే పూర్తి అయిన రైతులకు రెవెన్యూ అధికారులు 9 (2) నోటీసులు జారీ చేస్తున్నారు. శ్రీరాంపురంలో ఇప్పటివరకూ సుమారు 500 మంది రైతులకు ఈ నోటీసులు జారీ చేశామని తహశీల్దారు సత్యనారాయణ తెలిపారు. ఇంకా దాదాపు 800 మంది రైతులకు ఈ నోటీసులు జారీ చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఎటువంటి వివాదాలు లేనటువంటి రైతుల జిరాయితీ భూముల రీ సర్వే పూర్తి చేస్తున్నామని, సెకెండ్ స్పెల్‌లో డి పట్టా, సీలింగ్ భూముల రీ సర్వే చేపడతామని తెలిపారు. ప్రస్తుతం 9 (2) నోటీసులు అందుకున్న రైతులు తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలు ఏమైనా ఉంటే రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని తహశీల్దారు సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ఎల్.రాజేంద్రప్రసాద్, మండల సర్వేయరు పి శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ ఉపాధ్యాయుడు రవీంద్ర సేవలు ప్రశంసనీయం



### మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు

చింతపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

సీనియర్ ఉపాధ్యాయుడు వాడకాని రవీంద్ర సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. మార్చి 31న పదవి విరమణ పొందనున్న రవీంద్రకు లంబసింగి బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సన్మాన సభను ఏర్పాటు చేశారు. సీనియర్ ఉపాధ్యాయుడు రవీంద్ర, అన్నామణి దంపతులను ఉపాధ్యాయులు, అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక, ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఆయన అత్యుత్తమ సేవలు అందించారన్నారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చి దిద్దేందుకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో 39 ఏళ్ళు ఎటువంటి రిమార్కు లేకుండా విధులు నిర్వహించడంతోపాటు అధికారుల మన్నలను అందుకున్నారన్నారు. స్వగ్రామంలోనే పదవి విరమణ పొందే అవకాశం అరుదుగా లభిస్తుందని, రవీంద్రకు ఆ ఘనత దక్కిందని ఆయన కొనియాడారు. ఎంఈఓ-1, 2 పనసల ప్రసాద్, బోడం నాయుడు, ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు, బిఎస్ఎన్ఎల్ పడాల్, ఉగ్రంగి నరసింగరావు, పదవి విరమణ పొందిన పీజీహెచ్ఎం వాలంగి నారాయణ రావు, సీనియర్ ఉపాధ్యాయులు కేపీ రాజు, డిప్యూటీ వార్డెన్ శ్రీనివాసరావు, కొయ్యూరు జిసిసి మేనేజర్ సరమండ విజయ్ కుమార్, టిడిపి నాయకుడు కంట రమణ, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు గ్రామాల జాబితాలో మా గ్రామాలాను చేర్చండి

### 41.15 కాంటూరులో చట్టి -వీరాపురం గ్రామాలను చేర్చాలి - చింతూరులో భారీ ర్యాలీ. ఐటీడిఏ ముట్టడి

చింతూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



పోలవరం ముంపు గ్రామాల జాభితాలో తమ గ్రామాలను చేర్చి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం చట్టి, వీరాపురం గ్రామాల ప్రజలు చింతూరులో, భారీ ర్యాలీ నిర్వహించి, ఐటీడిఏను ముట్టడించారు. 41.15 కాంటూరులో మొదటి ఫేజ్‌లో తమ గ్రామాలను చేర్చాలని, ఇప్పటికే పోలవరం భూసేకరణలో తమ భూముల నోటిఫికేషన్ ఎపుడో ఇచ్చారని, ప్రతి ఎటా వరదలతో సర్వం కోల్పోతున్నా మని, దాదాపు 2000 జనాభా ఉన్న తమ రెండు గ్రామాలను 41.15 కాంటూరులో చేర్చాలని డిమాండ్ చేశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకొని వెళ్లాలని, తమకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ ఏపిఓకు వినతిపత్రం అందజేశారు.

## గ్రామాల్లో దోమల మందు స్ప్రేయింగ్



ఎటపాక, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని బుట్టాయిగూడెం గ్రామంలో నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విష్ణు ప్రియ ఆధ్వర్యంలో ఐ.ఆర్.ఎస్‌లో భాగంగా బుధవారం మొదటి దోమల మందు స్ప్రేయింగ్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి.ఎం అండ్ యాచ్ ఓ డాక్టర్ పుల్లయ్య మాట్లాడుతూ దోమల మందు పిచికారి ప్రతి గ్రామం లో ప్రతి ఇంటింటికీకి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ దోమల మందు ను పిచికారి ని వినియోగించుకోవాలి అని అన్నారు. అలాగే మలేరియా రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పిచికారి చెప్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎచ్‌యన్ సూపర్ వైజర్లు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో వింత పోకడ

### సమస్య పరిష్కారానికి చొరవ చూపని అధికారి -ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు లేవనెత్తిన సమస్యలనే పరిష్కరించని విద్యుత్ శాఖ అధికారులు -ఎంపిపీ, జడ్పిటిసి, సర్పంచ్‌ల సూచనలు బేఖాతరు -అధికారి తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న క్రింది స్థాయి ఉద్యోగులు

చింతపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



స్థానిక విద్యుత్ శాఖలో వింత పోకడలు చోటు చేసుకుంటున్నాయి. ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు లేవనెత్తిన సమస్యకు కూడా పరిష్కారం లభించడం లేదు. మండల ప్రజా ప్రతినిధులు (ఎంపిపీ, జడ్పిటిసి, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు), అన్ని శాఖల అధికారులు ఉన్న మండల సర్వసభ్య సమావేశాల సాక్షిగా అటు ప్రజాప్రతినిధులు, ఇటు పాత్రికేయులు గడచిన కొన్ని సర్వసభ్య సమావేశాలలో గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సభ్యుల సాక్షిగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆ రోజు ప్రకటించి మరుసటి రోజు నుంచి ఆ ఊసే మరుస్తున్న అధికారులపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల స్థాయి ప్రజాప్రతినిధులతో పాటు, పాత్రికేయులు లేవనెత్తిన సమస్య పరిష్కరించాలని ఆ శాఖకు చెందిన క్రింది స్థాయి ఉద్యోగులు చెబుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారి మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించని అధికారి తీరుపై ఆ శాఖకు చెందిన క్రింది స్థాయి ఉద్యోగుల సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి, క్రికెట్ స్టేడియానికి భూమి కేటాయించాలి

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వినతి

పాడేరు,ఏప్రిల్16,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో పాడేరు, అరకు పరిసరాల ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి 15 ఎకరాలు భూమి కేటాయించాలని అలాగే క్రీడాకారుల నైపుణ్య శిక్షణ కోసం అల్లూరి జిల్లా కేంద్రంలో క్రికెట్ స్టేడియంకు పది ఎకరాలు భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర జిసిస్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వినతి పత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికై క్రీడాకారుల నైపుణ్యం కోసం క్రికెట్ స్టేడియం ఏర్పాటు కై ఏసీఏ వాళ్లతో ఇప్పటికే మాట్లాడమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్లి ఉన్నామని దీనికి సానుకూలంగా లోకేష్ స్పందించారని అధికారులు భూమి కేటాయిస్తే వెనువెంటనే క్రికెట్ స్టేడియం పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కట్టినట్లయితే వేలాది భక్తులు ఈ ప్రాంతంలో వారి భక్తి భావం చాటుకోవడానికి సదా అవకాశం కలుగుతుందని ఇప్పటికే టీటీడీ ఈవోతో మాట్లాడి ఉన్నామని అయితే భూమి ఇంకా కేటాయించపోవడం వల్ల కొంత ఆలస్యం జరుగుతుం దని అల్లూరి జిల్లా కేంద్రంలో కట్టే క్రికెట్ స్టేడియం ధర్మశాల తరహాలో ఉంటుందని జిల్లా కలెక్టర్ వెంటనే రెవిన్యూ సిబ్బందితో మాట్లాడి క్రికెట్ స్టేడియంకు అలాగే వెంకటేశ్వర స్వామి ఆలయానికి భూములు కేటా యించాలని కోరగా వెంటనే రెవిన్యూ అధికారులతో చర్చించి భూములు కేతాయింపుకు చర్యలు తీసు కుంటానని కలెక్టర్ దినేష్ కుమార్ హామీ ఇచ్చారు. రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట టిడిపి నాయకులు బాకురు సర్పంచ్ వెంకటరమణ రాజు, దారేలసర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీబ. సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ పిఎసిఎస్ మాజీ హుకుంపేట అధ్యక్షులు రాంబాబు, మహిళా నాయకురాలు కళ, క్లస్టర్ ఇన్చార్జి త్రినాథ్ కిలో లైకోన్, ప్రసాద్, మురళి, మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు, రాంబాబులు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## సేరిబయలు ఎత్తిపోతల పథకం

### 1,2 పథకాలను పరిశీలించిన కార్యనిర్వాహక ఇంజనీర్ వి.త్రిమూర్తులు

పాడేరు, ఏప్రిల్16, ప్రభాతవార్త



విజయనగరం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి.త్రిమూర్తులు ఏజెన్సీ ప్రాంతంలో మరమ్మతులకు గురైనా ఎత్తిపోతల పథకాలను సందర్శించారు. దీనిలో భాగంగా పాడేరు మండలం సేరిబయలు ఎత్తిపోతల పథకం స్కీమ్ 1,2ను సందర్శించి 1991, 1998లో అప్పటి ఎత్తిపోతల కమిషన్ ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రస్తుతం మరమ్మతులకు గురికావడం వలన మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. గతంలో సేరిబయలు స్కీం కు మరమ్మతులు చేసిన పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు, కనుక ప్రస్తుతం అన్ని స్కీంలు పునరుద్దరించుటకు ప్రభుత్వం ద్వారా నిధులు సమకుర్చుటకు ప్రతిపదనలు రూపొందించమన్నారు. నిధులు మంజూరు అయిన వెంటనే టెండర్లకు పిలిచి మరమ్మతులు పూర్తి చేసి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నా 35 ఎత్తిపోతల పథకాలను ఉపయోగం లోకి తెచ్చి సాగునీటిని ఆయకట్టు కు అందించి తద్వారా ఆయకట్టు రైతులకు లబ్ది చేకూర్చుటకు డిపార్ట్మెంట్ ద్వారా సహకరిస్తామని అయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సేరిబయలు కిండంగి రైతులు, సర్పంచ్ కూడా శ్రీలక్ష్మీ,పీసా ఉపాధ్యక్షులు శరభ యువరాజు, కార్యదర్శి భూపాల్, టీడీపీ సీనియర్ నాయకులు,రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, దుంబేరి విశ్వనాథ్,కూడా నూకరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమ్మర్ శిక్షణ శిబిరాల నిర్వహణకు క్రీడా సంఘాలకు ఆహ్వానం

### జిల్లా క్రీడా ప్రాధికారిక అధికారి జగన్మోహన రావు

పాడేరు,ఏప్రిల్16,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (సాప్) ఆదేశాల మేరకు జిల్లా ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మే ఒకటవ తేదీ నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 50 సమ్మర్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహనరావు తెలిపారు. ఎనిమిది నుండి 14 ఏళ్ళ వయసు గల బాల బాలికలకు వివిధ క్రీడాంశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడానికి జిల్లాలోని క్రీడా సంఘాల ప్రతినిధులు, స్కూల్ గేమ్స్ కార్యదర్శుల నుండి ప్రతిపాదనలు శాప్ ఆమోదం కొరకు కోరారనీ ఎ.జగన్మోహన రావు తెలిపారు. ఆసక్తి గల క్రీడా సంఘాల ప్రతినిధులు, స్కూల్ గేమ్స్ కార్యదర్శులు ఈ నెల 17న మధ్యాహ్నం 3గం.కు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి అధ్యక్షతన వారి కార్యాలయంలో జరుగు సమావేశానికి హాజరు కావాలాని ఆయన కోరారు.

## 18న పాడేరు డివిజన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,ఏప్రిల్16,ప్రభాతవార్త

ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు పాడేరు డివిజన్‌లోని విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవి యన్ఎం అప్పారావు పేర్కొన్నారు.కావునా జి.మాడుగుల సబ్ స్టేషన్‌లో జి.మాడుగుల మండల హెడ్ క్వార్టర్ ఫీడర్ మరమ్మతులు నిమిత్తం జి.మాడుగుల, పాత జి.మాడుగుల, జి.మాడుగుల కొత్తూరు గ్రామాలకు పాడేరు సబ్ స్టేషన్ లోని పాడేరు మండల హెడ్ క్వార్టర్ ఫీడర్ మరమ్మతులు నిమిత్తం కలెక్టర్ బంగ్లా, ఎంఆర్ఎ ఆఫీస్, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలకు మరియు కొయ్యూరు సెక్షన్‌లో కేడి పేట సబ్ స్టేషన్‌లోని నాగాపురం ఫీడర్ మరమ్మతులు నిమిత్తం కొత్తబంగారంపేట, పరదేశిపాకలు, గుమ్మల్లపాలెం, రాజుపేట, బలుసు కూరపాకలు గ్రామాలకు అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవి యన్ఎం అప్పారావు కోరారు.

## ఊరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి : సర్పంచ్ పి.రామ్మూర్తి



డుంబ్రిగుడ, రూరల్, ఏప్రిల్16 ప్రభాతవార్త

మండలంలో గల కొల్లాపూటు పంచాయితీ పరిధి బల్యాగూడ గ్రామంలో స్థానిక సర్పంచ్ పి. రామ్మూర్తి, సెక్రటరీ జి.గురుమూర్తి సందర్శించి గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించిన నాడే మనమందరం ఆరోగ్యంగా ఉండడానికి సాధ్యపడుతుందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం సెక్రెటరీ మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరు చేసి విడివిడిగా ఉంచాలన్నారు. బహిరంగ ప్రదేశంలో మల్లవిసర్జన చెయ్యరాదన్నారు. ప్రతి ఒక్కరూ టాయిలెట్లు వినియోగించుకోవాలన్నారు. ఈ గ్రామానికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ అధికారులు ఓసిస్తున్నారని పేర్కొన్నారు. మన పంచాయితీని ఆదర్శవంతమైన పంచాయితీగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలన్నారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బి. సుందర్, పెస కమిటీ కార్యదర్శి కె.ప్రభుదాస్, వెలుగు సంస్థ సిఎఫ్ కే కొండలరావు, నేచర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ సింహాచలం, కస్తూరి కావ్య, గ్రామ పెద్ద కే.అప్పన్న, యూత్ సభ్యులు శంకర్, రాజు, పురుషోత్తం, రవి గ్రామస్తులు తత్తులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం. సర్పంచ్ పి.రామ్మూర్తి

డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్16, ప్రభాతవార్త



మండలంలోని కొల్లాపుట్టు పంచాయితీ పరిధి బిట్రగండ గ్రామంలో ఉన్న మినీ అంగన్వాడి కేంద్రం పనితీరును స్థానిక సర్పంచ్ పి.రామూర్తి, సెక్రటరీ గురుమూర్తి బుధవారం పరిశీలించారు. చిన్నారులకు, గర్భిణీ తల్లులకు అందుతున్న పౌష్టిక ఆహారాన్ని లబ్ధిదారులతో అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న అంగన్వాడి కార్యకర్త జె. అప్పలమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్, సెక్రెటరీ పాల్గొని మాట్లాడుతూ బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు అదనంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈనెల 8 నుంచి 22 తేదీ వరకు అన్ని అంగన్వాడి కేంద్రాలను( పోషణ పక్వాడ) కార్యక్రమం నిర్వహిస్తానన్నారు. అనంతరం గర్భిణులకి సీమంతం నిర్వహించి పాలు గుడ్లు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బి.సుందర్, ఉప సర్పంచ్ వి. భీమన్న లబ్ధిదారులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు, ఆశ్రమోన్నత పాఠశాల కూడా



రాజవొమ్మంగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మండలంలో రాజవొమ్మంగి ఒకటి, రెండు సచివాలయాలను, దూసరపాము, అమీనాబాద్ సచివాలయాలను బుధవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రతీ సచివాలయంలోని ఉద్యోగుల హాజరు, మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. రేషన్ కార్డు, క్రొత్తగా పింఛన్‌కు దరఖాస్తు దారులు ఎంతమంది సిద్ధంగా ఉన్నారని ఆన్లైన్ ప్రక్రియపై వెల్ఫేర్ అసిస్టెంట్లను ఆరా తీశారు. రాజవొమ్మంగి రెండు సచివాలయాల్లో ఏఎన్ఎంలు మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేయలేదని ఎమ్మెల్యే అడుగగా వ్యాక్సిన్‌కు ఉదయాన్నే వెళ్లిపోయారని సత్యవతి, గంగా భవాని తెలిపారు. దూసరపాము సచివాలయంలో మహిళా పోలీస్‌ను శక్తి యాప్ ఎంతమందితో చేయించారని ప్రసన్న అడగడం జరిగింది. అమీనాబాద్ సచివాలయాన్ని కూడా తనిఖీ చేశారు. అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో స్టోర్ రూమ్‌ను చూశారు. ఆర్వో ప్లాంట్ బాగు చేయించాలని, ఆట స్థలం కూడా అభివృద్ధి చేయించాలని విద్యార్థినులు కోరారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా అని విద్యార్థినులను ఎమ్మెల్యే అడగటం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మఠం విజయభాస్కర్, ఎంపీడీవో ఎల్.యాదగిరేశ్వరరావు, సిఐ సన్యాసి నాయుడు, ఎస్.ఐ.లు నరసింహమూర్తి, చిన్నబాబు, పంచాయతీ కార్యదర్శులు సంధ్యారాణి, లోవప్రసాద్, శిరీష, కొచ్చా రాంబాబు, సచివాలయ ఉద్యోగులు సుధీర్, చెక్కా రమేష్ జర్తా సత్యవతి, గంగాధర్, లోవ ప్రసాద్, భరద్వాజ్, లక్ష్మీప్రసన్న, ఏఈఓ భవాని, వీరబాబు, వార్డెన్ జర్తా వెంకటలక్ష్మి, చోడి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## పూదేడులో దోమలు మందు పిచికారీ ప్రారంభం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



బుధవారం మండలంలో మొదటిగా దోమలు నివా రణకు ఏ.సి.ఎం 5 శాతం మందు పిచికారీ పనులను లోదొడ్డి పంచాయితీ పూదేడు గ్రామంలో లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు ప్రారంభించారు. గ్రామంలో 84 గృహల్లో పిచికారీ పూర్తి అయ్యిందని డా.నాగార్జున, ప్రత్యేకాదికారి ఎల్. దేవమణి తెలిపారు. దోమలు మందు పిచికారీకి ప్రతీ ఒక్కరూ సహకరించాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, డా.నాగార్జున, సి.డి.పి.ఓ ఎల్. దేవమణి, సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ, ఎంపి హెచ్.ఇ ఓ కోసూరి లక్ష్మణరావు, ఎం.టి.ఎస్ సోమరాజురెడ్డి, హెచ్.వి.రమణ, ఏ.ఎన్.ఎం. లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు శ్యామ్యూల్, పద్దరాజు, రాంబాబు, గోవింద్, ఐ.సి.డి.ఎస్. సూపర్ వైజర్ అమ్మిరాజు, ఎం.ఎల్ హెచ్. పి.భవాని ఆశ వర్కర్లు మల్లేశ్వరి, పాల్గొన్నారు.

## పాడేరు ఏఎంసీ చైర్మన్‌గా మచ్చల మంగతల్లి నియామకం

పాడేరు, ఏప్రిల్16, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం బుధవారం సాయంత్రం రాష్ట్రంలో 30 మంది వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల పేర్లను ఖరారు చేస్తూ జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ఈ సారి కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ (ఏఎంసీ) పదవినీ భారతీయ జనతా పార్టీకి చెందిన మచ్చల మంగతల్లి పేరును ఖరారు చేస్తూ ప్రకటించింది. ఈ మూడవ విడత జాబితాలో కూటమి ప్రభుత్వం బిజెపికి పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయించింది. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మార్కెట్ కమిటీ చైర్మన్ల పదవులు జనసేన పార్టీకి నాలుగు చైర్మన్ పదవులు కేటాయించగా బిజెపికి ఒక్క పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కేటాయించి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 25 మంది టిడిపి నాయకులకు మార్కెట్ కమిటీ చైర్మన్లు కూటమి ప్రభుత్వం నియమించింది. గతంలో ప్రకటించిన ఏఎంసీ చైర్మన్ల ప్రకటనలో రంపచోడవరంకు కేటాయించగా ఈ సారి పాడేరు ఏఎంసీ చైర్మన్ బిజెపి కూటమి ప్రభుత్వం కేటాయించింది. చైర్మన్ మచ్చల మంగతల్లి కొయ్యూరు మండలానికి చెందిన వ్యక్తి.

## ఉన్నత పాఠశాలలో రూ.10 లక్షలతో వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు పూజ కార్యక్రమం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సురక్షిత తాగునీటికై మినరల్ వాటర్ ప్లాంట్ ఓ.ఎన్.జి.సి ఆధ్వర్యంలో రూ. 10 లక్షలతో ఏర్పాటుకు బుధవారం రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి భూమిపూజను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఓ.ఎన్.జి.సి రాజమండ్రి వారు ఎస్సీ, ఎస్టీ కాంపొనెంట్ ఆర్థిక సహాయంతో బోర్, మోటర్, షెడ్, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి. మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, విద్యాకమిటీ చైర్మన్ శ్రీనువాసు, ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ, ఓ.ఎన్.జి.సి కిరణ్, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనమిత్ర యాప్‌ను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మన మిత్ర యాప్ ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు ఇంటి నుండే పొందే అవకాశం ఉంటుందని డిజిటల్ అసిస్టెంట్ కె.లోవ ప్రసన్న అన్నారు. జడ్డంగి సచివాలయం వద్ద ఉపసర్పంచ్ లోతా దుర్గ అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో గ్రామసభ బుధవారం జరిగింది. పశువులు బీమాను ప్రతీ ఒక్క రైతు చేయించాలని పశు వైద్య సహాయకులు రమణ అన్నారు. బాల్య వివాహాలు నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని మహిళా పోలీస్ నాగమణి తెలిపారు. రైతు రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని, రసాయన ఎరువులు నివారణకు పచ్చి రొట్ట ఎరువులు కూడా వ్యవసాయ శాఖ ద్వారా పొందవచ్చునని వ్యవసాయ సహాయకులు ప్రవీణ్ వెల్లడించారు. జడ్పీటీసీ జ్యోతి మాట్లాడుతూ రేవటి పాలెం గ్రామంలో త్రాగునీటి పైపు లైన్ త్రవ్వడం వలన నీటి సమస్య ఏర్పడిందని అన్నారు. త్రాగునీటి పథకం ఉన్న వీధి వారు ఇంకో వీదికి నీరు వచ్చే సమయంలో కట్టి వేస్తున్నారని అన్నారు. రేవటిపాలెంలో డ్రైనేజీ పూడికతీత తీయాల్సి ఉందన్నారు. రేవటిపాలెంలో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు మాట్లాడుతూ యు.బి. కొలనీ రోడ్డు సమీప రైస్ మిల్లు ఏరియాలు నుండి వాల్మీకి నగర్ మీదుగా ప్రధాన రహదారి వరకూ డ్రైనేజీలు పూడికతీత పనులు వర్షాకాలం వచ్చే లోపు పూర్తి చేయాలని అన్నారు. పంచాయితీ వీధి కొళాయిలు నుండి ఇళ్లల్లో ట్యాంక్‌లకు నీరు ఎక్కించు కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకంలో మంజూరైన ఇళ్ళు నిర్మాణ పనులకు ఇచ్చే ప్రోత్సాహాన్ని ఇన్ ఛార్జ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణపతి వివరించారు. రేవటిపాలెంలో కొత్త త్రాగునీటి పథకం మంజూరైనదని ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందిస్తున్న సేవలను వర్కర్ చిన్నమ్ములు వివరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ వడుగుల జ్యోతి, ఉపసర్పంచ్ లోతా దుర్గ, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు భారంగి అనుదీప్, వాసంశెట్టి గంగా ధర్, చెక్కా పండుబాబు, పంచాయితీ కార్యదర్శి పి.నాగేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు కె.లోవ ప్రసన్న, ఎం.ఆనంద్ కుమార్, సి.హెచ్.నాగమణి, పి.మంగయ్యమ్మ, ప్రవీణ్ కుమార్, జి.రమణ, ఎం.దుర్గాదేవి, అంగన్‌వాడీ వర్కర్లు చిన్నమ్ములు, కనకరత్నం, జానకి, ఆశ వర్కర్లు, స్థానికులు, పాల్గొన్నారు.

## దారెల పంచాయితీ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### జిల్లా కలెక్టర్‌ను కోరిన దారేలా, సర్పంచ్, టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని దారెల పంచాయితీ సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి. పాండురంగ స్వామి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ పంచాయితీ వ్యాప్తంగా సిసి రోడ్లు మంజూరు చేయాలని పెద్దపేట గ్రామం నుండి కుమ్మరి పుట్టు జంక్షన్ వరకు తారు రోడ్డు నిర్మించాలని. గన్నేడ జంక్షన్ నుండి వనభసింగి పంచాయితీ టోంగి కోట గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని దారెల పంచాయితీ రంగేళిసింగి గ్రామం నుండి పెద్దగూడ పంచాయతీ పనస వరకు బీటు రోడ్ నిర్మించాలని అదేవిధంగా కిలగాడ ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నుండి దారెల గ్రామ పంచాయతీ కేంద్రం వరకు పాడైపోయిన రోడ్లను మరమ్మతులు చేయాలని గత వైసిపి ప్రభుత్వంలో పంచాయతీ అభివృద్ధి నోచుకోలేదని ఇప్పుడైనా కూటమి ప్రభుత్వంలో సిసి రోడ్లు బీట్ రోడ్లు ఇచ్చి అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి కోరారు. సీసీ రోడ్లో, బీటీ రోడ్లకు నిధులు కేటాయిస్తానని కలెక్టర్ దినేష్ కుమార్ హామీ ఇచ్చారని సర్పంచ్ పాండురంగ స్వామి తెలిపారు. దారెల క్లస్టర్ ఇన్చార్జి గడుతుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మేకల మృతి

హుకుంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



హుకుంపేట మండలం కాశీ రాజుపేట గ్రామంలో బుధవారం భారీ వర్షాలకు పిడుగు పడి6 మేకలు మృతి చెందింది. దీనికి సంబంధించిన వివరాల ప్రకారం మఠం పంచాయతీ కాసిరాజుపేట గ్రామానికి చెందిన పాంగి స్వామి అని గిరిజన రైతు పశువులను పంట పొలాలలో మేతకు తీసుకువెళ్లగా బుధవారం మధ్యాహ్నం గాలి వానలతో కూడీన భారీ వర్షం పడడంతో తన సమీపంలో ఉన్న మామిడి తోటలోకి పశువులు వెళ్లాయి ఇంతలో ఒక్కసారిగా మెరుపులతో కూడిన పిడుగు పడటంతో మామిడి చెట్టు కింద ఉన్న ఆరు మేకలు అక్కడకక్కడే మృతి చెందాయి. మేకల విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని మేకల మృత్యువాత పడడం వల్ల ఆర్థికంగా నష్టపోయామని ప్రభుత్వం వారు మాపై దయతో ఆదుకోవాలని కోరారు.

## జీవనోపాదులు మెరుగుదలతో మహిళలు ఆర్థిక ప్రగతి..

### మండల సమాఖ్య అధ్యక్షురాలు పి.బాలమ్మ



రాజవొమ్మంగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మహిళలు జీవనోపాదులు మెరుగుదలకు ఇటీవల మండలంలో నిర్వహించిన సర్వే ద్వారా అందించే తోడ్పాటుతో ఆర్థిక అభివృద్ధి చెందవచ్చునని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య సమావేశం బాలమ్మ అధ్యక్షతన జరిగింది. ఏ.పి.ఎం.రామాంజనేయులు మాట్లాడుతూ వన్‌దన్ వికాస్ కేంద్రాలు ద్వారా జీడిపిక్కలు కొనుగోలుకు ప్రణాళిక సిద్ధమైనదని అన్నారు. జీవనోపాదులు మెరుగుదలకు మండలంలో 205 మంది ఎన్యూమరేటర్లు 11,500 మంది మహిళలు ఆర్థిక ప్రగతికి జీడితోటలకు పెట్టుబడులు, గృహ నిర్మాణాలు, కిరాణా, పలు వ్యాపారాలకు రుణ తోడ్పాటు అందించాలని సర్వేలో తెలిపారని ఏ.పి.ఎం. అన్నారు. అప్పులు, వసూళ్లు, ఆరోగ్యం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏ.పిఎం. రామాంజనేయులు, మండల సమాఖ్య ప్రతినిధులు పప్పుల బాలమ్మ, సాగిన దేవి, ఎల్లం మంగ, సి.సి.లు ఎం.సుధాకర్, సి.హెచ్.వి.వి.సత్యనారాయణ, వి.కళ్యాణ చక్రవర్తి, కె.లక్ష్మి నారాయణ, ఎల్.లింగమ్మ, ఎల్.రామకృష్ణ, సిబ్బంది రాజశేఖర్, 50 మంది వి.ఓఏలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడిగా నైని సన్యాసినాయుడు

హుకుంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



హుకుంపేట మండలం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడుగా నాయన సన్యాసినాయుడు నైని సన్యాసినాయుడు మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారంనూతన కార్యవర్గం సభ్యులు ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడుగా నైని సన్యాసినాయుడు, ఉపాధ్యక్షురాలిగా బాడం ధనలక్ష్మి, ట్రెజరరిగా అల్లంగి బాలయ్య, కార్యవర్గ సభ్యులుగా బడ్నాయిని ఆసన్న, పురుసకారి మత్య కొండబాబు, శోభ సూర్య కుమారి, దొబ్బటి నారాయణమ్మ, గోమంగి శ్యామల, వంతల రామయ్యను ఎన్నుకోవడం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి.రామస్వామి, సేవమ్ ఉపాధ్యక్షులు మజ్జి సురేష్ కుమార్ మరియు ముత్యాంగి సుబ్బారావు, పాంగి కృష్ణ, మండలంలో గల ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ పాల్గొనడం జరిగింది.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



నర్సీపట్నం,ఏప్రిల్ 16,ప్రభాతవార్త

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం నర్సీపట్నంలోని షాపింగ్ కాంప్లెక్స్, సినిమా థియేటర్ల వద్ద అగ్నిమాపక అధికారి అప్పలస్వామి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరుగుతున్నప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫైర్ ఆఫీసర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరుస చోరీల కేసుల పరిష్కారంలో కీలక విజయాన్ని సాధించిన జిల్లా పోలీసులు : ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీసులు బుధవారం కోటవురట్ల మండలం, రాజుపేట జంక్షన్ వద్ద వరుసగా ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసారు. మొత్తం 23 కేసులలో దొంగతనమైన 63 తులాల బంగారం, 6.5 తులాల వెండి, రూ.15వేల నగదు, మొత్తం సుమారు రూ.63 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో 5 గురు నిందితులను అరెస్ట్ చేసి, ఒక జువెనైల్‌ను జువెనైల్ హోమ్‌కు తరలించారు. ఈ నిందితులు అనకాపల్లి జిల్లాలోని తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ, రాత్రి వేళ దొంగతనాలకు పాల్పడేవారు. వారి ఆధారంగా, నేరాల చరిత్రతో పాటు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంలో పోలీసుశాఖ విజయవంతమైంది. నిందితుల వివరాలు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు. ప్రధాన నిందితుడు పోలమరిశెట్టి దుర్గాప్రసాద్ (24), రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం, బీశెట్టి లోకేష్ (23) రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం యల్లపు భూపతి (20) రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం. మడుతూరి సూర్య (21) రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం, దొడ్డి ఆది బాబు (38) మునగపాక మండలం, ఒక జువనైల్ రాజుపేట గ్రామం, కోటవురట్ల మండలం, ప్రధాన నిందితుడు పోలమరశెట్టి దుర్గాప్రసాద్, చిన్ననాటి నుంచి తండ్రి మృతి కారణంగా జులాయిగా తిరుగుతూ, చెడు వ్యసనాలకు బానిసై, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చర్యలకు లోనై తన స్నేహితులతో కలసి ఈ చోరీలకు పాల్పడ్డాడు. దొంగలించిన బంగారాన్ని మునగపాక మండలంకు చెందిన దొడ్డి ఆది బాబుకు అప్పగించినట్టు విచారణలో వెల్లడైంది. సదరు దొడ్డి ఆదిబాబుపై ఇప్పటికే 9 మోటార్ సైకిల్ దొంగతనాల కేసులు ఉన్నట్లు గుర్తించబడిందని చెప్పారు. అలాగే కోటవురట్ల-6, నర్సీపట్నం రూరల్-3, మాకవరపాలెం-3, కశింకోట-3, రోలుగుంట-2, బుచ్చెయ్యపేట-2, యలమంచిలి రూరల్ -2, యలమంచిలి టౌన్-1, నాతవరం-1, మొత్తం 23 కేసులు నమోదు అయ్యారని తెలిపారు. ఈ కేసును జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, దిశానిర్దేశనలో, అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన రావు పర్యవేక్షణలో, సెంట్రల్ క్రైం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో, క్లూస్ టీం, ఐటీ కోర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఛేదించడం జరిగిందని తెలిపారు. కేసు దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె.అప్పలనాయుడు, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రామకృష్ణా, కోటవురట్ల ఎస్సై ఎస్.రమేష్, సిసిఎస్ ఎస్సై పి.రమేష్ ఇతర అధికారులు, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపురాజుపేటలో భూముల రీ సర్వే



చోడవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

చోడవరం మండలం రాయపురాజుపేట గ్రామంలో భూములు రీ సర్వే బుధవారం ఉదయం ప్రారంభించారు. భూ సమస్యలు ఏమన్నా ఉన్నా వెంటనే తెలియజేయాలని అలాగే సర్వే చేసిన భూములకు క్రొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా ఆఫీసర్ బి.వెంకన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, సర్పంచ్ బొడ్డేడ రామనాయుడు, వీఆర్వో, ఆర్ఐ, సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

## మూలపేటలో ప్రారంభమైన ఉపాధి హామీ పనులు

అనకాపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మూలపేట గ్రామంలో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ కార్యదర్శి కాళ్ల చంద్రమోహన్, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు కాండ్రేగుల గాంధీ, ఆధారి జనార్ధనరావు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముహూర్తం చేసి ప్రారంభించారు. సందర్భంగా ఈ కార్యక్రమంలో దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి పనుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధితోపాటు అందరికీ ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీశెట్టి గంగపృలనాయుడు, కూటమి నాయకులు శరగడం నాగేశ్వరరావు, బీశెట్టి నాగేశ్వరరావు, కాండ్రేగుల నాని, ఎల్లపు రాజేశ్వరరావు, బొడ్డేటి చెల్లాయి నాయుడు, దొడ్డి గోవిందు, శరడం లీల, ఎల్లపు ఝాన్సీ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షోత్సవాలు..



ఎలమంచిలి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదారల అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షుడు వసంతవాడ దిన్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిన్ బాబు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షోత్సవాలు ముఖ్య ఉద్దేశం గర్భిని స్త్రీలు గర్భం దాల్చిన నుంచి రెండు సంవత్సరాలు వరకు వారు తీసుకునే పోషక ఆహారంపై అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని, ఈ విధంగా పోషకాహారం తల్లులకు అందించడం మూలంగా ఉవ్వకాయం లేదా బరువు తక్కువ పిల్లలు పుట్టడం అనారోగ్యాలతో కొట్టడం లాంటివి జరగకుండా సంపూర్ణ ఆరోగ్యంతో శిశువులు జన్మిస్తారని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అంగన్వాడీలను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే అంగన్వాడీలపై దృష్టి పెట్టి వాటిని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ, పోషణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాంబిల్లి మండలం వైస్ ప్రెసిడెంట్ అందుకూరి ప్రసాద్, అంగన్వాడి సూపర్వైజర్లు ఎస్వీఎస్ రాణి, మాలతి దేవి, కెవికె శైలజ, ఓం శాంతి ట్రస్ట్, దిమిలి పీహెచ్సీ నుండి సూపర్వైజర్ సిహెచ్ ధర్మరాజు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## బాట జంగాలపాలెం, నారపాడు పంచాయితీలలో పర్యటించిన ఎంపీడీవో పి.పద్మజ

సబ్బవరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



సబ్బవరంమండలంలోని బాట జంగాలపాలెం, నారపాడు పంచాయతీలలో ఎంపీడీవో పి. పద్మజ పర్యటించి జరుగుతున్న పనులను సంపద తయారీ కేంద్రాన్ని, ఉపాధి హామీ పనులను, గోకులం షెడ్లను పరిశీలించారు. అలాగే మన మిత్రసర్వే కార్యక్రమాలను పరిశీలించారు. అలాగే నీటి తొట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన లారీ..



ఎలమంచిలి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

నియోజకవర్గ రాంబిల్లి మండలం వెంకటాపురం సమీపంలో లారీ అగ్నికి పూర్తిగా దగ్ధమైనట్లు అగ్నిమాపక అధికారి డి.రాంబాబు తెలిపారు. రాంబాబు తెలిపిన వివరాలు ప్రకారం వెంకటాపురం సమీపంలో ఎలవంచిలి వైపు వస్తున్న లారీ ఒక్కసారిగా క్యాబిన్ లోంచి మంటలు చెల్లరేగాయని లారీని రోడ్డు పైనే నిలుపుదల చేసి తమకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చామని అగ్నిమాపక అధికారులు తెలియజేశారు. ప్రమాదం గల కారణాలు తెలియాల్సిందని తెలిపారు.

## మందు బాబులతో నష్టపోతున్న సరుగుడు రైతులు

### జెడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు

గొలుగొండ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



బహిరంగ ప్రదేశాల్లో మందుబాబుల విచ్చల విడితనంతో సరుగుడు రైతులు తీవ్ర నష్టాన్ని చూస్తున్నారని జిల్లా పరిషత్ సమావేశంలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు ప్రస్తావన తీసుకువచ్చారు. సర్వసభ్య సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తి సాంప్రదాయ వ్యవసాయాలతో రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో వాణిజ్య పంటలపై మొగ్గు చూపుతున్నారని అన్నారు. దీంతో రైతులు సాగు చేసుకుంటున్న సరుగుడు తోటలకు అగ్ని ప్రమాదం పొంచి ఉందని ఈ పంటని నష్టపరిహారం మందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మందుబాబులు మద్యం పార్టీలు చేసుకునేందుకు సరుగుడు తోటలనే ఎంచుకుంటున్నారని దాంతో అక్కడ జరిగే విచ్చల విడితనం అగ్ని ప్రమాదాలకు దారితీస్తుంది అన్నారు. ఈ అంశంపై అధికార పార్టీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రస్తావన మంచిదే కానీ వాణిజ్య పంట కావడంతో ఈ పంటకు నష్టపరిహారం ఇప్పటివరకు ఇవ్వలేదని బదులిచ్చారు. ఈ అంశాన్ని అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావని తీసుకువచ్చి తగిన పరిష్కారం చూపేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామని అన్నారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ కూడా తెలియజేసినట్లు జడ్పిటిసి తెలిపారు. ఆకతాయిగా వ్యవహరిస్తున్న మందుబాబులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టి కూడా తీసుకెళ్లి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరమన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై ముంచంగిపుట్టు మండలంలో గిరిజన రైతులకు అవగాహన, చైతన్య కార్యక్రమం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ కొండపడ, దోడిపుట్టు పంచాయతీ కేంద్రంలో బుధవారం ఆయా గ్రామాల్లో గల గిరిజన రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.శ్రీనివాస్‌బాబు ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయం విస్తరణలో భాగంగా నవధాన్యాలు రైతు చేత పొలంలో చల్లించి దాని లాభాలు వంటి అందాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవధాన్యాలు వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే పద్ధతి రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో రైతులు చేపడుతున్న సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. దోడిపుట్ గ్రామంలో సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమంలో రైతులకు విత్తన గుళికలు తయారుచేయు విధానంపైన, వివిధ రకాల విత్తనాలతో ముందస్తు తొలకరిలో ఆరుతడి విత్తనాలు వెదజల్లే పద్ధతి గురించి, ఆయా విత్తనాలు చల్లటం వల్ల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో రైతులకు వివరించారు. రైతు స్థాయిలో అమలుచేస్తున్న విధానాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లా సేంద్రీయ వ్యవసాయ మేనేజర్ రామ్మోహన రావు, జిల్లా అదనపు సేంద్రీయ వ్యవసాయ మేనేజర్ భాస్కరరావు, మండల కోఆర్డినేటర్ ఆనంద్ మండల వ్యవసాయాధికారి ఎం.శ్రీనివాసబాబు, సేంద్రీయ వ్యవసాయ మండల కోఆర్డినేటర్ ఆనంద్, సేంద్రీయ వ్యవసాయ మెంటార్‌లు స్వామి నాయుడు, సూర్యనారాయణ, గ్రామ ఉద్యాన సహాయకులు, మోహన్, గ్రామ స్థాయి ఐసి.ఆర్.పిలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చౌడుపల్లి సుబ్రహ్మణ్యస్వామి జాతర విజయవంతం చేయాలి



చింతపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మండలంలోని చౌడుపల్లి గ్రామ పంచాయతీలో ఈనెల 19 నుంచి నిర్వహించే సుబ్రహ్మణ్యస్వామి జాతరను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, టీడీపీ నేత దేపూరి వెంగళయ్య అన్నారు. బుధవారం స్వామివారి ఆలయంలో జాతర పోస్టర్లను ఉత్సవ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈసం దర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, టీడీపీ నేత మాట్లాడుతూ ఈనెల 22 తేదీ వరకు జాతర జరుగుతుందన్నారు. ప్రతి రోజు స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకలు, కుంకుమార్చన, హోమం జరుగుతాయన్నారు. అలాగే నాలుగు రోజులు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశా మన్నారు. భక్తులు స్వామివారి జాతరను జయప్రదం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యుడు సరమండ తిలక్, యువత పాల్గొన్నారు.

## శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయంలో పతంజలి శ్రీనివాస్‌కు సత్కారం

పాడేరు, ఏప్రిల్16, ప్రభాతవార్త



ఆంధ్రా ఊటీ అందాల అరకులోయలో అద్భుతం చేసిన పతంజలి శ్రీనివాస్‌కు మన్యం ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయం లో ఆలయ కమిటీ ఆదేశాలు మేరకు ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్టగల్లి సుబ్బారావు మాట్లాడుతూ మహా సూర్య వందనాల్లో స్థానిక గిరిజన విద్యార్థులు సత్తాచాటి అల్లూరి జిల్లాకు ప్రపంచ రికార్డ్ సొంతం చేసుకునేలా ప్రయత్నించిన పతాంజలి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్‌కు అధికార యంత్రాంగానికి ముఖ్యంగా సుమారు ఐదు గంటలు ఏకతాదిగా మైదానంలో నించొని అవార్డు కైవసం చేసుకునే ప్రయత్నంలో సాహసం చేసిన ప్రతి విద్యార్థి విద్యార్దినికి యోగా గురువు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు సుబ్బారావు తెలియజేశారు. ఈ సందర్భంగా యోగ గురువు పతాంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ అరకులోయ డిగ్రీ కళాశాల మైదానం ఈ ఘట్టానికి వేదికగా నిలిచి ఈ కార్యక్రమనికి ముందు ఉండి నడిపించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ధన్యవాదాలు అయన తెలియజేశారు. మూడు నెలల కష్టానికి ఫలితం లభించిందనీ అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన అధికార యంత్రాంగానికి డిడి, స్కూల్ టీచర్స్, హెడ్మాస్టర్స్, ప్రిన్సిపల్,లకు ముఖ్యంగా పిల్లలకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు.ఐదు మండలాల పరిధిలోని గిరిజన విద్యాలయాలకు చెందిన 21,850 మంది విద్యార్థులు ఉత్సాహంగా 108 సూర్య నమస్కారాల కార్యక్రమంలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారి దయతో ఇంతటి విజయాన్ని సాధించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆలయ సమక్షంలో సత్కరించడం చాలా సంతోషకరమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో అలా ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ, పాడేరు మేజర్ పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉత్సవ కమిటీ ప్రశాంత్, కె.జె.రాణి, గుమాస్తా సత్యనారాయణ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## వీడిన మిస్టరీ

### -యువకుడు మిస్సింగ్ కేసును ఛేదించి పోలీసులు -హత్య కేసు తల్లి, కొడుకు అరెస్ట్

### -వివరాలను వెల్లడించిన: డీఎస్పీ షెహబాజ్






అనంతగిరి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మండలంలోని గుమ్మకోట పంచాయితీ కంచాల గుమ్మి గ్రామంలో ఈనెల 11 తేదీన జరిగిన హత్య కేసులో తల్లి, కొడుకును అరెస్ట్ చేశామని, డీఎస్పీ షెహబాజ్ తెలిపారు.. హత్యకు సంబంధించిన వివరాలను అరకు సీఐ హిమగిరి, అనంతగిరి ఎస్ఐ శ్రీనివాసరావుతో ఆయన వెల్లడించారు. బింపోల్ పంచాయితీ తరమానవలస గ్రామానికి చెందిన మృతుడు కందుల లక్ష్మణ్‌రావుకు గుమ్మకోట పంచాయితీ కంచాలగుమ్మి గ్రామానికి చెందిన గెమ్మల లక్ష్మికి గత ఐదేళ్లు వివాహేతర సంబంధాలు ఉన్నాయి. అయితే ఈనెల 11న శుక్రవారం రాత్రి ఆమెను కలిసేం దుకు మృతుడు కందుల లక్ష్మణ్ రావు కంచాలగుమ్మి గ్రామానికి వెళ్లగా గెమ్మెల లక్ష్మిని బలవంతం చేయబోయాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవజరిగింది. అదే సమయంలో ఆమె కర్రతీసుకొని మృతుడు లక్ష్మణ్ రావు తలపై బలంగా కొట్టి, పక్కనున్న రాయితో కూడా మోదింది. అక్కడితో ఆగకుండా ఆమె పెద్ద కుమారుడు గెమ్మెల లక్ష్మణ్ రావు, సాయంతో మేకలకు కట్టే కన్నెతోనే లక్ష్మణ్ రావు మెడకు చుట్టి బిగించడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.. అదేరోజు రాత్రి గుమ్మకోట సమీపంలోని తుప్పల్లో మృతదేహాన్ని పాతిపెట్టారు. కందుల లక్ష్మణ్‌రావు అనే యువకుడు మిస్సింగ్‌పై పోలీసులకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయగా హత్య జరిగినట్టుగా గుర్తించి, బుధవారం కంచాలగుమ్మి వెళ్లి, హత్యకు పాల్పడిన తల్లి, కొడుకును అరెస్ట్ చేసి, మృతదేహాన్ని పాతిపెట్టిన స్థలాన్ని వచ్చి, వైద్యాధికార్లు, రెవిన్యూ, సమక్షంలో మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. తల్లి, కొడుకుని కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ నిమిత్తం తరలించారు.



## పంచాయితీ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ఓపెన్ చేసిన జడ్పిటిసి శిరసం సత్యవేణి పెద్ద అబ్బు

దేవీపట్నం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం చిన్న రమణయ్య పేట గ్రామంలో పంచాయతీ నిధులతో సత్యసాయిబాబా వాటర్ ట్యాంక్ ఓపెన్ చేసిన జడ్పిటిసి శిరసం సత్యవేణి పెద్ద బ్బు సర్పంచ్ మడకం దుర్గ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఊబకాయం కలిగిన పిల్లల సంరక్షణపై అవగాహన: సీడీపీఓ ఎల్.దేవామణి

రాజవొమ్మంగి, ఏప్రిల్16, ప్రభాతవార్త



పిల్లల్లో వచ్చే ఊబకాయతత్వం నివారణపై ప్రజలకు సి.డి.పి.ఓ దేవమణి అవగాహన కల్పించారు. ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా బుధవారం లోదొడ్డి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఊబకాయలతో ఉన్న పిల్లలకు సాధారణ పిల్లలకు మధ్య గల వ్యత్యాసాన్ని సి.డి.పి.ఓ వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. సహజంగా దొరికే ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు మొదలైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎల్.దేవమణి, సూపర్‌వైజర్ బి.అమ్మిరాజు, బి.పి. ఏ సోనీ, అంగన్వాడి కార్యకర్తలు బి.సత్యవేణి, వి.గంగ భవాని, ఎల్.లోవ కుమారి పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడుల్లో ఒక వ్యక్తి అరెస్టు - మరొక వ్యక్తి పరారీ



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసు బుధవారం తమ సిబ్బందితో కలసి ముందుగా అందిన సమాచారం మేరకు గుంటపల్లిలో దాడులు నిర్వహిం చారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులు ఒక ద్విచక్ర వాహనంపై 30 లీటర్ల నాటుసారాతో రావడం గమనించి వారిని నిలుపుదల చేయగా వారిలో గుంటపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అధికారులను తప్పించుకొని పారిపోయాడు. మంగవరం గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోనికి తీసుకొని వీరిద్దరిపైనా కేసులు నమోదు చేశారు. పారిపోయిన వ్యక్తి గురించి అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ కేసులో 30 లీటర్ల నాటుసారా, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వ్యక్తిని రిమాండ్ నిమిత్తం యలమంచిలి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు తరలించారు. ఈ దాడుల్లో పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు, హెడ్ కానిస్టేబుల్ బి రమణ, కానిస్టేబుళ్లు డి.నాగ శంకరరావు, ఎస్ త్రివేణి పాల్గొన్నారు.

## బాణసంచా పేలుడు ప్రమాద బాధితులను పరామర్శించిన ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్నంలో బాణసంచా పేలుడు ప్రమాదంలో గాయపడి విశాఖ కేజీహెచ్, మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర బుధవారం పరామర్శించారు. ముందుగా కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులు నాగరాజు, రేలంగి సారాన్ని, రేలంగి సంతోష్, సంగరాతి శ్రీనులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని కేజీహెచ్ సూపరింటెండెంట్ శివానందంకు సూచించారు. వైద్య సేవలు అందించడం విషయంలో రాజీ పడొద్దు అని కోరారు. అనంతరం మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న మడగాల జానకిరామ్, గోవిందులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి ఇంకా కుదుట పడలేదని వారి ఆరోగ్యం కుదుటపడేందుకు మరి కాస్త సమయం పట్టే అవకాశం ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆసుపత్రి సిబ్బందితో బాధితులకు అందించే వైద్యంపై ప్రత్యేకంగా అందించే వైద్యంపై చర్చించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని బాధిత కుటుంబీకులకు భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలను పొందండి : డా.వి.ప్రమీల



రాజవొమ్మంగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సేవలను పొందాలని డా.వి.ప్రమీల ప్రజలకు తెలియజేస్తున్నారు. మూలశంఖ, గ్యాస్ట్రిక్, చర్మవ్యాధులు, జలుబు, దగ్గు, ఆయాసం, రక్తహీనత, అజీర్ణం, దీర్ఘకాలిక నొప్పులతో బాటు అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇస్తామని అన్నారు. మూలశంఖ వ్యాధి నివారణకు మైదాన ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడ వైద్యసేవలను పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో పై.హెచ్.సి డా.నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ అమృతేశ్వర నాట్య అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు గజ్జ పూజ కార్యక్రమం

నర్సీపట్నం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



నర్సీపట్నం శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో బుధశారం శ్రీ అమృతేశ్వర నాట్య అకాడమీకి సంబంధించిన విద్యార్థినులకు గజ్జ పూజా మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూజా కార్యక్రమాల అనంతరం చిన్నారులు శాస్త్రీయ నఅత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా సీనియర్ నాట్య ఉపాధ్యాయుడు ధనం మాస్టర్ విద్యార్థినులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం అమృతేశ్వర నాట్య అకాడమీ టీచర్ ఉమాదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల తల్లిదండ్రులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## పేట మార్కెట్ యార్డ్ చైర్మన్ 'దేవర'కు ఘన సత్కారం!



నక్కపల్లి, ఏప్రిల్ 16, పభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితు లైన మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణను జిల్లా యాదవ సంఘం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్ర మంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్నికాన బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాస్ యాదవ్, కరక సోమునాయుడు, బార్ణికాన నరసింహ మూర్తి, పంచదర్ల సూరిబాబు, వియ్యపు చిన్న, సారిపల్లి జోగినాయుడు, వియ్యపు సింహాచలం, పంచదార్ల కన్నరావు, కోన అప్పలరాజు, బూర సోము నాయుడు, వియ్యపూ సూర్యచంద్ర, పుర్రె శ్రీనివాసరావు, సీర వెంకటరావు, రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**

**REDEMPTION NOTICE**

టు:
**ఋణగ్రహీత:** శ్రీ వెంపల జై ప్రశాంత్, తండ్రి: వెంపల శ్రీనివాసరావు, డి.నెం 9-2-155, పెంటయ్యనగర్, గాజువాక.
**సహ-ఋణగ్రహీత:** వెంపల శ్రీనివాసరావు, తండ్రి: వి. రంగనాయకులు, డి.నెం 9-2-155, పెంటయ్యనగర్, గాజువాక.
**హామీదారు:** శ్రీ వెంపల ఆదిత్య రంగనాథ్, తండ్రి: వెంపల శ్రీనివాసరావు, డి.నెం 9-2-155, పెంటయ్య నగర్, గాజువాక.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

కెనరా బ్యాంక్, చెట్టివానిపాలెం బ్రాంచ్ (0894) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ శ్రీ వెంపల జై ప్రశాంత్ వారిని బకాయి **రూ. 15,05,636.60 (అక్షరాల పదిహేను లక్షల ఐదు వేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయలు మరియు అరవై పైసలు)** మరియు వడ్డీలో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, చెట్టివానిపాలెం బ్రాంచ్ అధీకృత అధికారి **22-10-2024 తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. **26-12-2024** న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.01-01-2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **22-10-2024** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి **రూ. 15,05,636.60 (అక్షరాల పదిహేను లక్షల ఐదు వేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయలు మరియు అరవై పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం/అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**స్థిరాస్తి వివరములు**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గాజువాక, చినగంట్యాడ, గాంధీనగర్, సర్వే నెం.147/4ఎ, 139/13ఎ నందు 951.5 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా స్థలం 31.41 చ॥గ॥లతో అందులోని "గోల్డెన్ టవర్స్" గ్రౌండ్ ఫ్లోర్‌లోని వెంపల ఆదిత్య రంగనాథ్ పేరున గల రెసిడెన్షియల్ యూనిట్ నెం.జి-6. **హద్దులు: తూర్పు:** పదా రోడ్డు యొక్క స్థలం, **పడమర:** ఎ విజయ కుమారి మరియు ఇతరుల యొక్క ఖాళీ స్థలం, **ఉత్తరం:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కె అప్పన్న యొక్క ఖాళీ స్థలం. **గ్రౌండ్ ఫ్లోర్‌లోని యూనిట్ నెం.జి6 కు హద్దులు: తూర్పు:** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **పడమర:** ఉమ్మడి వరండా మరియు మెట్లు, **ఉత్తరం:** శూన్యాకాశం మరియు లిఫ్ట్, **దక్షిణం:** ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

తేది: 10-04-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## సీఎం చంద్రబాబు నాయుడును కలిసిన బంగార్రాజు



నెల్లిమర్ల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాల యంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమస్యలపై ముఖ్యమంత్రికి వివరిం చిన్నట్లు బంగార్రాజు తెలిపారు. ఇందుకు చంద్రబాబు సానుకూలంగా స్పందించి కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని న్యాయ పరమైన సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కారం చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తానని సీఎం భరోసా ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి నిత్యం కార్యకర్తలతో ప్రజలతో మమేకం కావాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపునిచ్చారని బంగార్రాజు వివరించారు.

## బర్ల లలితను అభినందించిన మంత్రి నారా లోకేష్

నెల్లిమర్ల ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బైపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులలో టాపర్‌గా నిలిచిన నెల్లిమర్ల సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బర్ల లలితను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. విజయవాడ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన షైనింగ్ స్టార్స్ 2025 కార్యక్రమంలో లలితను మంత్రి అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ రాలుగా నిలిచిన లలితను కళాశాల ప్రిన్సిపాల్ మధ్య సత్యనారాయణతో పాటు అధ్యాపకులు అభినందించారు.

## సెంచూరియన్‌లో రోబో తాన్ 2కె 25

నెల్లిమర్ల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో బుధవారం -రోబోతాన్ 2కె25 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాయత్రి విద్యా పరిషత్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ కె. దర్వేకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కి సంబంధించిన కోర్సులకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రాజెక్టుల మూల్యాంకనం చేసి బాగున్నాయని కితాబునిచ్చారు. అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్వీఎస్కె దీపక్ కుమార్ కన్వీనర్‌గా వ్యవహరించారు. డీన్ డాక్టర్ సన్నీ డయాల్, ప్రొఫెసర్ పీవీస్వీ రమణారావు, ప్రొఫెసర్ శ్రీనివాసరావు, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణానికి ఫుల్ ఛార్జ్ కమీషనర్‌గా కృష్ణారావు రాక

సాలూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

సాలూరు మున్సిపాలిటీ ఇన్చార్జ్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.వరప్రసాద్ కు ఉద్వాసన పలుకుతూ ఫుల్ ఛార్జ్ కమిషనర్ గా డీటీవి కృష్ణారావును నియ మిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం మున్సిపల్ స్టేఫే తెలియజేసిన సమాచారం ప్రకారం ఏలూరు డెవలప్మెంట్ అథారిటీలో విధులు నిర్వహిస్తున్న కృష్ణారావును సీఎంఒ కార్యాలయంలో డిప్యూటేషన్ నియమించారని తెలిపారు. ఇదిలా ఉంచితే మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సిఫార్సుపై కృష్ణారావును ఇక్కడ రెగ్యులర్ కమిషనర్‌గా నియమించారని అలాగే ఒకటి రెండు రోజుల్లో సాలూరు పట్టణ కమిషనర్‌గా బాధ్యత లు స్వీకరిస్తారని అధికార బోగట్టా. కొత్త కమీషనర్ రాకతో అయినా అధ్వాన్నంగా ఉన్న పట్టణ అభివృద్ధి అలాగే పారిశుధ్యం గాడిలో పడుతుందా లేక ఇంతకు ముందు పరిస్థితి కొనసాగుతుందా అని కొన్ని రోజులు వేచిచూడాలి మరి అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కొత్తవి ప్రారంభించలేదు-పాతవి చాలడంలేదు...

శృంగవరపుకోట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

కొత్తవి ప్రారంభించలేదు పాతవి చాలడంలేదు. ఇది మండలంలోని బొడ్డవర, పెదఖండేపల్లి, కిల్తంపాలెం పంచాయతీల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయాల దుస్థితి. ఆయా పంచాయతీల్లో సుమారు 46లక్షల రూపాయలతో నూతన సచివాలయాలను ఏర్పాటు చేశారు.సచివాలయాలు ఏర్పాటు చేసి దాదాపు ఆరు నెలలు కావస్తోంది. గతంలో ఉన్న పంచాయతీ కార్యాలయాల్లోనే ప్రస్తుతం సచివాలయం సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అప్పట్లో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యాలయాలు చిన్న స్థాయి భవనాలు కావడంతో ప్రస్తుతం సచివాలయం సిబ్బంది ఎక్కువగా స్థాయిలో ఉండడంతో పంచాయతీ కార్యాలయాలు ముందుగా సిబ్బందితోనే కిక్కిరిసి పోతున్నాయి. ఇక విధులు నిర్వాహణలో సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా సచివాలయాల్లో పలు రకాల పనుల కోసం అలాగే సమస్యలను విన్నవించుకునేందుకు ఆయా పంచాయతీ కార్యాలయాలకు వెలుతున్న ఆయా పంచాయతీల ప్రజలు అక్కడ తగిన సౌకర్యాలు లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నట్లు సమాచారం. మరి ప్రజా ప్రతినిధులు అధికారులు సచివాలయాలు,రైతు బరోసా కేంద్రాల ప్రారంభోత్సవాలకు ఏమేరకు చర్యలు తీసుకుంటారో చూడాల్సిందే.



## ప్రకృతి పంటలను వేయండి..

కొత్తవలస, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ సంస్థ ద్వారా గనిశెట్టిపాలెం గ్రామంలో భుదవరం ఎపి ఎం(ఎఫ్.పి.ఓ.) వెంకట రమణ ఆధ్వర్యంలో అవగహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నువ్వులు, చిరుధాన్యాలు పంటలో నవ ధాన్యాల పంట సాగు గురించి రైతులకు అవగాహన కల్పించి కేజీ నర (1.1/2) నవధాన్యాల (12 రకాల విత్తనాలు) ప్యాకెట్టు వంద రూపాయలకు, మొత్తం 130 కిట్లు ఇవ్వటం జరిగింది. కుటుంబ అవసరాలకు ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవచ్చు, పచ్చిరొట్ట పైర్లను పశుగ్రాసంగా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ శ్రావ్య, గ్రామ సంఘం అధ్యక్షురాలు, ఐసిఆర్పిలు లక్ష్మి, వరలక్ష్మి, కోమలత, ఫార్మర్ మహిళా రైతులు హాజరయ్యారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

చీపురుపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



గృహ సముదాయాలు అపార్ట్మెంటుల్లో నివసించే వారు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి అగ్నిమాపక శాఖ అధికారి డి.హేమ సుందర్రావు కోరారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణ పరిధిలోని కొత్త గౌడ వీధి అపార్ట్మెంట్ సమీపంలో అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తూ సిబ్బందితో డెమో నిర్వహించారు. ప్రమాదాలు సంభవించే సమయంలో ప్రత్యేకించి గ్యాస్ లీక్ ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాల సమయంలో పాటించాల్సిన సూచనల కోసం నివాసితులకు అవగాహన కల్పించి వివరించారు. చీపురుపల్లి అగ్నిమాపక కేంద్ర అధికారి డి.హేమ సుందర్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలిబాటన కార్మికుల నిరసన..

చీపురుపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



చీపురుపల్లి మండలం కర్లాం గ్రామం నుండి చీపురుపల్లి పట్టణ పరిధి శివాలలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు సుమారు పది కిలోమీటర్లు కాలిబాటన నడుస్తూ కర్లాం శ్రీ వెంకటరమణ పౌల్ట్రీలో పనిచేస్తున్న కార్మికులు బుధవారం నాడు కాలిబాటను నడుస్తూ నిరసన తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సామూహిక రాయబారం పేరుతో పాదయాత్ర నిర్వహించి వారి సమస్యలను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ కార్యదర్శి కిమిడి మల్లి నాయుడుకు వినతిపత్రం ద్వారా అందజేశారు. మండలంలోని కర్లాం గ్రామంలో గల శ్రీ వెంకట రామ పౌల్ట్రీస్ కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. పౌల్ట్రీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 8వ తేదీ నుంచి నిరసన తెలియజేస్తున్నప్పటికీ యాజమాన్యం కనీసం పట్టించుకోకపోవడంతో ఇటువంటి కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు కార్మికులు వివరించారు. ఆయన స్పందిస్తూ రెండు మూడు రోజులలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు వెనుదిగారు. నాయకులు టివి రమణ, ఏ.గౌరినాయుడు, ఐ.గురునాయుడు, టి.ఈశ్వరరావు, సూరిబాబు, గొల్లబాబు, పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రి వితరణ

కురుపాం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) లో భాగంగా విశాఖపట్నం మహాత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రి యాజమాన్యం కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రెండు లక్షలు రూపాయలు విలువైన వాటర్ కూలర్లు, లైబ్రరీ రాక్స్ అందజేశారు. బుధవారం ఆసుపత్రి ఎండీ డా.వూన్న మురళీ కృష్ణ రెండు కూలర్లు నాలుగు లైబ్రరీ రాక్స్‌ని ప్రధానోపాధ్యాయులు తోట శంకర రావుకి అందజేశారు. గతంలో ఈరోజు ఆసుపత్రి యాజమాన్యం ఇదే పాఠశాలకు లక్ష రూపాయలు విలువైన కంప్యూటర్, ఇన్వెర్టర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బెహరా దివాకరేశ్వర రావు, ఉపాధ్యాయులు ఆకుల జగదీశ్వర రావు, బరాటం లక్ష్మి ప్రకాష్ పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా దేశం పార్టీ..

చీపురుపల్లి, ఏప్రిల్ 16,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగానే ఉంటుందని ఆ పార్టీ కార్యదర్శి కిమిడి మల్లికి నాయుడు అన్నారు. బుధవారం చీపురుపల్లి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్త అధినేత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి కార్యకర్తలు తీసుకువచ్చిన అవినీతలను మల్లిక నాయుడు స్వీకరించారు. వారితో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఇటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజా సంక్షేమమే ప్రధాన విధిగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తుందని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన వివరించారు. రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిధి. అలాంటి కార్యకర్తకు ఏ కష్టమొచ్చినా అండగా నిలుస్తామన్నారు. పార్టీకి ఊపిరైన కార్యకర్తలకి వెన్నంటే తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కాము నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 576 మద్యం బాటిల్స్, 80 లీటర్ల నాటు సారా ధ్వంసం

### ఏఎస్ దొర అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎక్సైజ్



రామభద్రపురం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మండలం పోలీస్ స్టేషన్‌లో ఈదినం వివుదా కేసుల లో అక్రమ మద్యం తయారీ మరియు పంపిణిలో పోలీస్ శాఖ వారు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు 2023-2024 సంవతారములో కేసు నమోదు చేసి సిజ్ చేసిన మద్యం ను ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఏఎస్ దొర, ఎస్ఐ వెలమల ప్రసాద్‌రావు ఏఎస్ఐ అప్పారావు హెచ్‌సి నాగార్జున పోలీస్ వారు మధ్యావర్తులు సమక్షంలో 576 మద్యం బాటిల్స్, 80 లీటర్ల నాటు సారా ధ్వంసం చేసిరి. అసిస్టెంట్ కమీషనర్ ఎస్ఐ మాట్లాడుతూ మద్యం బాటిల్స్ అక్రమ రవాణా నాటు సారా తయారీని అనగా ద్రొక్కుటకు ప్రజలు అందరు సహకారం చేయాలనీ మద్యం మత్తుకు దూరంగా ఉండాలని కోరారు.

## ఘనంగా శ్రీ సరస్వతి దేవి విగ్రహావిష్కరణ

కొత్తవలస, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



శ్రీ సరస్వతి దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల పిలలు విద్యథో పాటు ఆదర్శ వంతంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. బుధవారం కొత్తవలస మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీ సరస్వతి దేవి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి, కళాశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందించి ఉపాధ్యాయులందరు స్వాగతం పలికారు. విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము, కోరుపోలు అప్పారావు గొంప దుర్గా ఉమేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్లకు బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఏ.సురేష్ డిమాండ్

బాడంగి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఏ.సురేష్ మాట్లాడుతూ గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడు తున్నటువంటి గ్రీన్ అంబాసిడర్స్‌కి సుమారుగా 6 నుంచి 15 నెలల వరకు జీతాలు బకాయించడం చాలా అన్యాయం అన్నారు ఇన్ని నెలలు జీతాలు బకాయి ఉం చితే వాళ్ల కుటుంబాన్ని వారు ఎలా పోషిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అది కాకుండా స్థానిక ఎంపీడీవోకి గ్రీన్ అంబాసిడర్లకు తక్కువ నెలలు జీతాలు ఇవ్వాలి అన్నట్టు అధికారులు సమాచారం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక ఎంపీడీవోకి వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరించారు ఎంపీడీవో వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి తప్పకుండా జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు జీతాలు వెంటనే ఇవ్వకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సిఐటియు నాయకులు గ్రీన్ అంబాసిడర్లు హెచ్చరించారు.

## శక్తి యాప్‌పై మహిళలకు అవగాహన : ఏఎస్ఐ శ్రీనివాసరావు

పార్వతీపురం, ఏప్రిల్16, ప్రభాతవార్త



మహిళలు, విద్యార్థులు శక్తి యాప్‌ను తప్పనిసరిగా తమ మొబైల్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని ఏఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న మహిళలకు విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తూ ఆపదలో ఉండేటప్పుడు మహిళలు విద్యార్థులు రక్షణ కోసం కొన్ని చిట్కాలు వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, డ్రగ్స్, ఎవేర్నెస్ ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిరంతరం శక్తి యాప్ పై ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కాలేజ్ విద్యార్థులకు, ఒంటరి మహిళలకు ఎవేర్నెస్ కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు విద్యార్థులు శక్తి యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుంటే వాళ్ళ ఫోను కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందని అన్నారు. శక్తి టీం ఏఎస్ఐ శ్రీనివాసరావు, నిర్మల, పద్మ, చైతన్య దేవితో పాటు మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం



బలిజిపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

బలిజిపేట మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. జడ్పిటిసి సభ్యులు రవికుమార్ బీసీ కార్పొరేషన్ రుణాలు గూర్చి ప్రశ్నించగా ఎంపీడీవో నగేష్ సమాధానంగా మండలంలో బీసీ కార్పొరేషన్ రుణముల కొరకు 750 ఆన్లైన్ దరఖాస్తులు వచ్చాయని తదుపరి ఇంటర్వ్యూ చేయగా 126 పేర్లను ఎమ్మెల్యే సిఫార్సు మేరకు జాబితాను ఖరారు చేసినట్లు తెలిపారు. పలువురు ఎంపీటీసీ సభ్యులు దానికి సమాధానముగా బిసి రుణాలు కోసం ఆన్లైన్ దరఖాస్తులు ఎందుకు పెట్టించారని ప్రశ్నించగా నేను నామమాత్రముగా ఉన్నానని ఎంపీడీవో సమాధానం ఇచ్చారు తదుపరి తహశీల్దార్ రత్నకుమారి మాట్లాడుతూ మండలములో శివరామ పురం గంగాపురం పాలగర గ్రామంలో చేస్తున్నామని యజమానిని భూమి దగ్గర నుంచి ఫోటో తీయించి ఆన్లైన్లో చేస్తున్నామని తెలిపారు.ఎంపీపీ గుడివాడ నాగమణి జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్ ఎంపీడీవో నగేష్ ఈఓపిఆర్ డి పుష్పారావు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మండల అధికారులు ఈ సమావేశమునకు హాజరయ్యారు.

## ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు సాధిస్తాం : ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు

మెరకముడిదాం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుగా గాదె శ్రీనివాసుల నాయుడు విజయవాడలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. పిఆర్టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు కలిసి ఉపాధ్యాయ సమస్యలు తెలపడం జరిగింది. పిఆర్సి, ఐ.ఆర్., సంపాదిత సెలవు నగదు, ఎప్పటినుండో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్ వంటి సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని శ్రీనివాసులు నాయుడు హామీ ఇచ్చారు.

## టీచర్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు భోజనం



గరివిడి, ఏప్రిల్,16 ప్రభాతవార్త

కోడూరు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ మూడేళ్ల క్రితం మృత్యువాత పడ్డ టీచర్ ఉప్పు పార్వతి వర్ధంతి సందర్భంగా ఆమె భర్త ఉప్పు శ్రీనివాసరావు కోడూరు పాఠశాల విద్యార్థులు కు మధ్యాహ్నం భోజనాన్ని అందించారు. విద్యార్థులు మధ్య టీచర్ బోధనలను వారుతో పంచుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరివిడి మండలం జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, ఎంఇఓ2 అప్పన్న,హెచ్ ఎం.సూర్యనారాయణ, అల్లం కనకేశ్వరరావు, ఏ.సత్య శ్రీనివాస్, సర్పంచ్ ఆదినారాయణ,బొంపల్లి వెంకట రావు,శివుకు కాంతారావు, ప్రమీల కుమార్, కార్తీక్, గేదెల శంకర రావు, ఉపాధ్యాయులు, సహాయ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేపు ఈ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

చల్లపేట ఫీడర్ మీద మరమ్మత్తు, చెట్లు కొమ్మలు తొలగించు పనుల నిమిత్తం ఈనెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలకు వరకు గజపతినగరం మండలంలోని గంగచోళ్ళ పెంట, కొత్తబగ్గాము, పాతబగ్గం, పట్రువాడ, సాలిపేట, కొనిస, మర్రి వలస, భూదేవిపేట, బంగారంపేట గ్రామాలతో పాటు మెంటాడ మండలంలోని మెంటాడ గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి డివిజన్ కార్యనిర్వాహక అధికారి ఏ.అనంత రావు బుధవారం తెలిపారు. ఈ గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## బంగ్లాలో ప్రజాదర్బార్

విజయనగరం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు బుధవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలో పలు డివిజన్లు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి ఆమె వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినతుల్లో వచ్చిన సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సంప్రదిస్తానని తెలిపారు.

## ఫైర్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం : కె రాజారావు

సాలూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



ఏపి రాష్ట్ర విపత్తు స్పందన అలాగే అగ్నిమాపక సేవల శాఖ వారి అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్ ఆఫీసర్ కె.రాజారావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. బుధవారం ఉదయం శ్రీ శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద అగ్ని ప్రమాదాలు నివారణపై సిబ్బంది డెమో చేసి చూపెట్టారు. గ్యాస్ సిలిండర్ ద్వారా మంటలు చెలరేగినప్పుడు ఏ విధంగా నివారించాలి ఇంకా వెంటిలేషన్ ఏవిధంగా చేయాలి వంటి విషయాలను ప్రాక్టికల్‌గా చేసి వివరించారు. అగ్ని ప్రమాదం సంభవించేటప్పుడు 101 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని స్పష్టం చేశారు. ఫైర్ సిబ్బంది ప్రకాష్, సీతారాం, నాగరాజు, రమేష్, సింహాచలం ఇంకా ఏజెన్సీ స్టాఫ్ స్టేఫ్ బి వెంకట్రావు, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో గ్రామ పంచాయితీ అభివృద్ధి

గరుగుబిల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్య నారాయణ (సత్తిబాబు) అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సభలో పాల్గొన్న ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో ప్రాధా న్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీషను కోరారు. గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం వేతన దారులకు పూర్తిస్థాయిలో పనులు కల్పించాలని ఉపాధి హామీ పథకం సిబ్బందికి సూచించారు. మండల ఈఓపిఆర్‌డి ఎల్ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.సంధ్య, కేతిరెడ్డి అచ్యుతరావు, పాల్గొన్నారు.

## అసంపూర్తి మరమ్మత్తులతో వాహన చోదకులకు ఇక్కట్లు

వేపాడ, ఏప్రిల్16,ప్రభాతవార్త



విశాఖ- అరకు జాతీయ రహదారిలో అసంపూర్తి మరమ్మతులు చేయడం వలన వాహనచోదకులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. రోడ్డులో గుంతలు పడడంతో మరమ్మత్తులు చేపట్టారు. అంత వరకు బాగానే ఉన్నా వేపాడ మండలం బొద్దాం సమీ పంలో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయకుండా కొన్నిచోట్ల రోడ్డును తవ్వేసి వారం రోజులు దాటినా పూడ్చ కుండా అసంపూర్తిగా వదిలేయడంతో స్థానికులు, వాహన చోదకులు రాకపోకలు సాగించడానికి అనేక అవస్థలు పడుతున్నారు. పెద్ద ప్రమాదాలు జరగకముందే ఈ గుంతలను పూడ్చి సహకరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ ఆర్థిక రుణాలు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ

పాచిపెంట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

నేటి నుంచి మే నెల 10వ తేది వరకు ఆన్లైన్లో ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో బీవిజే పాత్రో తెలిపారు. రుణాలు కొరకు దరఖాస్తు చేసుకున్న వారు, లబ్ధిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి. కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలని, లబ్ధిదారుడు ఆంధ్రప్రదేశ్‌కు చెంది ఉండాలని, లబ్ధిదారుల వయోపరిమితి 21 నుంచి 50 ఏళ్ల, లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీ కింద ఉండాలని, స్వయం ఉపాధి పథకాల రవాణా రంగానికి లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లబ్ధిదారునికి జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ/ ఎం.ఫార్మసీ ఉండాలని, ఆధార్‌కార్డు ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్, రేషన్ కార్డు, కులం, ఆదాయ ధృవీకరణ పత్రం, రవాణాకు సంబంధించి అయితే డ్రైవింగ్ లైసెన్స్. పైన పేర్కొన్న జిరాక్స్ ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## మూడవ రైల్వే లైను ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేసిన జాయింట్ కలెక్టర్


గరివిడి ఏప్రిల్,16 ప్రభాతవార్త



గరివిడి మండలంలో గల రైల్వే ట్రాక్‌కి అనుకొని ఉన్న గ్రామాల్లో రైల్వే శాఖ చేపట్టనున్న రైల్వే మూడవ లైన్ ఏర్పాటుకి సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ స్థల పరిశీలన చేపట్టారు. మండలం లోని కాపు శంబాం, కొండ శంబాం, చుక్క వలస, గరివిడి, కొండ లక్ష్మీపురం, తదితర గ్రామాల్లో ఆయన స్థల పరిశీలన చేపట్టారు. ఈయన వెంట గరివిడి మండల ఉప తహశీల్దార్ బోడసింగి సురేష్,సర్వేయర్ లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడిలోనే మీ పిల్లలను చేర్పించండి..

లక్కవరపుకోట, ఏప్రీల్16, ప్రభాతవార్త



మన ఊరు మన బడిలోనే మీ పిల్లలను చేర్పించండి.. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించండి. అంటూ కొట్యాడ జడ్పీ ఎచ్ఎస్ ఉపాధ్యాయులు పలు గ్రామాలలో బుధవారం ప్రచారం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు తమ పాఠశాలలో విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు అవసరం అయిన సదు పాయాలు ప్రభుత్వం కల్పించిందని అలాగే ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నారని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండని అభ్యర్థించారు. గుణాత్మకమైన విద్య అందించే బాధ్యత మాది అని చెరువు పనుల్లో ఉన్న తల్లిదండ్రులకు కలిసి కరపత్రాలను పంచి నేడు కొట్యాడ కలగాధ గ్రామాలలో తల్లిదండ్రు లను కలిసి భ్యర్థించారు ప్రవేటు పాఠశాలలకి ఏ మాత్రం తీసిపోనీ విదంగా ఎటువంటి ఫీజు కట్టకుండా పుస్తకాలు బట్టలు భోజనం ఉచితంగా అందిస్తూ ఉత్తమ ర్యాంకులు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించి కొట్యాడ పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు గుమ్మడి శ్రీనివాసరావు, బండారు నారాయణ రావు, అవతారం, కామేష్ పట్టాలు మాస్టర్లు తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు.



## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

గరివిడి,ఏప్రిల్ 16, ప్రభాతవార్త

గరివిడి పట్టణానికి చెందిన వేదాంతి కార్తికేయ అనే ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థి విశాఖపట్నం మారికవలస శ్రీ చైతన్య కళాశాల హాస్టల్‌లో బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విశాఖపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

PASSPORT MISSING
This is to certify that the Petitioner is SHIVAJI SUGGU (Aadhar Number : 6426 4104 6953) s/o Satyanarayana Lost my original Passport vide No. W0105037, while travelling from house to xerox shop.
SUGGU SHIVAJI
S/o Satyanarayana, D.No. 1-17/1215, Phase -3, Vuda Colony, Cantonment, Vizianagaram.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం



కొత్తూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కుంటిభద్రలో బుధవారం జరిగిన అగతముడి వారి వివాహ కార్యక్రమానికి ప్రముఖ పారి శ్రామికవేత్త, విద్యావేత్త, జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు హాజర య్యారు. వివాహ కార్యక్ర మానికి హాజరైన సిరిపురం తేజేశ్వరరావు నూతన వధూ వరులను ఆశీర్వదించారు. అగతముడి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సిరిపురం వెంట కొత్తూరు మండల బిజెపి అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, జాన్ కటారిలతో పాటు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కత్తివరం గ్రామంలో కొత్త ప్రవేశాల కొరకు డ్రైవ్

కంచిలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మండలం కత్తివరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మాధవి బెహరా ఆధ్వ ర్యంలో బుధవారం నిర్వహించిన కొత్త ప్రవేశాల కొరకు డ్రైవ్‌లో కంచిలి మండల విద్యాశాఖాధికారి శివరాంప్రసాద్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న పది మంది విద్యార్థులను మోటివేట్ చేసి కత్తివరం పాఠశాలలో జాయిన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్ఎంటి ఢిల్లీరావు, చైర్మన్, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

## స్మార్ట్ ఛాయిస్ విస్తరణ

ఎచ్చెర్ల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ల్యాప్‌టాప్ శ్రేణిలో సాధించిన ఘన విజయం తర్వాత అమేజాన్ ఇండియా తమ స్మార్ట్ ఛాయిస్ ప్రోగ్రాంను టాబ్లెట్స్‌కు విస్తరించిన విషయం ఈ రోజు ప్రకటించింది. నిర్దిష్టమైన కస్టమర్ అవసరాలు మరియు వాడకం ప్రాధాన్యతలు ఆధారంగా నిపుణులు కూర్పు చేసిన సిఫారసుల ద్వారా ప్రోగ్రాం డివైజ్ ఎంపికను సరళం చేసింది. 2024లో 26 శాతం ఇయర్ ఓవర్ ఇయర్ వృద్ధితో అమేజాన్ ఇండియా కోసం టాబ్లెట్స్ అత్యధిక వృద్ధి శ్రేణిని సూచిస్తున్నాయి. ద స్మార్ట్ ఛాయిస్ ప్రోగ్రాం, కస్టమర్స్ అవసరాలకు భిన్నంగా పని చేయడం ద్వారా రూపొందించబడింది.

## వంట గ్యాస్‌పై మహిళలు మెలుకవులు పాటించాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

వంట గ్యాస్ ప్రమాదాలపై మహిళలు మెలు కవులు తెలుసుకోవాలని స్థానిక అగ్నిమాపక అధికారి పీఆర్ రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోట బొమ్మాళి పంచాయతీ చిన్నపొందరవీధిలో మహిళలకు అగ్నిమాపక సిబ్బంది వంట గ్యాస్‌కు మంటలు వ్యాపిస్తే ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, తదితర అంశాలు మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా మండే వస్తువులు దూరంగా వేయాలి. విద్యుత్, గ్యాస్ తదితర వస్తువులు ఐఎస్ఐ మార్కు ఉన్న వస్తువులు మాత్రమే కొనుగోలు చేయాలి. ముఖ్యంగా ఇంట్లో చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు ఇతర మండే పదార్థాలు అందుబాటులో ఉంచవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె.రామారావు, బి.బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## అందుబాటులోకి హెచ్ఆర్ఎం సాధనం

టెక్కలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్అయిన సామ్‌సంగ్ తన హోమ్ అప్లియెన్సెస్ రిమోట్ మేనేజ్‌మెంట్ (హెచ్ఆర్ఎం) సాధనాన్ని ప్రారంభించింది. ఇది సేవా నిరీక్షణ సమయాలను గణనీయంగా తగ్గించి, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరిచే తదుపరి తరం రిమోట్ డయాగ్నసిస్, ట్రబుల్ షూటింగ్ పరిష్కారం అని సామ్‌సంగ్ ఇండియా కస్టమర్ విభాగ హెడ్ సునీల్ కుటిన్హా అన్నారు. ఏఐ ఆధారిత రిమోట్ డయాగ్నస్టిక్స్, ట్రబుల్ షూటింగ్ శక్తిని ఉపయోగించుకోవడం ద్వారా సామ్‌సంగ్ సాంకేతిక నిపుణులు ఇప్పుడు సమస్యలను వేగంగా పరిష్కరించగలరు.

## ఘనంగా బొన్నపుట్టుగ పాఠశాల రజతోత్సవ వేడుకలు

కవిటి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మండలం బొన్నపుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభమై 25 సంవ త్సరాలు అయినందున రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠ శాల హెచ్ఎం ఇసై భార్గవ్ అధ్యక్షతన జరి గింది. కవిటి వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, మం డల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.వి. రమణమూర్తి, విశ్రాంత ఎంఈఓ పూడి బాలయ్య, గ్రామస్తులు బి.సీతారాంమూర్తి, బి.నారాయణ మూర్తి, పిరియా జగయ్య, పూడి ప్రవీణ్, సమల్ల వేదవ్యాస్, డి.మల్లి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ శ్యామ్, గ్రామపెద్దలు తిమ్మయ్య, లోకనాథం, గ్రామ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## సమీకృత వ్యవసాయంతోనే రైతులకు లాభదాయకం : డిఆర్‌డిఏ పీడీ సుధారాణి



వీరఘట్టం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

సమీకృత వ్యవసాయంతోనే రైతులకు లాభదాయకంగా ఉంటుందని డిఆర్‌డిఏ పిడిబి సుధారాణి అన్నారు. బుధవారం మండలం లోని చలివేంద్రి గ్రామాన్ని సందర్శించిన సంద ర్భంగా ఆమె మాట్లాడారు. వ్యవసాయ విధా నంలో భాగంగా ఆమె ఎస్‌హెచ్‌జి మరియు ఎఫ్‌పిజి సభ్యులను కలిసి కె.అర్జున్‌రావు అనే రైతు చేస్తున్న కార్యక్రమాలను ఆమె స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతుకు వున్న 80 సెంట్ల భూమిలో చేస్తున్న ప్రకృతి వ్యవసాయం, నాటుకోళ్ల పెంపకం, మేకల పెంపకం, కుందేళ్ల పెంపకం, కూరగాయల పెంపకం ద్వారా ఆదాయం ఎంత వరకు వస్తుందని రైతును అడిగి తెలుసుకున్నారు. చేపల పెంపకంపై రైతుకు ఆసక్తిని గమనించి తన పొలంలో పారం పాండ్‌ను తవ్వించడానికి ఎన్ఆర్ఈజీఎస్ వారితో అంచనాలు వేయించుకోమని ఆమె రైతుకు సూచించారు. ఈ సందర్భంగా వీరఘట్టంలోని మహిళా మార్ట్‌ను సందర్శించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మండల సమాఖ్య కార్యాలయం నందు వార్షిక అప్పుల జీవనోపాదుల ప్రణాళిక మీద సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందిని రివ్యూలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కె.లలితకుమారి ఏపీఎం ఎల్.హెచ్.భారతి చేయూత ఏపీఎం సతీష్, మండల సమాఖ్య ఏపీఎం కె.రామ ఎఫ్‌పిఓ/మార్ట్ సిసి ఆనందరావు, మండల సమాఖ్య ఎఫ్‌పిఓ సిబ్బంది ఎల్.సిలు, మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

సంతకవిటి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మండలంలోని బొద్దూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజాం రూరల్ సీఐ ఉపేంద్ర, బొద్దూరు ఎంపీటీసీ వల్లూరు గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రక్తదానం ఒకరికి ప్రాణం ఇవ్వడం లాంటిదని సీఐ అభిప్రాయపడ్డారు. ఎంతో అభినందనీయమైన ఈ కార్యక్రమం నిరంతరం జరిగితే ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వారవుతారని తెలిపారు. ఎంపీటీసీ వల్లూరు గణేష్ మాట్లాడుతూ ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. గ్రామంలోని యువత సామాజిక కార్యక్ర మాల్లో ముందుండడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఎంపీటీసీ గణేష్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో సీఐతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు కొత్తా సాయి, పెంకి చైతన్య, పాఠశాల హెచ్ఎం మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తూరు నూతన తహశీల్దార్‌గా కొప్పల బాలకృష్ణ

కొత్తూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



కొత్తూరు మండల నూతన తహశీల్దార్‌గా కొప్పల బాలకృష్ణ బదిలీపై వస్తూ త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఇదివరకు ఆయన ఇదే మండలంలో కొంత కాలం డెప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం మండల ప్రజలకు విధితమే. కొత్తూరులో డెప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఈయన బదిలీపై పలు మండలాలకు వెళ్లి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం హిరమండలం తహశీల్దార్ కార్యాలయంలో డెప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై కొత్తూరు మండల తహశీల్దార్‌గా త్వరలో బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టుకున్న పోలీసులు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండలం నారాయణవలస గ్రామ సమీపం నుంచి లారీలో 13 ఆవులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో స్థానిక ఎస్ఐ వి.సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి బుధవారం మాటు వేసి వాటిని పట్టుకున్నారు. పట్టుకున్న వాటిలో 12 మగ దూడలు, ఒక ఆవు ఉందని, వీటిని విజయనగరం జిల్లా కొత్తవలస గోశాలకు తరలించామని ఎస్సై తెలిపారు. ఆవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ప్రజలకు చేరువలో కూటమి ప్రభుత్వం

### అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా -ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆముదాలవలస, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్య లను విన్నవించుకోవచ్చని ఆముదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అనాఽ. ఆముదాలవలస ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు నియోజకవర్గం నుంచి వచ్చి వారి సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. సమస్య ఏదైనా తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రజాపాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన కనిపించిందని అర్జీలు అందుకున్న ఎమ్మెల్యే రవికుమార్ వివిధ శాఖల అధికారులకు ఫోన్ ద్వారా సమస్య వివరించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీని అర్హతను బట్టి నిర్ణీత సమయంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు సంపతిరావు మురళి, టీడీపీ నాయకులు కూన సత్యనారాయణ, బివి రమణమూర్తి, కిల్లి సిద్దార్ధ, నందివాడ గోవిందరావు, నేతింటి జ్యోతీశ్వరరావు, గొండు రమణమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పిల్లల పోషణలో తల్లులు శ్రద్ధ వహించాలి

సంతబొమ్మాళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



బిడ్డ పోషణ, పెరుగుదలపై తల్లులు తగిన శ్రద్ధ తీసుకోవాలని మండలంలోని సంతబొమ్మాళి అంగ న్వాడీ కేంద్రంలో సిడిపిఓ చింతాడ హైమావతి అధ్య క్షతన పోషకాహార పక్షోత్సవం కార్యక్రమం బుధవా రం నిర్వహించారు. తల్లి బిడ్డల ఆరోగ్యం విషయమై తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచి పుట్టిన తర్వాత రెండు సంవత్సరాలు మొత్తం వెయ్యి రోజులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పౌష్టికాహారం, ఆహార నియమాలు గూర్చి వివరిం చారు. సర్పంచ్ లక్ష్మి అప్పారావు, మాజీ సర్పంచ్ కూచెట్టి కాంతారావు, పప్పు కృష్ణారావు, చల్ల జగ్గా రావు, టి.భాస్క రరావు, సూపర్‌వైజర్ రమాకుమారి, పద్మకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పిద్దాం



జలుమూరు/నరసన్నపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

బుధవారం నరసన్నపేటలో జరిగిన ఎపియుటిఎఫ్ ప్రాంతీయ సమావేశంలో ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పిద్దాం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం కరపత్రాలు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దమయంతిలు ఆవిష్కరించారు. అనంతరం నరసన్నపేట మండల శాఖ అధ్యక్షుడు టి.సుధీర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి నరసన్నపేట, పోలాకి, జలుమూరు మండలాల యూటిఎఫ్ శ్రేణులు బాడాన రాజు, కె.ఆదినారాయణ, టి.సుధీర్‌కుమార్, పి.ఉమాభాస్కర్, ఎస్.రాజేష్, మూల రమణ, కె.రాజారావు, నక్క అప్పయ్య, మెండ వైకుంఠరావు, సునీల్, గౌతమ్, యు.వాసుదేవరావు, తిరుమలరావు, శ్యామలరావు, తదితరులతో పాటు 30 మంది వరకు హాజరయ్యారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంతోనే గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి చెందనుందని ఆ పరిశ్రమల సంఘం ప్రతినిధులు, నిమ్మాడ సర్పంచ్ కింజరాపు సురేష్, దుర్గా గ్రానైట్స్ యజమాని చౌదరి, గోపి తదితరులు అన్నారు. బుధవారం మండలం నిమ్మాడ కూడలిలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులతో కూడిన నాయకుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం కోడిడ్ 19 ఖర్చుల నిమిత్తం సీనరేజ్ చార్జీలతో పాటు పెంచిన వంద శాతం పరిశీలన పన్నులు పూర్తిగా ఎత్తివేశారు. కొత్త లీజులకు 20 ఏళ్ల నుంచి 30 ఏళ్లకు, రెన్యూవల్స్‌కు 15 నుంచి 20 ఏళ్లకు పెంచడంతో గ్రానైట్ యాజమాన్యాలకు ఊరట లభించిందని గ్రానైట్ యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు. అంతకు ముందు స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద బమ్మిడి మాజీ సర్పంచ్ శిమ్మ నారాయణరావు, గ్రానైట్ పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.



## రెల్లిగడ్డ సిస్టం పనులకు నిధులు మంజూరు

ఆముదాలవలస, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

పొందూరు మండలం తాడివలస, పైడి జోగిపేట గ్రామాల వద్ద రెల్లిగడ్డ సిస్టం తాత్కాలిక మరమ్మతుల పనులు చేయుటకు రూ.14.40 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం తెలి పారు. ఈ తాత్కాలిక పనులు వెంటనే చేపట్టాలని తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు, నీటిపారుదల శాఖమంత్రి నిర్మల రామానాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

## సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కవిటి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



గొర్లపాడు గ్రామంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు బుధవారం సుమారు 6 లక్షల సర్పంచ్ కరగాలని వసంత వల్లభరావు నిధులతో సీసీ రోడ్డు వేయుటకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైస్ సర్పంచ్ రావాడ సుదర్శన్, తులసయ్య, లింగరాజు, వైసీపీ కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ద్రవ జీవామృతం తయారీపై రైతులకు అవగాహన



కంచిలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

కంచిలి మండలం అంపురం యూనిట్ బల్యాపుట్టుగ గ్రామంలో పది వేల లీటర్ల ద్రవజీవామృతం సామూహికంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ, రీజనల్ ట్రైనర్ ఆఫీసర్ హేమసుందర్‌ల ఆధ్వర్యంలో తయారు చేయడం జరిగింది. దీని వలన ఉపయోగాలు, ట్రైనింగ్ ఎన్ఎఫ్ఏ గోవిందరెడ్డి రైతులకు వివరించడం జరిగింది. రైతులకు నవధాన్యాలు యొక్క ఉపయోగం మరియు వాటి వలన లాభాలు రైతులకు వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ ఫీల్డ్ విజిట్ చేయడం జరిగింది. ఎన్ఎఫ్ఏ శివాజీ, ఎంటి దుర్గాప్రసాద్, మెంటర్ లోహిదాస్, మండల యాంకర్ శివానందం, ఎల్2 కామరాజు, ఎల్2 చిట్టిబాబు, ఐసిఆర్‌పిలు, రైతులు, లీడ్ ఫార్మర్లు హాజరయ్యారు.

## క్షేత్రసహాయకుల సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపీడీఓకు వినతి

కొత్తూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ (సిఐటి యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బుధవారం మండలంలోని వివిధ పంచా యతీలకు చెందిన క్షేత్ర సహాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ నాయకులు మోహనరావు, శోభన్, శంకర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి వి.నీరజకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీడీఓ వి.నీరజ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.వి.ఆర్.ప్రసాద్, యూనియన్ నాయకులు, ఉపాధిహామీ పథకం క్షేత్రసహాయకులు శ్రీను, సంతోషి, రామకృష్ణ, అశోక్, ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## చలివేంద్రం ఏర్పాటు చేసిన గ్రామ యువత



కవిటి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

కవిటి మండలం వరక పంచాయతీ గ్రామంలో బస్టాండ్ వద్ద ఎండల తీవ్రత దృష్ట్యా చలివేంద్రం గ్రామ యువత ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చి పోయేవారికి ప్రతిరోజు మజ్జిగతో పాటు మంచి నీరును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇలా 3 నెలల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ మేరకు బుధవారం ప్రారంభించిన చలివేంద్రం వచ్చి పోయే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మామిడి హరికృష్ణ, సర్పంచ్ ప్రతినిధి శ్రీకాంత్ పురియా, బడగల రాజేంద్రం, జగదీష్ బిసాయి, డిజిటల్ అసిస్టెంట్ పొలాయి అశోక్, పి.మోహన్, సనపల శ్రీను, గ్రామపెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మహేంద్రతనయ అఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్వాసిత గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

మెళియాపుట్టి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం మహేంద్రతనయ అఫ్‌షోర్ నిర్వాసిత గ్రామాలైన సవర చీపురుపల్లి, సవర దాసుపురం, అర్చనాపురం తదితర గ్రామాల్లో జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచనలతో బుధవారం టెక్కలి ఆర్డీఓతో కలిసి పాతపట్నం ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పిస్తామని, అలాగే ఒక్క నిర్వాసిత కుటుంబానికి కూడా ప్యాకేజీ అందించే విధంగా చర్యలు చేపట్టి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే ఈ అఫ్‌షోర్ ప్రాజెక్ట్ వలన చాలా గ్రామాలకు సాగునీరు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెళియాపుట్టి మండల తహశీల్దార్, ఎంపీడీఓ, ఇరిగేషన్ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ టీవీ, రెండు ల్యాప్‌టాప్‌లను పాఠశాలకు అందజేత



కోటబొమ్మాళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

కోటబొమ్మాళి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న పి.అరుణ కుమారి బుధవారం ఒక స్మార్ట్ టీవీ, రెండు ల్యాప్ టాప్‌లను పాఠశాల హెచ్ఎం డి.గోవిందరావుకు అంద జేశారు. ఉత్తరాంధ్ర యూనిట్‌గా తీసుకుని సమగ్ర శిక్ష, అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ వారు అందించిన కంప్యూ టేషనల్ థింకింగ్ అండ్ కోడిరగ్ కోర్సులో అత్యుత్తమ ప్రాజెక్టు సమర్పించి అగ్రత్రయంలో స్థానం పొందినందుకు సాంఘిక శాస్త్ర అధ్యాపకురాలు పి.అరుణకుమారి డిజిటల్ స్మార్ట్ టీవీ, రెండు డెల్ కంపెనీ ల్యాప్‌టాప్‌లు ఒక అలెక్సా పరికరాలు బహుమతిగా అందజేశారు. వాటిని పేద పిల్లల ఉన్నతి కోసం వాడుటకు పాఠశాలకు ఆమె అందజేశారు. వీటి సహాయంతో గ్రామీణ పిల్లలు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు.

## మనమిత్రపై అవగాహన కలిగించాలి

నందిగాం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న మనమిత్ర వాట్సాప్‌పై ప్రజలకు అవగాహన కలిగించాలని ఎంపీడీఓ టి.రాజారావు అన్నారు. మంగళవారం దీనిపై పంచాయతీ కార్యదర్శులకు దిశ నిర్దేశం చేశారు. ఇంటింటికి మనమిత్ర అంశంపై ప్రజలకు వివరించిఈ సేవలను వినియోగించుకునేలా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

## ఎంఎంసి చైర్మన్‌గా మణిచంద్రప్రకాష్



కవిటి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం ఎంఎంసి చైర్మన్‌గా కవిటి మండలం టీడీపీ అధ్యక్షుడు, జాడుపూడి ఆర్ఎస్‌కు చెందిన బి.మణి చంద్ర ప్రకాష్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి బెల్లుపడ జాతీయ రహదారి నుంచి ఈదుపురంనకు వెళ్లే రోడ్డు మార్గంలో ఇటుకల బట్టీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. కవిటి మండలం కపాసుకుద్దినకు చెందిన గోకుల రవి (25) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తూ మృతి చెందాడు. టౌన్ ఎస్సై ముకుందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా వైదేహి అమ్మవారి జలయాత్ర



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండలం తులసిగాం గ్రామదేవత వైదేహి అమ్మవారి జలయాత్ర వైభవంగా జరిగింది. ఈ నెల 18 వరకు వైదేహి కొత్తమ్మతల్లి ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా జలయాత్ర నిర్వహించారు. ఈదుపురం బాహుదానది నుంచి పూర్ణకలశాలతో పవిత్ర జలా లను తీసుకు వెళ్లి కుంభస్థాపన చేశారు. మండప స్థాపన, అంకురార్పణ, నామయజ్ఞం, జలాదివాసం ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా బెల్లుపడ పాఠశాల వార్షికోత్సవం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త




బెల్లుపడ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల 79వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. హెచ్ఎం నల్ల నీలాచలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సేవలు గురించి వివరించారు. పాఠశాల నివేదిక సమర్పించారు. పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ర్యాంకు కార్డులను అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈఓ కె.అప్పారావు, విద్యాకమిటీ చైర్మన్ పిలక దీప, కౌన్సిలర్ ప్రతినిధి పిలక విజయభాస్కర్‌రెడ్డి, ఎంఎంసి మాజీ చైర్మన్ ఆశి చిరంజీవులురెడ్డి, బాలికోన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గిన్ని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం

### -యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి గొండు నారాయణరావు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని మండలం దంత గ్రామంలో బుధవారం జిల్లా యూటిఎఫ్ కార్యదర్శి దంత పాఠశాల హెచ్ఎం గొండు నారాయణరావు పిలుపు నిచ్చారు. బడిఈడు గల బాలబాలికలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, మీ పిల్లలను మన పాఠశాలలో చేర్పించి చక్కని విద్యకు మమ్మల్నే బాధ్యులు చేయండి అని గ్రామం లో తల్లిదండ్రులను కలిసి గ్రామ ప్రభుత్వ పాఠశాల గురించి వివరించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో విద్యార్థులను అడ్మిషన్‌లను నిర్వహించారు. ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

17-4pg9Cheli.qxd:17-4pg9Cheli.qxd 1/1/02 7:15 AM Page 1



# ఫలితాల సాధనకు లక్ష్యాలు

మనం రోజు వారీ చేసే పనుల్లో 40 నుంచి 50 శాతం పనులు ఒక అలవాటుగానే చేస్తామని పరిశోధనలు చెబుతున్నాయి. అంటే ఒక విషయాన్ని అలవాటుగా మార్చుకోవడం ద్వారా ప్రత్యేక శ్రద్ధ పెట్టకుండానే సులభంగా దాన్ని పూర్తి చేస్తామన్నమాట! అందుకే జీవితంలో అలవాటుకు అంత ప్రాధాన్యం ఉంటుంది. మన అలవాట్లు వ్యక్తిగత అభివృద్ధికి చక్రవడ్డీ లాంటివంటారు. విజయం రోజువారీ అలవాట్ల ఫలితమే తప్ప ఒక్క రోజులో అందుకునేది కాదు. రోజువారీ మన అలవాట్లలో ఒక శాతం మార్పు సాధించగలిగితే చాలు ఏడాదిలో మనం ఆశించినదానికన్నా ఎన్నో రెట్లు మెరుగవుతాం. వినేప్పుడు ఇది వింతగానే అనిపిస్తుంది. కానీ ఆ ఒక్కశాతం మార్పుతో విజయం ఎలా సాధ్యమవుతుందన్న విషయం కాస్త ఆలోచిస్తే ఇట్టే అర్థమవుతుంది. వరుసగా మూడు రోజులు జిమ్ చేసినా శరీరాకృతిలో ఏం మార్పు గమనించలేం. పది రోజులపాటు రోజూ అరగంట ఇంగ్లీష్ సాధన చేసినా అంత పెద్ద ప్రభావం ఏం ఉన్నట్లు కనిపించదు. కానీ ఇవే పనులు నిత్యం చేస్తూ ఉంటే అలాగే, ఒకరోజు మసాలాలు అధికంగా ఉండే ఆహారం తిన్నా సమస్యగా అనిపించదు. ఒకసారి ప్రాజెక్టును చివరి రోజు వరకు ఇవ్వలేకపోయినా తీవ్రమైన ప్రభావం ఏం ఉండదు. కానీ ఇవే అలవాటుగా మళ్లీ మళ్లీ చేస్తే తప్పకుండా మన జీవితం మీద వాటి ప్రభావం ఉంటుంది. మంచి అలవాటుకు మంచి ప్రభావం, చెడు అలవాటుకు దానికి తగ్గ ప్రభావం. ఒక్కశాతం మార్పులో వచ్చే తేడా మనకు నిజంగానే వెనువెంటనే కనిపించదు. అది మన మీద ప్రభావం చూపించడంలేదని నిరాశకు గురవుతాం. కానీ ఆ మార్పు కనిపించడానికి ఒక బ్రేక్ ఈవెన్ పాయింట్ కావాలి. అందరికీ కొన్ని లక్ష్యాలుంటాయి. వాటిని అందుకునే దిశగా ప్రయాణించాలనన ఆశా ఉంటుంది. దీనికి ఒక మంచి వ్యవస్థ అవసరం ఉంటుంది. లక్ష్యాలు అన్నవి సాధించాలకున్న ఫలితాలు. వ్యవస్థ అన్నది ఫలితాలను సాధించే ప్రక్రియ. అయితే కేవలం లక్ష్యాల దృష్టిలోనే ప్రక్రియ సాగితే వ్యక్తిత్వ వికాసం అన్నది కొరవడుతుంది. లక్ష్యాన్ని చేరాక ఒకరకమైన స్తబ్దత ఆవరిస్తుంది. అందుకోలేకపోతే నిస్తేజమూ వస్తుంది. కానీ లక్ష్యాన్ని చేరే ప్రక్రియను ఆస్వాదించగలిగితే వాటిని అందుకోగలడంతో పాటు మనల్ని మనం తీర్చిదిద్దుకోవచ్చు. అలవాట్లు అనేవి ఫలితాలు కాదు, ప్రారంభాలు అంటూ చెబుతారు. పనిని అలవాటుగా మార్చుకోవాలనుకుంటే ముందు దాన్ని అత్యావశ్యకం చేయాలి. అంటే లేచి పక్క సర్దగానే నోట్సును దిండు మీద పెట్టాలి. ఇక పక్క దగ్గరికి రాగానే అది తప్పకుండా కనిపిస్తుంది. నచ్చినది రాసే ప్రయత్నం చేస్తే రాయాలన్న ఆసక్తి పెరుగుతుంది. రోజువారీ చేసే మంచి పనులు, సరైన అలవాట్లు మార్పుకు కారణం అవుతాయి. ఆ అనుభూతి చెందాలనుకుంటే అణువంత మారడం ప్రారంభించడి మరి!



## చెలి చిట్కా

- కర్పూరం దగ్గుకు, కలరాకు బాగా పనిచేస్తుంది.
- గాట్లు, దెబ్బలు, కోతలకు తేనె పూస్తే త్వరగా గాయాలు నయమవుతాయి.

## భక్త విజయం

భగవంతునికి భక్తునికి మధ్య మధ్యవర్తులుండరు. భగవంతునికి భక్తునికి మధ్య అడ్డంకులు ఉండవు. హేమాడ్‌పంత్ రచించిన శ్రీ సాయి సచ్చరితలో మద్రాసు రాష్ట్రం నుండి ఒక కుటుంబం వచ్చి సాయిని దర్శించినట్టుంది. ఆ కుటుంబంలోని భార్య పేరు ఆదిలక్ష్మీ అమ్మాళ్, భర్త పేరు గోవింద స్వామి.



ఆదిలక్ష్మీ అమ్మాళ్, తన భర్త, ఇద్దరు పిల్లలతో తీర్థయాత్రలకు బయలుదేరారు. నాసిక్ చేరారు. అక్కడ నర్సింగ్ మహారాజ్ ఆ కుటుంబాన్ని సాయి దర్శనం గావించుకొనుమని ఆదేశించాడు. వారు సాయి సన్నిధిలో నెలన్నర పైగా ఉన్నారు. సాయిబాబా ప్రతి దినం మిఠాయి, రెండు రూపాయలు ఇచ్చేవాడు. ఆదిలక్ష్మీ అమ్మాళ్ రామ భక్తురాలు. అప్పుడప్పుడు ఆమెకు రామ దర్శనం కూడా అయ్యేది. కాని ప్రాపంచిక వ్యామోహం భక్తి స్థానాన్ని ఆక్రమించటం వలన ఆమెకు తరచు రామ దర్శనం కలిగెడిది కాదు. ఆమె షిరిడీకి చేరి, సాయిని సందర్శించిన అనంతరం ఆమె భక్తి మరల పూర్వ స్థాయికి చేరింది. ఆగస్టు 30, 1915న ఆమె స్వయంగా సాయిబాబాకు బజ్జీలు, పాయసం తయారు చేసింది. ఆ నైవేద్యమును అత్యంత భక్తితో ద్వారకామాయిలో కొలువైన సాయి సన్నిధి చెంత నుంచినది. అంతకంటె ఎవరు ఏమి చేయగలరు. ఆమె సాయి ముందు ఉంచిన నైవేద్యపు పళ్లెమును దుర్గాబాయి అనే మరో భక్తురాలు సాయికి దూరంగా జరిపింది. అయితే సాయిబాబా కొంచెం కొంచెం కదులుతూ ఆదిలక్ష్మీ నైవేద్యం పళ్లెం వద్దకు వచ్చి, దానినే స్వీకరించారు. ఆ నైవేద్యాన్ని అక్కడున్న శ్యామా మొదలైన భక్తులకు పంచిపెట్టి పళ్లాన్ని ఖాళీ చేశారు. సాయి అలా చేయటం ఆదిలక్ష్మీకి ఎంతో సంతసమును కలిగించింది. 'సాయికి మా హృదయాలు తెలుసు, మా ప్రేమకు స్పందించారు' అన్నది ఆదిలక్ష్మీ. భగవంతునికి భక్తునికి మధ్య ఉండవలసినది భక్తి మాత్రమే గాని వేరేది కాదు. భగవంతునకు భక్తితో అర్పించిన దానియందే ప్రీతి. భగవంతునికి ఆడంబరాలతో పనిలేదు. పంచభక్ష్య పరమాన్నాలు అసలే అవసరం లేదు. భక్తితో సమర్పించినది పట్టెడైనను చాలు. మనం భగవంతునికి ఏమి సమర్పించినను అది భక్తి, శ్రద్ధలతో కూడినదై ఉండాలి. అప్పుడే భగవంతుడు దానిని స్వీకరిస్తాడని మనం గ్రహించాలి.

**- ఎం.పి.సాయినాథ్**

## మందు కాదు, మోహామే కారణం



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న : మా సమస్య ఎవరికైనా చెప్పాలన్నా సిగ్గుగా ఉంది. ఎంబిఎ చదివే మా అబ్బాయి వరుసకు అక్క అయిన ఆమెను పెళ్లి చేసుకోవడానికి సిద్ధం అయ్యాడు. మా అబ్బాయికి 22 ఏళ్లు. ఆమెకు 34 సంవత్సరాలు. ఏడాది క్రితం ఆమె భర్త ఒక ప్రమాదంలో చనిపోయారు. వారికి అయిదేళ్ల కూతురు కూడా ఉంది. ఆమె మాకు దగ్గరి బంధువు. ఆమె కూడా బిటెక్ చదివింది. ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. చదువు, ఉద్యోగం, ఒక కూతురు ఉన్న ఆమె మా అబ్బాయిని వలలో వేసుకున్నది. నెల క్రితం ఇద్దరు కలసి హైదరాబాద్ వెళ్లి పోయారు. అక్కడ ఒక గుడిలో పెళ్లి చేసుకోవాలని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అతని ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసుల సాయంతో పట్టుకున్నాము. అందరూ కలసి ఇద్దరిని మందలించి హితవు చెప్పి విడదీశాము. ఆమెను తన పుట్టింటి వారు తీసుకుని వెళ్లారు. మేము మా అబ్బాయిని మా ఇంటికి తీసుకుని వచ్చాము. అయితే మా వాడు ఎవరితోనూ కలవకుండా, మాట్లాడకుండా మౌనంగా ఉంటున్నాడు. తన గదిలో కూర్చుని స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్‌తో కాలక్షేపం చేస్తున్నాడు. కాలేజికి పంపడానికి భయపడి ఇంటిలోనే ఉంచుకున్నాము. ఈ నెల రోజుల్లో దాదాపు అయిదు కిలోల బరువు తగ్గాడు. అన్నం తినడం తగ్గించేశాడు. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్న వాడిలా దిగులుగా ఉంటున్నాడు. మా వాడిని ఆమె వలలో వేసుకున్నదని తెలిసింది. ఆమె భర్త వ్యసనపరుడు కావడంతో తరచు గొడవపడేవారు. వారిద్దరి మధ్య సఖ్యత కూడా చెడింది. దీనితో ఆమె మావాడిపై కన్నేసింది. ఏదో మందువేసి మచ్చిక చేసుకుని ఉంటుందని మా బంధువులు అంటున్నారు. కాబట్టే మా వాడు పిచ్చివాడిలా ఆమె వశం అయ్యాడని అంటున్నారు. కాబట్టి అతనికి ఆమె పెట్టిన మందు తీయించమని సలహా ఇస్తున్నారు. మందు ప్రభావం వల్లేనే బక్కచిక్కిపోతున్నాడని అనుభవజ్ఞులు చెపుతున్నారు. ఈ దశలో మా అబ్బాయిని మామూలు మనిషిగా మార్చడానికి తగిన సలహా ఇవ్వండి.**

**ఒక సోదరి, అనంతపురం**

**- ఒక సోదరి ,విశాఖపట్నం.**



**జవాబు :** అమ్మా! మీ సమస్య అర్థం అయింది. మీ వాడు తనకంటే 12 ఏళ్ల పెద్దది పైగా భర్త చనిపోయిన మహిళను పెళ్లి చేసుకోవాలని భావించడం విడ్డూరంగా కనిపిస్తుంది. ఇలాంటి వివాహేతర లేదా ఇతర శారీరక సంబంధాలు ఏర్పడినపుడు ఆడవారిని అనుమానించడం జరుగుతుంటుంది. పైగా వారు మందు పెట్టారని భావించి నాటు వైద్యుల ద్వారా తీయించడం (కక్కించడం) జరిగేది. ఇప్పటికీ కొందరు మందుపెట్టారని నమ్మి, తీయించే ప్రయత్నం చేస్తుంటారు. నిజానికి అలాంటి మందు ఎక్కడా లేదు. అయితే నాటు వైద్యులు ఎప్పుడో, ఏదో ఆహారపదార్థంలో మందు కలిపి పెట్టారని చెపుతుంటారు. కషాయం లాంటి ఒక ద్రవాన్ని తాగించి, వాంతులు, విరేచనాలు చేయించి, అందులో మందు బయటపడినట్లు భ్రమ కల్పిస్తారు. అయితే దీనివల్ల వ్యక్తిలో మార్పు కనిపించడంలో నిజమని నమ్ముతాము. నిజానికి ఏ పదార్థం రోజుల తరబడి కడుపులో ఉండదు. అయితే ఈ అన్ని ప్రక్రియలు పరోక్షంగా వ్యక్తి మనసుపై ప్రభావం చూపి మార్పుకు దోహదం చేస్తాయి. కాగా నాటువైద్యులు ఇచ్చే కషాయంలో హార్మోన్ల ప్రభావాన్ని తగ్గించే గుణం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియ అశాస్త్రీయం. మీ అబ్బాయికి ఆమె మందు పెట్టింది అన్నది అవాస్తవం. అయితే ఆమెలో ఉన్న మోహం మీ అబ్బాయిని ఆకర్షించేలా చేసింది. మీ అబ్బాయి కూడా మోహానికి గురయ్యాడు. తీవ్రమైన వ్యామోహం వల్ల వివేకం కోల్పోయి ప్రవర్తించారు. ప్రస్తుతం మీ అబ్బాయి డిప్రెషన్‌లో ఉన్నట్లు భావించక తప్పదు. సైకాలజిస్టు ద్వారా కౌన్సిలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది.

**- ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**

వ్యధ

## బి12 విటమిన్‌కు ఆహారం

శాఖాహారులు ఎదుర్కొనే ప్రధాన సమస్య బి12 లోపం. కొన్ని స్పష్టమైన లక్షణాల రూపంలో ఈ లోపం బయట పడుతూ ఉంటుంది. వాటిని గమనిస్తూ వైద్యుల సూచన మేరకు బి12ను భర్తీ చేస్తూ ఉండాలి. నాడుల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. భిన్నమైన లక్షణాలు, మూలకారణాన్ని కచ్చితంగా కనిపెట్టే వీలు లేకుండా, అయోమయానికి గురి చేస్తాయి. కాబట్టి బి12 లోపంతో తలెత్తే లక్షణాల మీద అవగాహన ఏర్పరుచుకోవడం అవసరం. చేతుల్లో, పాదాల్లో సూదులతో పొడుస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ చిత్రమైన లక్షణానికి మూలకారణం బి12 లోపం మూలంగా నాడీ కణాలు సమర్థంగా పని చేయకపోవడమే ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే, నాడులకు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి చేతుల్లో, పాదాల్లో సూదులతో గుచ్చుతున్నట్లు అనిపిస్తే, వెంటనే వైద్యుల దృష్టికి తీసుకు వెళ్లాలి.

గుండె దడ దడ: విటమిన్ బి12 తగ్గితే, రక్తంలో ఆక్సిజన్ మోతాదు కూడా తగ్గుతుంది. దాంతో రక్తాన్ని సరఫరా చేయడం కోసం గుండె అవసరానికి మించి కష్టపడవలసి వస్తుంది. దాంతో గుండె దడ పెరుగుతుంది. అకస్మాత్తుగా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలు పెట్టినా గుండె వేగంలో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నా బి12 లోపంగా భావించాలి.



పాలిపోయిన చర్మం నవనవలాడే చర్మం ఆరోగ్య లక్షణం. కానీ బి12లోపంతో బాధపడే వ్యక్తుల చర్మం పాలిపోయి, జీవం కోల్పోతుంది. ఇందుకు కారణం ఎర్ర రక్తకణ్యాల ఉత్తత్తి తగ్గడమే రక్తకణాల ఉత్పత్తికి బి12 దోహదపడుతుంది. ఈ విటమిన్‌లోపిస్తే రక్తలేమి తలెత్తి, చర్మం పాలిపోతుంది. ఈ విటమిన్ లోపంతో ఎర్రరక్త కణాలు ఛిద్రమైపోతూ ఉంటాయి. దాంతో చర్మం లేదా పసుపు రంగులోకి మారుతుంది. ఇలా చర్మం అకారణంగా రంగుమారితే, విటమిన్ బి12 లోపంగా గ్రహించాలి. నోట్లో పుండ్లు విటమిన్ బి12 ఆరోగ్యకరమైన కణ నిర్మాణానికి సహాయపడుతుంది. ఈ విటమిన్ లోపం నోట్లో తరచూ పుండ్లు ఏర్పడుతూ, తగ్గడానికి ఎక్కువ తరచు తిరగబెడుతూ ఉంటాయి.

ఇలా పెడి ఆ పెదవులు, బుగ్గల లోపల పుండ్లు తలెత్తుతూ ఉంటే, విటమిన్ బి12 లోపంగా పరిగణించాలి. రక్తంలో ఆక్సిజన్ మోతాదు తగ్గడం వల్ల చర్మంలోని రక్తనాళాలకు సరిపడా ఆక్సిజన్ అందక చలి పెరుగుతుంది. ఇతరులకు సౌకర్యంగా ఉన్న తాపమానం మనల్ని అసౌకర్యానికి గురి చేస్తోందంటే విటమిన్ బి12లోపంగా భావించాలి. చల్లదనాన్ని తట్టుకోలేకపోవడం, తక్కువ తాపమానాలను ఏమాత్రం తట్టుకోలేకపోవడం బి12 లోపంతో కనిపించే ప్రధాన లక్షణం.

# పాలనపై అధికారులు'పట్టు'తప్పుతున్నారా?

- టిటిడిలో కీలక పోస్టుల్లో పాతవారే కొనసాగింపు
- అంతర్గత సమాచారం బయటకు చేరుతున్నా మౌనమే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనలో ఉన్నతాధికారులు పదినెలలు పదవీకాలం పూర్తిచేసుకున్నా పాలనపై''పట్టు''కలిగించుకోలేకపోతున్నారనే విమర్శలు ఉద్యోగుల్లో గుప్పుమంటోంది. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో టిటిడిలో తిరుమల,తిరుపతిలో వివిధ హోదాల్లో,పలు విభాగాల్లో కీలక స్థానాల్లో కొనసాగుతున్న అధికారులు, ఉద్యోగులు నేటికీ తిష్టవేసుకుని ఉండటమే ఇటీవల పుణ్యక్షేత్రం తిరుమలలో వరుస వివాదాలకు కారణమని ఉద్యోగసంఘాల నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా తిరుపతిలోని ఎస్వీగోశాలలో వంద గోవులు మృతి చెందాయని వైసిపినేత, ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు వాస్తవమేనని, తనవద్ద ఆధారాలు కూడా ఉన్నాయని సవాల్ విసరడం విస్తుబోయే పరిస్థితి. అంతేగాక తనకు టిటిడిలో ఉన్న చాలామంది ఉద్యోగులు అక్రమాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారనే వ్యాఖ్యలు ఇప్పుడు టిటిడి పాలకమండలి పెద్దలను, టిటిడి ఉన్నతాధికారులను ఆలోచన చేసే దిశగా తీసుకొచ్చింది. గత మూడునెలల కాలంలో ఎస్వీగోశాలలో 43 గోవులు వయోభారం, అనారోగ్యం కారణంగా సహజమరణం చెందినా టిటిడి అధికారులు ఎందుకు బహిరంగ పరచలేదనేది అటు ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో ,ఇటు దాతల్లోనూ వ్యక్తమవుతున్న అనుమానాలు. టిటిడిలో తప్పిదాలపై వైసిపి నేతలు బహిరంగంగా వెల్లడించేవరకు అధికారులకు కనీస సమాచారం కూడా లేదా?అనేది ఇప్పుడు పెద్దదుమారం రేపుతోంది. ఎంతో పవిత్రమైన ఎస్వీ గోశాలలో గత రెండేళ్ళ క్రిందట స్వదేశీ గోవులను కూడా విరాళంగా అందజేశారు. వీటినుండి సేకరించే పాలను ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నైవేద్యంగా,నవనీతసేవకు, నెయ్యి వినియోగిస్తున్నారు. అంతటి అవసరాలున్న గోవులను ప్రత్యేక శ్రద్ధతోనే గోశాల సిబ్బంది కూడా సంరక్షణ బాధ్యత తీసుకున్నారు. అయినా మూడునెలల్లో 43గోవులు మృత్యువాతపడినా గోప్యంగా వుంచడం వెనుక ఆంతర్యం మాత్రం వైసిపిని, ప్రజాసంఘాలు విమర్శలకు అవ కాశంగా మారింది. మరీ గత ఏడాది 2024 లో 179 గోవులు మరణించినా అప్పటి ట్రస్ట్ బోర్డు పెద్దలు గానీ,అధికారులుగానీ సమా చారం బయటకు పొక్కనీయలేదు. ఉన్నఫళంగా గోశాలపై వైసిపి ఫోకస్‌చేసే వరకు ట్రస్టుబోర్డు గానీ, అధికారులుగానీ చర్యలకు ఉపక్రమించ లేదు. రాష్ట్రప్రభుత్వం పాలనవిభాగంలో కీలక మైన అనేక విభాగాలు, వేలసంఖ్యలో ఉన్న తాధికారులు, కీలక ఉద్యోగులు ఉండే సచివా లయం తరహాలో ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనలోనూ 7వేలమంది వరకు శాశ్వత ఉద్యోగులు, 12వేలమందిపైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో మినీసచివాలయంగా పరిపాలన భవనం ఖ్యాతిచెందింది. అంతటి ప్రాధాన్యత ఉన్న, భక్తులు మొక్కుబడులుగా హుండీకి సమర్పించే కానుకల ద్వారానే అధికారులు, ఉద్యో గుల జీతాలు అందుకుంటున్నారు. తిరుమల, తిరుపతిలో సేవాభావంతో ఉద్యోగులు సేవలం దిస్తున్నారు. అయితే గత ఐదేళ్ళ వైసిపి ట్రస్ట్ బోర్డుల హయాంలో కొన్ని విభాగాల్లో సూప రింటెండెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, చివరకు క్రిందిస్థాయి ఆఫీస్‌సబార్డినేట్‌లు కూడా ఆయా విభాగాల్లో ఏళ్ళతరబడి తిష్టవేసి పాతవారే కొనసాగుతుం డటం విశేషం. వీరిలో చాలావరకు ఉద్యోగులు వైసిపికి అనుకూలురుగానే వ్యవహరిస్తున్నారనేది ఉద్యోగవర్గాల్లోనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయంగా కొందరు ఉద్యోగ సంఘాల నేతలు కూడా ఉన్నతాధికారులను కలసి విన్నవించినా స్పందించకపోవడం విశేషం. అంతేగాక పాలనపై పట్టుకలిగిఉండాలంటే ఖచ్చితంగా ఉన్నతాధికారులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఉద్యోగుల స్థానచలనం జరగాలి. కానీ గత పదినెలలుగా టిటిడిలో తిరుమల,తిరుపతిలో పాతవారే కీలక విభాగాల్లో కొనసాగుతున్నారనేది ప్రధాన ఆరోపణ. ఏకంగా గత వైసిపి పాలనలో జెఇఒగా వచ్చిన అధికారి ఇప్పటికీ కొనసాగుతున్నారనేది ఉద్యోగుల్లో బహిరంగ చర్చ. ఆయన గత వైసిపి ట్రస్ట్‌బోర్డు పెద్దల అడుగులకు మడుగులు వత్తారనే ఆరోపణలు, భారీగా నిధులకు ఆయన సహకరించారని విమర్శిస్తున్నారు.

# సీమలో రైలు మార్గం పనులు

## - తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లు దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 16,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు/గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో జరుగుతున్న రెండో దశ భద్రత,సాంకేతిక పనుల కారణంగా రాయలసీమ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే అనేక రైలు సర్వీసులను దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై నుంచి తిరువనంతపురంకు మే 4,11న బయలుదేరే నెంబర్ 16331త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్‌ను తిరువనంతపురం నుంచి ముంబైకు మే 10న బయలుదేరే నెంబర్ 16332ముంబై ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి,రేణిగుంటల మీదుగా మళ్లించారు. మే 9,16తేదీల్లో తిరుపతి నుంచి అకోల, మే 4,11తేదీల్లో అకోల నుంచి తిరుపతిలకు బయలుదేరే నెంబర్ 07605/06ఎక్స్‌ప్రెస్‌లను రేణిగుంట,గుత్తి మీదుగా, మే 6,9,13,16తేదీల్లో సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయలుదేరే, మే 5,9,12,16తేదీల్లో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరే నెంబర్ 12770/69సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్‌లను, మే 8,11,15తేదీల్లో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు, మే 7,10,14తేదీల్లో బయలుదేరే నెంబర్ 12731/32 పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి,రేణిగుంటల మీదుగా మళ్లించారు. మే 5,12తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరే, మే 7,14 తేదీల్లో మధురై నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07191/92ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి,రేణిగుంట, తిరుపతి,పాకాల మీదుగా,మే 6,7,8,10,13,14,15తేదీల్లో ముంబై నుంచి నాగర్ కోయిల్‌కు బయలుదేరే నెంబర్ 16339ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు, గుత్తి,రేణిగుంట,తిరుపతి,పాకాల మీదుగా, మే 5,6,7,9,12, 13,14,16 తేదీల్లో నాగర్ కోయిల్ నుంచి ముంబైకు బయలుదేరే నెంబర్ 16340 ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతి,రేణిగుంట,గుత్తి మీదుగా, మే 10,17తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరే, మే 4,11తేదీల్లో మధురై చేరుతుంది.



# రైతులు వేసిన ఉచ్చులో చిక్కుకొన్న చిరుతపులి

## అధికారుల నిర్లక్ష్యంతో మృతి అంటూ నిరసనలు

**మదనపల్లె ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** అడవి జంతువుల నుండి వ్యవసాయ పంట పొలాల సంరక్షణకోసం రైతులు వేసిన కంచె, వేటగాళ్ళు వేసిన ఉచ్చులో చిరుతపులి చిక్కుకొంది. గంటల తరబడి ఉచ్చులోనే చిరుతపులి కొట్టుమిట్టాడుతూ మృత్యువాత పడింది. సుమారు 7గంటల పాటు చిరుత ఉచ్చులోనే ఉండి ఆహారం, నీరు లేక మృత్యువాత పడిందని గ్రామస్థులు చెబుతున్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే చిరుత మృతి చెందిందని గ్రామస్థులు, సిపిఎం నాయకులు ఘటనా స్థలం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం పొన్నూటి పాలెం వ్యవసాయ పొలాల వద్ద రైతులు వేసిన ఉచ్చులో బుధవారం తెల్లవారుజామున చిరుతపులి చిక్కుకొంది. హార్సిలీహిల్స్ నుంచి ఆహారం కోసం చిరుత ఈ ప్రాంతానికి వచ్చి ఉచ్చులో చిక్కుకొన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ విషయాన్ని ఉదయాన్నే గ్రామస్థులుసంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. చిరుత చేసిన భీకరమైన గాండ్రింపులు, అరుపులతో గ్రామస్థులు భయాందోళన చెందారు. వెంటనే అటవీశాఖ అధికారులు అన్నమయ్య జిల్లా సబ్‌డిఎఫ్ శ్రీనివాసులు, ఫారెస్టు రెయింజ్ అధికారి జయప్రదరావు, డిఆర్‌ఓ మదన్‌మోహన్, ఎస్‌ఎస్‌ఓ సుధాకర్‌లు స్థానిక పోలీసులు, రెవెన్యూ, పశుసంవర్ధకశాఖ అధికారులతో చిరుత చిక్కుకొన్న సంఘటన స్థలం వద్దకు వెళ్ళారు. ఉచ్చువద్ద నుంచి చిరుతను ప్రాణాలతో కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. తిరుపతి నుంచి చిరుతను భంధించే నిపుణులు వచ్చినా కనీసం తన ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నాలు చేయలేదని పలువురు చెబుతున్నారు. తుపాకిలో మత్తు ఇంజక్షన్ ఇచ్చి స్పృహలోకి నింపాలని అధికారులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. మత్తు ఇంజక్షన్ పంపకముందే ఉచ్చులో చిక్కుకొన్న చిరుత విలవిలలాడుతూ మృత్యువాతపడింది. చిరుత గంటల తరబడి ఉచ్చులో ఇరుక్కోవడం వల్ల దాహంతో విలవిలలాడి మృతి చెందిందని గ్రామస్థులు చెబుతున్నారు. మృతి చెందిన చిరుత నిండు గర్భిణీగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతిచెందిన చిరుత మృతదేహాన్ని ప్రత్యేకవాహనంలో మదనపల్లె అటవీశాఖ కార్యాలయానికి తీసుకువచ్చారు. అక్కడ నుంచి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెలోని వెటనరి ఆసుపత్రికి తీసుకువచ్చారు. పోస్టుమార్టం చేసిన డాక్టర్లు చిరుత కడుపులో రెండు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. చిరుత పిల్లలను కూడా పోస్టుమార్టంలో చిరుత కడుపులోనుంచి బయటకు తీశారు. సకాలంలో అటవీశాఖ అధికారులు చిరుతను ప్రాణాలతో కాపాడి ఉంటే చిరుతతో పాటు పిల్లలు కూడా సురక్షంగా ఉండేవన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చిరుత ఘటనాస్థలంలోనే మృతి చెందిందని గ్రామస్థులతో పాటు సిపిఎం జిల్లాకార్యదర్శి శ్రీనివాసులు ఘటనా ప్రాంతంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అటవీప్రాంతంలో సంచరిస్తున్న చిరుత ఉచ్చుకు చిక్కుకుంటే దానిని కాపాడడంలో అధికారుల వైఫల్యం కళ్ళకు కట్టినట్లు కనపడుతోందని ఆరోపించారు. చిరుతను కాపాడలేకపోయిన అధికారులు అదే చిరుత జనవాసాల్లోకి వచ్చి ఉంటే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇటీవల పొన్నేటిపాళెం, చీకలుబైలు తదితర ప్రాంతాల్లో చిరుతబారిన పడి గొర్రెలు, ఆవులు, మేకలు చనిపోయిన విషయం అధికారుల దృష్టికి వచ్చినా, చిరుత సంచారం ఉందని తెలిసినా ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి

## బిసి సంక్షేమ మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** కందుకూరి వీరేశలింగం పంతులు సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సమాజంలోని దురాచారాలు, మూఢ విశ్వాసాలపై పోరాడిన విప్లవ యోధుడని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్త్రీ అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేష కృషి చేశారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు వీరేశలింగం పంతులన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజమండ్రిలో 1848 ఏప్రిల్ 16న జన్మంచిన కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చారని, బాలికలకు పాఠశాలను ప్రారంభించారని తెలిపారు.

అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడుతూ, అణగారిన పిల్లలను అగ్రవర్ణాల పిల్లలతో కలిపి ఉచితంగా విద్యాబోధన చేసేవారన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, వితంతు పునర్వివాహాలను జరిపించారన్నారు.

తెలుగు సాహిత్యానికి కందుకూరి వీరేశలింగం పంతులు ఎనలేని సేవ చేశారని మంత్రి కొనియాడారు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయిందన్నారు. సమాజ సేవ కోసం హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని ఆ సంస్థకు రాసిచ్చారన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు 130 కి పైగా గ్రంథాలు రాశారన్నారు. వాటిలో రాజశేఖర చరిత్ర , సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఎంతో ముఖ్యమైనవన్నారు. తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా కందూరి వీరేశలింగం పంతులు పేరుగాంచారన్నారు. కందుకూరి ఆశయ సాధనే లక్ష్యంగా అందరమూ కృషి చేద్దామన్నారు. నేటి యువతకు కందుకూరి వీరేశలింగం పంతులు మార్గదర్శులని, ఆయన ఆశయాలే వారికి లక్ష్యం కావాలని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## కిచ్చా సుదీప్ 'బిల్లా రంగ బాషా' షూటింగ్ షురూ

వన్ అండ్ ఓన్లీ సూపర్‌స్టార్ బాద్‌షా కిచ్చా సుదీప్ హీరోగా, విజనరీ అనుప్ భండారి దర్శకత్వం వహించిన ఈ చిత్రం, 2209 ఎడి ఫ్యూచర్‌లో సెట్ చేయబడిన ఇంతకు ముందెన్నడూ చూడని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించనుంది.



గ్రాండ్ స్కేల్ లో బిల్లా రంగ బాషా భారతీయ సినిమా నుంచి సైన్స్ ఫిక్షన్ కథ చెప్పడంలో ఒక అడ్వంచర్ జర్నీని సూచిస్తోంది. బ్లాక్‌బస్టర్ హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాణంలో అద్భుతమైన స్టార్ పవర్, టెక్నికల్ వాల్యూస్ లో ఈ సినిమా న్యూ బెంచ్ మార్క్‌ని క్రియేట్ చేయనుంది.

## దిల్ రాజు కొత్త ఎఐ స్టార్టప్



ప్రముఖ చిత్ర నిర్మాత దిల్ రాజు క్వాంటం ఎఐ గ్లోబల్‌తో చేతులు కలిపి కొత్త ఎఐ ప్రొడక్ట్ కంపెనీని ప్రారంభించారు. ఈ కంపెనీ సినిమాలు, ఎంటర్టైమెంట్ ఇండస్ట్రీ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి స్మార్ట్ టూల్స్ రూపొందించడంపై దృష్టి పెడుతుంది. ఎఐ ఆధారిత సాధనాలు అందించడం ద్వారా కంటెంట్ క్రియేటర్స్, స్టూడియోలు, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు సహాయం చేయడం, స్క్రిప్ డెవలప్మెంట్, ప్రీ విజువలైజేష్, ఎడిటింగ్, ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే క్రియేట్ ప్రోసస్‌లో ప్రతి భాగానికి మద్దతు ఇవ్వడం దీని లక్ష్యం, ఆటోమేషన్, స్మార్ట్ ఎఐ ఉపయోగించడం ద్వారా, ఈ కొత్త వెంచర్ కథలను సృష్టించడం, ఆస్వాదించడం విప్లవాత్మక మార్పుకు నాంది కానుంది. కంపెనీ పేరు, ప్రొడక్ట్స్ లిస్టు, లాంచ్ వివరాలు మే 4, 2025న తెలియజేస్తారు. ఈ సందర్భంగా దిల్ రాజు తన ఆలోచనలు పంచుకున్నారు. ఇది కేవలం మెరుగైన కంటెంట్ గురించి మాత్రమే కాదు, మొత్తం ఎంటర్టైమెంట్ వరల్డ్‌కి మద్దతు ఇచ్చే బలమైన ఎఐ వ్యవస్థ నిర్మాణం గురించి. క్వాంటం ఎఐ గ్లోబల్ సాంకేతిక నైపుణ్యాలతో, సృజనాత్మకత ఎలా పనిచేస్తుందో మార్చే శక్తివంతమైన, ఫ్యూచర్‌కి రెడీగా వున్న సొల్యుషన్స్ తీసుకురావడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు.

## '45' టీజర్ లాంచ్

శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "45". ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీమతి. ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా "45" సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియే ట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ లాంచ్ కార్య క్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఎం.రమేష్ రెడ్డి మాట్లాడుతూ, మా 45 మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈసినిమాను మేమంతా ఇష్టపడి, కష్టపడి చేశాం. మీ సపోర్ట్ మా మూవీకి కావాలి. ఇలాంటి కాన్సెప్ట్ సినిమా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటి దాకా రాలేదని చెప్పగలను. ఇప్పుడున్న సామాజిక పరిస్థితులకు 45 లాంటి మూవీ కావాలి. సనాతన ధర్మం గురించి ఈ చిత్రంలో అంశాలుంటాయి. ప్రేక్షకులకు కావాల్సి న అన్ని ఎలిమెంట్స్‌తో 45 మూవీ ఆకట్టుకుంటుంది. ట్రైలర్ లాంచ్‌లో మా మూవీ గురించి మరింత వివరంగా మాట్లాడుతాను. అన్నారు. దర్శకుడు అర్జున్ జన్యా మాట్లాడుతూ, 45 మూవీని శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టితో చేయడం సంతో షంగా ఉంది. శివరాజ్ కుమార్‌కి కథ చెప్పినప్పుడు ఈ సినిమాకు నువ్వే డైరెక్షన్ చేయి అని ఎంకరేజ్ చేశారు. ఆయన మాటతోనే ఈ సినిమాకు దర్శకత్వం చేసే కాన్ఫిడెన్స్ వచ్చింది. శివరాజ్ కుమార్ ఈ సినిమాలో ఒక కొత్త తరహా పాత్రలో కనిపిస్తారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకున్నా, ఎంతో సపోర్ట్ చేసి సినిమాలో నటించారు.



ఉపేంద్రని ఎలాంటి పాత్రలోనైనా డైరెక్టర్స్ చూపించగలరు. ఆయన దర్శకులకే దర్శకుడు. 45 మూవీని మూవీని ముందుగా సీజీ, డైలాగ్స్, బీజీఎంతో సహా విజువలైజ్‌చేసి, ఆ తర్వాత షూటింగ్ చేశాం. ఈ పద్ధతి వల్ల ఒక్క సీన్ కూడా వేస్టేజ్ ఉండదు, ప్రొడ్యూసర్స్‌కు బడ్జెట్ ఆదా అవు తుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప దర్శకులు ఉన్నారు. వారు కూడా ఇలాంటి ప్రయత్నం చేస్తారని కోరుకుంటున్నా. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో స్క్రీన్ ప్లే పరంగా కొత్తదనంతో ఉండే చిత్రమిది అన్నారు. హీరో ఉపేంద్ర మాట్లాడుతూ, 45 మూవీలో నన్ను చాలా కొత్తగా చూపించారు దర్శకుడు అర్జున్ జన్యా. ఆయన కథ చెప్పేందుకు వచ్చినప్పుడు నేను ఇంట్లో కాజువల్‌గా ఉన్నా ను. అది చూసి ఈ మూవీలో నా గెటప్ అలాగే ఉండాలని డైరెక్టర్ చెప్పారు. ఈ చిత్రంలో ఓం సినిమాకు సంబంధించిన ఓ డైలాగ్ ఉంటుంది. ఆ డైలాగ్‌ను ఎంతో క్రియేటివ్‌గా ఈ మూవీలో ఉపయోగించారు దర్శకుడు అర్జున్ జన్యా. ఆయన వందకు పైగా చిత్రాలకు సంగీతాన్ని అందించారు.

## 'అగ్రహారంలో అంబేద్కర్' ఫస్ట్ లుక్

మన రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, "అగ్రహారంలో అంబేద్కర్" సినిమా ఫస్ట్ లుక్ లాంచ్ చేశారు. తెలంగాణ అధికారపక్ష ఎమ్.ఎల్.సి అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో పురస్కారాలు అందుకున్న ఈ చిత్రాన్ని రామోజీ లక్ష్మోజి ఫిల్మ్స్ పతాకంపై మంథా కృష్ణచైతన్య స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. హీరో కూడా ఆయనే కావడం విశేషం. మెల్లగా మరుగున పడుతున్న అంబేద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా తెరకెక్కిన ఈ చిత్రం విడుదలకు పూర్తి సమయ సహకారాలు అందిస్తామని, "మన దేశ రాజ్యాంగ సృష్టికర్త అయిన అంబేద్కర్‌ను ప్రతిఒక్కరూ గౌరవించాలని, ప్రతి స్కూల్‌లో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని" ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ వేడుకలో ప్రముఖ దర్శకులు చంద్రమహేష్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, సంతోషం సురేష్, సీనియర్ హీరో రాంకి, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ చైర్మన్ హరి గోవింద ప్రసాద్, మేకర్స్ ఆఫ్ మిల్క్ షేక్స్ సి.ఇ.ఓ రాహుల్, రాయల్ రిడ్జ్ ప్రాపర్టీస్ సి.ఇ.ఓ శ్రీవికాస్, సివిల్ కోర్ట్ జడ్జి సురేష్, అంబేద్కర్ యాక్టివిస్ట్ అనిత, సినిటేరియా మీడియా వర్క్స్ అధినేత వెంకట్ బులెమాని పాల్గొని, "అగ్రహారంలో అంబేద్కర్" అసాధారణ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ చిత్రాన్ని సినిటేరియా మీడియా వర్క్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.



## 'భరత్ అనే నేను' రీరిలీజ్

రాజకీయాలు ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు? అన్న సందేశాన్ని ఆవిష్కరిస్తూ, దానికి చక్కటి ఫ్యామిలీ డ్రామా, ప్రేమ, వినోదం వాటి అంశాలను మేళవించి రూపొందించిన "భరత్ అనే నేను" చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో వేరుగా చెప్పనక్కరలేదు. సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేయగా, అందాల భామ కైరా అద్వాణీ జోడీగా నటించింది. కొరటాల శివ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రం 2018 ఏప్రిల్ 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. సరిగ్గా ఏడేళ్ల కిందట ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రపంచవ్యాప్తంగా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 19న ఉదయం గం.11-11 నిమి. అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ చేస్తున్నారు. కాగా ఈ రీరిలీజ్‌లో కూడా ఈ చిత్రం అద్భుతమైన ప్రేక్షకుల, అభిమానుల ఆదరణను చూరగొంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రంలో ముఖ్యమంత్రి పాత్రలో మహేష్ బాబు తన నటనలోని మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. నేటి రాజకీయ వ్యవస్థ ఎలా ఉంటోంది, ఎలాంటి రాజకీయ నాయకుల వల్ల వ్యవస్థ ఎలాంటి పరిణామాలకు దారితీస్తోంది అన్న అంశాలను అన్ని తరగతుల ప్రేక్షకు లకు అర్థమయ్యేలా చూపించారు. సినిమా ఆద్యంతం అందులో లీనమయ్యేలా చేస్తుంది. ప్రకాష్ రాజ్, శరత్ కుమార్, దేవరాజ్ నటన అదనపు ఆకర్షణ. రవి కె. చంద్రన్ ఛాయా గ్రహణం, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అలరింప జేస్తాయి.



## మతిపోగొడుతున్న 'మేఘా ఆకాష్'



మేఘా ఆకాష్ ప్రధానంగా తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1995 అక్టోబర్ 26న చెన్నైలో జన్మించింది. తండ్రి తెలుగు, తల్లి మలయాళీ, ఇద్దరూ ప్రకటనల రంగంలో పనిచేస్తారు. మేఘా చెన్నైలోని లేడీ ఆండల్ స్కూల్, మహిళా క్రిస్టియన్ కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్‌లో బీ.ఎస్సీ పూర్తి చేసింది. మేఘా ఆకాష్ ప్రధానంగా తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1995 అక్టోబర్ 26న చెన్నైలో జన్మించింది. తండ్రి తెలుగు, తల్లి మలయాళీ, ఇద్దరూ ప్రకటనల రంగంలో పనిచేస్తారు. మేఘా చెన్నైలోని లేడీ ఆండల్ స్కూల్ మరియు మహిళా క్రిస్టియన్ కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్‌లో బీ.ఎస్సీ పూర్తిచేసింది. మేఘా ఆకాష్ ప్రధానంగా తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1995 అక్టోబర్ 26న చెన్నైలో జన్మించింది. తండ్రి తెలుగు, తల్లి మలయాళీ, ఇద్దరూ ప్రకటనల రంగంలో పనిచేస్తారు. మేఘా చెన్నైలోని లేడీ ఆండల్ స్కూల్ మరియు మహిళా క్రిస్టియన్ కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్‌లో బీ.ఎస్సీ పూర్తిచేసింది. 2017లో నితిన్‌సరసన "లై" అనే తెలుగు చిత్రంతో సినీ రంగంలో అడుగుపెట్టింది. ఈచిత్రం విజయం సాధించకపోయినా, ఆమె నటనకు మంచిగుర్తింపులభించింది. ఎస్ఐఐఎంఎ అవార్డు ఉత్తమ తొలినటిగా నామినేషన్ అందుకుంది. 2017లో నితిన్ సరసన "లై" అనే తెలుగు చిత్రంతో సినీ రంగంలో అడుగుపెట్టింది. ఈ చిత్రం విజయం సాధించకపోయినా, ఆమె నటనకు మంచిగుర్తింపు లభించింది. ఎస్ఐఐఎంఎ అవార్డు ఉత్తమ తొలి నటిగా నామినేషన్ అందుకుంది. ఆ తర్వాత "ఛల్ మోహన్ రంగ" (2018), "రాజ రాజ చోర" (2021), "డియర్ మేఘా" (2021)వంటి తెలుగుచిత్రాలతో పాటు తమిళంలో "పెట్టా" (2019), "ఎన్నై నోక్కి పాయుమ్ తోట" (2019), హిందీలో "సాటిలైట్ శంకర్" (2019) చిత్రాలలో నటించింది. ఆ తర్వాత "ఛల్ మోహన్ రంగ" (2018), "రాజ రాజ చోర" (2021), "డియర్‌మేఘా" (2021) వంటి తెలుగు చిత్రాలతో పాటు తమిళంలో "పెట్టా" (2019), "ఎన్నై నోక్కి పాయుమ్ తోట" (2019), హిందీలో "సాటిలైట్ శంకర్" (2019) చిత్రాలలో నటించింది.

## మాళవిక మోహన్ నయా లుక్



## 'మధురం' ట్రైలర్ విడుదల

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను సక్సెస్ ఫుల్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ విడుదల చేశారు. అనంతరం డైరెక్టర్ వీవీ వినాయక్ మాట్లాడుతూ, ట్రైలర్ చాలా ప్లెజెంట్‌గా ఉంది. మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో బంగార్రాజు ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ మధు రం చిత్రం మధురమైన విజయం సాధించి హీరోగా ఉదయ్ రాజ్‌కి, దర్శకుడిగా రాజేష్‌కి, మంచి భవిష్యత్తు రావాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్ అని చెప్పారు. ఈ సందర్భంగా అంగరంగ వైభవంగా ప్రిరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, రఘు కుంచె, దర్శకులు విజయ్ కుమార్ కొండా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ మధురం ట్రైలర్ చాలా బాగుంది. టీనేజ్ లవ్ స్టోరీ చూడగానే నా ఫ్లాష్బ్యాక్ గుర్తొచ్చింది. 2008లో నేను ఫస్ట్ డైరెక్షన్ చేసిన సినిమా అందమైన మనసులో. అది పదమూడేళ్ల అమ్మాయి లవ్ స్టోరీ. ఆటైమ్‌లో సినిమా చూసినవాళ్లంతా పదేళ్ల తర్వాత రావాల్సి న సినిమా అన్నారు. అలాంటి కాన్సెప్ట్‌తోనే ఇప్పుడు ఈ సినిమా రావడం ఆనందంగా ఉంది. ఇలాంటి ప్రయోగాత్మక ప్రేమకథలు రూపొందించడం కత్తిమీద సాములాంటిది. కానీ ట్రైలర్ చూశాక ఎమోషన్ బాగా వర్కవుట్ అయ్యిందని అనిపించింది. ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని నమ్ముతున్నా. ఇలాంటి చిత్రాలను ఎంకరేజ్ చేస్తే బంగార్రాజు లాంటి కొత్త ప్రొడ్యూసర్స్ ఇండస్ట్రీకి వస్తారు. టీమ్ అందరికీ గుడ్ లక్ అని అన్నారు. రఘుకుంచె మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలన్నీ మధురాతి మధురంగా ఉన్నాయి. ట్రైలర్ కూడా చాలా బాగుంది. 90స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన చిత్రాలన్నీ పెద్ద హిట్ అయ్యాయి. ఈ సినిమా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా. ప్రతి ఒక్కరి జీవితంలో ఫస్ట్ లవ్ స్టోరీకి ఒక ప్రత్యేకత ఉంటుంది. అలాంటి కంటెంట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఉదయ్ రాజ్ హీరోగా మరిన్ని పెద్ద సినిమాలు చేయాలి. తనతోపాటు టీమ్ అందరికీ మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నా అని అన్నారు. దర్శకులు విజయ్ కుమార్ కొండా మాట్లాడుతూ, ఈ టైటిల్ ఎంత మధురంగా ఉందో సినిమా కూడా అంతే మధురంగా ఉంటుంది. తొంభైల కాలంలోని స్వచ్ఛమైన ప్రేమను ఇందులో చూపిస్తున్నారు. ప్రేక్షకులకు చక్కని అనుభూతిని కలిగిస్తుంది. పాటలన్నీ చాలా వినసొంపుగా ఉన్నాయి. హీరో హీరోయిన్స్ బాగా పెర్ఫార్మ్ చేశారు. టీమ్ అందరికీ ఈ చిత్రం మధురమైన హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా అని అన్నారు. హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ మా ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్‌కి ధన్యవాదాలు. ఆయన సపోర్ట్ మర్చిపోలేనిది. ఇక ఈ సినిమా పూర్తి చేయడానికి బంగార్రాజు చాలా సపోర్ట్ చేశారు. బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా మంచి అవుట్‌పుట్ రావాలనుకున్నారు. డైరెక్టర్ రాజేష్ వెరీ హార్డ్ వర్కర్. నైంటీస్ కథ కావడంతో చాలా కేర్ తీసుకుని రూపొందించారు. మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ అద్భుతమైన సంగీతం అందించారు. డీవోపీ మనోహర్ గారు చక్కని విజువల్స్ ఇచ్చారు. ఈ చిత్రం ఆడియెన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది"అని చెప్పారు. దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ, ఈ కథను ఎంత బాగా రాసుకున్నానో.. అంతే చక్కని టీమ్ కుదిరింది. హీరో ఉదయ్, హీరోయిన్ వైష్ణవి చాలా బాగా నటించారు. కెమెరామేన్ మనోహర్ మంచి విజువల్స్ అందించారు. వెంకీ వీణ సంగీతం అందర్నీ అలరిస్తుంది. ప్రొడ్యూసర్ బంగార్రాజు చేసిన సపోర్ట్‌తో బెస్ట్ అవుట్‌పుట్ వచ్చింది.



## 'డిఫరెంట్' ట్రైలర్ లాంచ్

వండర్ బ్రదర్స్ ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ ప్రవేట్ లిమిటెడ్ బ్యానర్ లో జి. ఎన్.నాష్, అజీజ చీమరువ, ప్రెట్టీ జో, సన, రోబర్ట్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం డిఫరెంట్ ఎన్.ఎస్.వి.డి శంకరరావు నిర్మాతగా డ్రాగన్ (ఉదయ భాస్కర్) దర్శకత్వంలో లియోన్ ఆర్ భాస్కర్ కెమెరామెన్‌గా చేస్తున్నా ఈ సినిమాకు నిహల్ సంగీతం అందించారు. అందరూ మంచి టెక్నీషియన్స్ వర్క్ చేసిన బెస్ట్ ఫిలిం ఇది. ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చాలా బాగుంది, ఒక సస్పెన్స్ థ్రిల్లర్ జోనల్ లో ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్స్ లో విడుదల కాబోతోంది. ఇంటర్నేషనల్ స్టాండెడ్స్‌తో, సూపర్బ్ విజువల్స్ ఈ మూవీ ఉంటుందని ట్రైలర్ చేస్తుంటే తెలుస్తోంది. తెలుగు నిర్మాత ఎన్.ఎస్.వి.డి శంకర్రావు చేసిన ఈ హాలీవుడ్ చిత్రం డిఫరెంట్. మంచి సినిమాలు చెయ్యాలనే ఆలోచనతో ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చెయ్యడం జరిగింది. కథ, కంటెంట్ బాగుంటే ఏ సినిమా అయినా సరే ప్రేక్షకులు ఆధరిస్తారు, అదే తరహాలో ఈ డిఫరెంట్ సినిమా రాబోతోంది. ఏప్రిల్ 18న విడుదల కాబోతున్న ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఉంటుందని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉంది. ఎస్ కే ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఏప్రిల్ 18వ తారీఖున ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతుంది.



### మహిళల గ్రాండ్‌ప్రిక్స్‌లో..

# రెండో రోజూ దివ్య విజయ పరంపర



**న్యూఢిల్లీ:** పూణేలో జరిగిన ఎఫ్ఐడిఇ మహిళల గ్రాండ్ ప్రిక్స్‌లో రెండో రోజు ఐఎం దివ్య దేశ్‌ముఖ్ తన విజయ పరంపరను కొనసాగించింది. దివ్య మరియు చైనాకు చెందిన ఝు జైనర్ మాత్రమే నిర్ణయాత్మక మ్యాచ్‌లకు అర్మత సాధించారు. ఐదు ఆటల్లో మూడు డ్రాగా ముగిశాయి. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక తమ ప్రత్యర్థులతో ఆడిన మ్యాచ్‌లో డ్రాగా ముగించారు. ఇటీవల ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్‌గా నిలిచిన హంపి, జార్జియా గ్రాండ్ మాస్టర్ మెలియా సలోమ్‌ను ఓడించగా, హారిక ఐఎమ్ అలీనా కాష్లిన్స్కయాతో డ్రాగా ముగించారు. తెల్ల పావులతో ఆడుతున్న దివ్య, గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేష్ బాబుపై విజయం సాధించడానికి కేవలం 26 ఎత్తుగడలు మాత్రమే అవసరం అయింది. మొత్తం భారతదేశ పోటీలో, దివ్య దూకుడుగా ఆడింది. 17వ మూవ్ నుండి 22వ మూవ్ వరకు వైశాలిపై ఒత్తిడి తెచ్చింది. డబ్ల్యూజిపి సిరీస్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారు ఎఫ్ఐడిఇ ఉమెన్ క్యాండిడేట్స్ టోర్నమెంట్ 2026కి చేరుకుంటారు. ఇప్పటివరకు, రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గోరియాచ్కినా 308 పాయింట్లతో గ్రాండ్ ప్రిక్స్ స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. పోటీలో ఉన్న భారతీయులలో, హంపి మహిళల గ్రాండ్ ప్రిక్స్ స్టాండింగ్స్‌లో రెండు ఈవెంట్ల నుండి 161 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. హారిక (12వ స్థానం), దివ్య (14వ స్థానం) మరియు వైశాలి (18వ స్థానం) కూడా తమ ర్యాంకింగ్‌ను మెరుగుపరచుకోవడానికి పాయింట్లు సేకరించాలని చూస్తున్నారు.

### ఆస్ట్రేలియా పర్యటనకు భారత్ హాకీ

# అమ్మాయిల టీమ్ ఖరారు



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాలో పర్యటించేందుకు గాను భారత్ మహిళల హాకీ జట్టు ఖరారైంది. ఈ నెల 21 నుండి జరగనున్న ఈ మ్యాచ్‌కు 26 మంది సభ్యులతో కూడిన భారత్ బృందానికి సలీమా టెటె కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఈ జట్టులో తొలిసారి కొత్తగా ఐదుగురు ఆటగాళ్లకు చోటు దొరికింది. వీరిలో జ్యోతి సింగ్, సుజాత కుజుర్, అజ్మీనా కుజుర్, పూజా యాదవ్, మమిమా టెటె తొలిసారి భారత్ సీనియర్ హాకీ జట్టులోకి వచ్చారు.. బన్సారీ సోలంకి, అంజన డుంగేడుంగ్, లాల్ థంట్లాంగే, సాక్షి శుక్లా, ఖైదెమ్ షిలీమ్ చాను, దీపి మోనికా టొప్పో, సోనమ్‌లను స్టాండ్ బై ప్లేయర్లుగా ఎంపికయ్యారు. ఈ నెల 21 నుండి మే 4వ తేదీ వరకూ జరిగే ఈ టోర్నమెంట్‌లో భారత్ జట్టు ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. ఇక భారత్ మహిళల హాకీ జట్టులో సలీమా టెటె (కెప్టెన్), సవితా పూనియా, బిచ్చు దేవి ఖరబమ్ (గోల్ కీపర్లు), జ్యోతి సింగ్, ఇషికా చౌదరి, సుశీలా చాను, సుజాత కుజుర్, సుమన్ దేవి తోడమ్, జ్యోతి, అజ్మీరా కుజుర్, సాక్షి రాణా (డిఫెండర్లు), వైష్ణవి ఫాలేక, నేహా, షర్మిలా దేవి, మనీషా చౌహాన్ సునెలిటా టొప్పో, మహిమా టెటె, పూజా యాదవ్, లాల్‌రెమ్‌నియామి (మిడ్ ఫీల్డర్లు), నవ్‌నీత్ కౌర్, దీపికి, రుతుజా పిసాల్, ముంతాజ్ ఖాన్, బల్జీత్ కౌర్, దీపిక సొరెంగ్, బ్యూటీ డుంగ్‌డుంగ్‌లు ఉన్నారు.

### కెరీర్ బెస్ట్ ర్యాంక్‌కు

# క్రాస్టో-కపిల జోడీ

### పడిపోయిన సింధు, లక్ష్యసేన్

**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ ర్యాంకింగ్స్‌లో భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ బెస్ట్ ర్యాంకుకు దూసుకొచ్చింది. ఫెడరేషన్ విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల జంట కెరీర్‌లో అత్యుత్తమ 17వ స్థానానికి ఎగబాకింది. గత వారం జరిగిన 2025 బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో క్రాస్టో మరియు కపిల క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న తర్వాత ఈ పరిణామం జరిగింది. దీంతో ఈ జంట తమ స్థానాన్ని ఒక స్థానం మెరుగు పరుచుకుని ఇప్పుడు 13 టోర్న మెంట్లలో 46,229 పాయిం ట్లతో ఉన్నారు. మరోవైపు గాయాల కారణంగా బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌కు దూరమైన భారత మహిళల డబుల్స్ జోడీ ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్, పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి తాజా ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం పడిపోయారు. ట్రీసా-గాయత్రి ప్రపంచంలో 10వ స్థానంలో ఉండగా, సాత్విక్-చిరాగ్ ఇప్పుడు 11వ స్థానంలో ఉన్నారు. ఇక సింగిల్స్‌లో టాప్ 10లో భారత్ ప్లేయర్లు ఎవరూ లేకపోవడంతో, ప్రపంచంలో టాప్ 10లో స్థానం సంపాదించిన ఏకైక షట్లర్లుగా ట్రీసా-గాయత్రి జోడీ రికార్డు సాధించారు. నిజానికి, మొదటిసారి భారతదేశంలో అత్యధిక ర్యాంక్ పొందిన ముగ్గురు షట్లర్లు డబుల్స్‌లోనే ఉన్నారు. కాగా దేశం నుండి అత్యధిక ర్యాంక్ పొందిన సింగిల్స్ షట్లర్లు లక్ష్య సేన్ మరియు పివి సింధు, ఇద్దరూ పురుషులు మరియు మహిళల విభాగాలలో వరుసగా 18వ స్థానంలో ఉన్నారు. 2025 బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో సేన్ మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించడంతో రెండు స్థానాలు పడిపోయగా, రెండవ రౌండ్‌కు చేరుకున్న తర్వాత సింధు ఒక స్థానాన్ని వదులుకుంది. హెచ్ఎస్ ప్రణయ్ కూడా ఒక స్థానం దిగజారి ఇప్పుడు పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ ర్యాంక్ 30లో ఉన్నాడు. అయితే యువ ప్రియాంషు రాజవత్ మరియు కిరణ్ జార్జ్ పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో సానుకూల పురోగతి సాధించారు. రాజావత్ రెండు స్థానాలు ఎగబాకి 36వ స్థానంలో ఉండగా, కిరణ్ ఒక స్థానం మెరుగుపరుచుకుని ఇప్పుడు 35వ స్థానంలో ఉన్నాడు.






# మారిన ఆట

### రికార్డులు తారుమారు

### ఐపీఎల్‌లో టాపర్స్ ఛేంజింగ్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. ఎవరూ ఊహించని జట్లు ఈ సీజన్‌లో దూసుకుపోతున్నాయి. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు స్లార్లు ట్రోఫీ నెగ్గిన టీమ్స్ మాత్రం ఐపీఎల్ టేబుల్‌లో చివరికి చేరాయి. అయితే తాజాగా జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్ టాపర్స్ లిస్ట్‌లో పెనుమార్పులు వచ్చాయి. ఐపీఎల్ 2025లో నిన్నటి వరకు జరిగిన మ్యాచ్‌ల ప్రకారం చూసుకుంటే అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో కొత్త ప్లేయర్స్ వచ్చి చేరారు. దీంతో పాటు ఎక్కువ పరుగులు, ఎక్కువ సిక్సర్స్, ఫోర్స్ కొట్టిన వారి జాబితాలో కూడా మార్పులు వచ్చాయి. అటువంటి వాటిలో ఐపీఎల్ 2025లో ఎక్కువ రన్స్ చేసిన వారి జాబితాలో ప్రస్తుతం లక్నో ప్లేయర్ నికోలస్ పురాన్ టాప్ రన్ స్కోరర్‌గా ఉన్నారు. 6 మ్యాచ్‌లలో 349 రన్స్, 215.43 స్ట్రైక్ రేట్‌లో టాప్‌లో ఉన్నాడు. అతని స్థిరమైన బ్యాటింగ్, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 36 బంతుల్లో 87 చేసి నాటౌట్‌గా నిలవడం అతన్ని ఆరెంజ్ క్యాప్ రేసులో ముందంజలో ఉంచింది. ఇక 329 పరుగులతో గుజరాత్ టైటాన్స్ ప్లేయర్ సాయి సుదర్శన్ రెండో ప్లేస్‌లో ఉన్నాడు. ఇక 265 పరుగులతో లక్నో ప్లేయర్ మిచేల్‌మార్ష్ 3వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాతి ర్యాంకుల్లో సన్‌రైజర్స్ ప్లేయర్ హెడ్ ఉండగా, తాజా మ్యాచ్‌లో పంజాబ్‌పై 40 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ అభిషేక్ శర్మ రన్‌స్కోరర్స్ లిస్ట్‌లో పైకి దూసుకొచ్చాడు. ఇక ఈ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారి జాబితా చూసుకుంటే ఐపీఎల్ పాయింట్ల పట్టికలో లాస్ట్ ప్లేస్‌లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ నూర్ అహ్మద్ ఎక్కువ వికెట్లు తీసిన జాబితాలో మాత్రం ముందున్నాడు. ఈ సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచుల్లో 12 వికెట్లు తీసిన నూర్ అహ్మద్ టాప్ ప్లేస్‌లోకి వచ్చాడు. తర్వాత 11 వికెట్లతో లక్నో ప్లేయర్ శార్దూల్ ఠాకూర్ రెండో ప్లేస్‌లో ఉండగా, 10 వికెట్లతో గుజరాత్ ప్లేయర్ ప్రదీప్ కృష్ణ 3వ స్థానంలో ఉన్నాడు. కాగా ఈ సీజన్‌లో అత్యధిక సిక్సర్ కొట్టిన జాబితాను చూసుకుంటే ఇందులోనూ టాప్ స్కోరర్ నికోలస్ పూరన్ ఏ టాప్‌లో ఉన్నాడు. ఈ సీజన్ మొత్తం పూరన్ 31 సిక్సర్లు కొట్టాడు. ఇక రెండో ప్లేస్‌లో పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఉన్నాడు.

ఇతను ఈ సీజన్ మొత్తంలో ఇప్పటి వరకు 20 సిక్సర్స్ కొట్టాడు. ఆ తర్వాత స్థానంలో 15 సిక్సర్లతో లక్నో ప్లేయర్ మిచేల్ మార్ష్ ఉన్నాడు. ఇక ఐపీఎల్ 2025లో ఎక్కువ బౌండరీలు కొట్టిన వారి జాబితా చూసుకుంటే. ఈ కేటగిరీలో గుజరాత్ ప్లేయర్ సాయి సుదర్శన్ టాప్‌లో ఉన్నారు. ఇతను ఈ సీజన్ మొత్తంలో 31 బౌండరీలు కొట్టాడు. ఆ తర్వాత 30 బౌండరీలతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు చెందిన ట్రావిస్ హెడ్ రెండో ప్లేస్ లో ఉన్నాడు. ఇక 28 బౌండరీలతో లక్నో ప్లేయర్ మిచేల్ మార్ష్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

### వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయింగ్‌లో..

# బంగ్లా హ్యాట్రిక్ విజయం

### 34 పరుగుల తేడాతో స్కాట్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో బంగ్లాదేశ్ జట్టు హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. లాహోర్‌లో స్కాట్లాండ్‌తో జరిగిన పోరులో బంగ్లాదేశ్ 34 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 276 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, కెప్టెన్ నిగార్ సుల్తానా 59 బంతుల్లో 83 పరుగులు, 11 ఫోర్లతో అజేయ అర్ధ శతకం చేసి



ఆకట్టుకుంది. ఇక మిగిలిన బ్యాటర్లు ఫర్జాన 57 పరుగులు, 6 ఫోర్లు, షర్మిన్ అక్తర్ 57 పరుగులు, 7 ఫోర్లు కొట్టి హాఫ్ సెంచరీలతో పరుగుల వరద పారించారు. స్కాట్లాండ్ బౌలర్లలో క్యాథరిన్ బ్రైస్ 2 వికెట్లు పడగొట్టింది. అనంతరం 277 పరుగుల లక్ష్య ఛేదనలో స్కాట్లాండ్ మహిళల జట్టు పట్టుదలతో పోరాట పటిమను ప్రదర్శించింది. అయినా ఓటమి తప్పలేదు. స్కాట్లాండ్ మహిళల జట్టు 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 242 పరుగులకే పరిమితమై ఆటను ముగించింది. ప్రియనాజ్ 63 బంతుల్లో 61 పరుగులు, 7 ఫోర్లు, రాచెల్ 73 బంతుల్లో 61 పరుగులు, 5 ఫోర్లతో నాటౌట్‌గా రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో నహిదా 4 వికెట్లు, జన్నతుల్ 2 వికెట్లు తీశారు. కాగా.ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బంగ్లాదేశ్ 6 పాయింట్లతో పట్టిక అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇదే టోర్నమెంట్‌కు సంబంధించి జరిగిన మరో మ్యాచ్‌లో ఐర్లాండ్ 46 పరుగుల తేడాతో థాయ్‌లాండ్ జట్టుపై గెలుపొందింది.

## వాణిజ్యం

# చైనాపై 245% అమెరికా సుంకాలు!



**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** అమెరికా-చైనా మధ్య వాణిజ్యపరంగా తీవ్రస్థాయి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ తరుణంలో చైనాకు చెందిన కొన్ని ఉత్పత్తులపై యూఎస్ సుంకాలను 245 శాతం పెంచే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి. చైనా ప్రతీకార చర్యల ఫలితంగా ఆ దేశ ఉత్పత్తులు ఆ స్థాయి వరకు సుంకాన్ని ఎదుర్కో వచ్చని వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌ను ఉటంకించాయి. అయితే ఇంత భారీగా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పుడు ట్రంప్ మీడియా ఎదుట ప్రకటన చేస్తుంటారు. అయితే ఈసారి అలాంటి హడావుడి ఏదీ కనిపించ లేదు. అమెరికా 145 శాతం నుంచి 245 శాతానికి నిజంగానే సుంకాలు పెంచిందా లేక టైపింగ్ తప్పిదమా..? పలువురు నెటిజన్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వస్తోన్న వార్తలపై డ్రాగన్ స్పందించింది. అసలు సుంకాలు ఎంత అనే విషయాన్ని అమెరికానే అడగాలని విదేశాంగ శాఖ కౌంటర్ ఇచ్చింది. వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు. మా దేశం ఇలాంటి యుద్ధాలు చేయాలని కోరుకోవడం లేదు. అలాగే వాటికి భయపడటం లేదు అని తేల్చిచెప్పింది. ఇప్పటికే అమెరికా నుంచి దిగుమతి అవుతోన్న ఉత్పత్తులపై చైనా 125 శాతం సుంకం విధించిన సంగతి తెలిసిందే. ఇకనుంచి యూఎస్ వేసే టారిఫ్‌లను తాము పట్టించుకోబోమని స్పష్టం చేసిన విషయం విదితమే. ఇదంతా ఒకనంబర్ గేమ్‌గా అభి వర్ణించిన చైనా.. ఈ తతంగమంతాఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన మన సూచీలు.. తర్వాత రాణించాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠానికి చేరడంతో ముున్ముందు ఆర్‌బీఐ రెపో రేటును మరింత తగ్గించొచ్చన్న అంచనాలు బ్యాంక్ స్టాక్స్ రాణించడానికి కారణమయ్యాయి. మరో వైపు అమెరికా-చైనా వాణిజ్యంపై అనిశ్చితి నెలకొనడంతో ఇతర ఆసియా మార్కెట్లు మాత్రం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 76,996.78 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, తర్వాత ఫ్లాట్‌గానే కదలాడింది. ఇంట్రాడేలో 77,110.23 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి, చివరికి 309.40 పాయింట్ల లాభంతో 7,044.29 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 119.05 పాయింట్ల లాభంలో 23,447.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.67గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్



బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్ టెల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర మరింత పెరిగింది. ఔన్సు 3,300 ఔన్సు డాలర్లు దాటి 3,317 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## బోయింగ్‌పై చైనా నిర్ణయం భారత్‌కు మేలు?

**ముంబై, ఏప్రిల్ 16:** బోయింగ్ విమానాల డెలివరీలను స్వీకరించకూడదంటూ తమ దేశ సంస్థలను చైనా ఆదేశించడం భారత్‌కు కలిసొచ్చేలా ఉంది. ఇప్పటికే పంపిణీ వ్యవస్థల్లోని ఇబ్బందుల వల్ల భారత్‌లోని వైమానిక రంగ సంస్థలు విమానాల కొరతతో ఇబ్బందిపడుతున్న వేళ.. బీజింగ్ నిర్ణయం సరికొత్త ఆశలు రేపుతోంది. ప్రస్తుతం చైనా సంస్థలు 100 బోయింగ్ బీ737 మ్యాక్స్ విమానాల డెలివరీల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇదే మోడల్‌ను భారత్‌కు చెందిన ఎయిర్ ఇండియా, ఆకాశ్ ఎయిర్ సంస్థలు ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చాయి. వీటితోపాటు 11 బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్లను కూడా ఎయిర్ ఇండియా ఇప్పటికే ఆర్డర్ పెట్టింది. ఈ నేపథ్యంలో చైనాకు డెలివరీకి సిద్ధమైన వాటిల్లో కొన్ని విమానాలు భారత్‌లోని కస్టమర్లకు మళ్లించవచ్చని వైమానిక రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గతేడాది కూడా బోయింగ్ విషయంలో ఇలానే జరిగింది. ఒకరికని తయారుచేసిన రెండు విమానాలను చివరికి ఎయిర్ ఇండియా, ఆకాశ్‌లకు డెలివరీ చేయాల్సి వచ్చిందన్నారు. ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థ మొత్తం గతేడాది 25బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలను కొనుగోలు చేసింది. మరో 25 విమానాల కోసం షెడ్యూల్ చేసింది. తాజాగా అమెరికాచైనా ట్రేడ్ వార్ నేపథ్యంలో అదనపు డెలివరీలను భారతీయ సంస్థలు పొందే అవకాశం ఉంది. ఇక ఇప్పటికే చైనా కోసం మ్యాక్స్ విమానాలను ఉత్పత్తి చేసేందుకు సియాటెల్‌లో అసెంబ్లీ యూనిట్‌లో ఏర్పాటుచేసిన అదనపు సామర్థ్యం మొత్తం నిరుపయోగంగా మిగిలిపోనుంది. ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ్ సంస్థలు చైనా కోసం తయారుచేసిన విమానాలను, ఈ సంస్థలు ప్రత్యేకంగా ఆర్డర్ చేసిన లోహ విహంగాలను అందు కోనున్నాయి. మరోవైపు బోయింగ్‌కు ప్రత్యర్థి అయిన ఎయిర్‌బస్ సంస్థ రెండు అసెంబ్లింగ్ లైన్లను నిర్వహిస్తోంది. వీటిల్లో ఏ320 రకాలను నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలో తమకు విమానాల డెలివరీలను పెంచాలని బీజింగ్ ఈ సంస్థను కోరనుంది. ఇంతకాలం బోయింగ్ విమానాల డెలివరీల్లో జాప్యం ఆకాశ్ ఎయిర్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తోంది. ఆ సంస్థ ప్రస్తుతం, తమ సమీప భవిష్యత్తు అవసరాలకు మించి పైలట్లను నియమించుకొంది. దీంతో కొంత మేరకు సిబ్బందికి పని లేకుండా పోతోంది. ఇక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ్ సంస్థలకు అదనపు విమానాలను కొనుగోలు చేయగల ఆర్థిక సామర్థ్యం ఉంది.




## లగ్జరీ బ్రాండ్ల మోసాన్ని బయటపెట్టిన చైనీయులు..

**చైనా, ఏప్రిల్ 16:** ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం రోజు రోజుకీ తారాస్థాయికి చేరుతోంది. ఒక దేశంపై మరో దేశం భారీగా సుంకాలు విధించుకుంటూ తగ్గేదేలే అంటున్నాయి. అయితే తయారీ రంగానికి పెద్దన్నగా ఉన్న చైనా నుంచి అమెరికన్లకు పెద్ద ఎత్తున వస్తువులు ఎగుమతి అవుతాయి. ఈ క్రమంలో సోషల్ మీడియాలో అమెరికా బ్రాండ్లపై చైనా జోరుగా ట్రోల్స్ చేస్తోంది. ప్రస్తుతం ఈ ట్రోల్స్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోన్నాయి. టారిఫ్‌లు పెంచడంతో ధరలు కూడా భారీగా పెరుగుతాయి. తక్కువ ధరకు లభించే వస్తువు కూడా రెట్టింపు ధర చెల్లించి కొనాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే చైనీయులు అమెరికన్ బ్రాండ్ల ధరల అసలు మతలబుని బయటపెడుతున్నారు. చైనాలో తక్కువ ధరకే లగ్జరీ వస్తువులు తయారవుతున్నాయని, కానీ అమెరికాలో అవే వస్తువులు ఖరీదైన ధరలకు అమ్ముడవుతున్నాయని వెల్లడిస్తున్నారు. ఉదాహరణకు వెయ్యి డాలర్ల విలువైన వస్తువు అమెరికాలో 38వేల డాలర్లకు అమ్ముడవుతోందని పేర్కొన్నారు. ఈ విషయంపై చైనీయులు పలు విడియోలు రూపొందించారు. అలాగే ట్రంప్ నినాదం 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్'ని వ్యంగ్యంగా చూపిస్తూ విడియోలు చేస్తున్నారు.



## ఎన్‌సిఎస్ పోర్టల్‌తో స్విగ్గీ జోడి..

**ముంబై, ఏప్రిల్ 16:** దేశంలోనే అతి పెద్ద ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫాంలలో ఒకటైన స్విగ్గీతో కేంద్రకార్మిక, ఉపాధిమంత్రిత్వ శాఖ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా ఉపాధి అవకాశాలను బలోపేతం చేసే విస్తృత చొరవలో భాగంగా ఈ అవగాహనా ఒప్పందం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 500కి పైగా నగరాల్లో స్విగ్గీ సేవలు అందిస్తుంది. పలు రంగాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధిని సృష్టించడంలో స్విగ్గీ కీలక పాత్ర పోషిస్తోంది. దాదాపు 5 కోట్ల ఉద్యోగాలు ఈ ప్లాట్‌ఫామ్ అందిస్తుంది. లేబర్ మార్కెట్‌లో డిమాండ్, సరఫరా మధ్య అంతరాన్ని తగ్గించడానికి మంత్రిత్వ శాఖ ప్రైవేట్ ఏజెన్సీలతో కుదుర్చు కుంటున్న ఒప్పందాల శ్రేణిలో భాగంగా ఈ అవగాహన ఒప్పందం చేసుకుంది. దీనిపై కేంద్ర కార్మిక, పర్యావరణ మంత్రి మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ ఉద్యోగార్థులకు సింగిల్‌విండో వ్యవస్థగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 31 కోట్లకుపైగా వ్యక్తుల డేటా ఇందులో ఉంది. కంపెనీల యజమానులు బాహ్యంగా ఉద్యోగ ప్రకటనలు చేయాల్సిన అవసరం లేకుండా లేబర్ కోసం ఇందులో నేరుగా ఎంపికలు చేసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. ఎన్‌సిఎస్ పోర్టల్ నియామక ప్రక్రియను క్రమబద్ధీకరిస్తుంది. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు సమగ్ర వేదికగా పనిచేస్తుందని మంత్రి మాండవీయ పేర్కొన్నారు. ఆయా కంపెనీల యజమానులు ఎన్‌సిఎల్ పోర్టల్‌ను యాక్సెస్ చేయవచ్చు. తద్వారా వారికి అవసరమైన అర్హతకలిగిన అభ్యర్థులను తక్షణమే గుర్తించడానికి అవకాశంఉంటుంది. ఇది దేశంలో ఉద్యోగ ఎంపికలు, నియామకాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందని ఆయన అన్నారు. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో స్విగ్గీ ఒక్కటే 10నుంచి 12లక్షల కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని అంచనా వేశారు. ఇలాంటి అవగాహన ఒప్పందాలపై సంతకం చేయడానికి మరిన్ని సంస్థలు సిద్ధంగా ఉన్నాయన్నారు. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎన్‌సిఎస్‌పోర్టల్ ప్రముఖ వేదికగా మారుతుందని, లక్షలాదిమంది యువతకు ఉపాధిని అందిస్తూనే యజమానులు తమ శ్రామికశక్తి అవసరాలను తీర్చడంలో ఈ పోర్టల్ సహాయపడుతుందని మంత్రి మాండవీయ తెలిపారు.




## 'ఎక్స్'కు పోటీగా ఓపెన్‌ఏఐ సోషల్ మీడియా..

**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ త్వరలో సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ను తీసుకురావాలని చూస్తోంది. ఎక్స్ లాంటి సామాజిక మాధ్యమ వేదికను పరిచయం చేయాలని చూస్తోందని సమాచారం. దీనికోసం ఇప్పటికే కసరత్తులు మొదలయ్యాయి. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు పలు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఓపెన్‌ఎఐ కొత్త సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని తెలుస్తోంది. కంపెనీ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ ఈ ప్రాజెక్ట్ కోసం బయటివ్యక్తుల నుంచి అభిప్రాయాల్ని ప్రైవేట్‌గా కోరుతున్నట్లు సమాచారం. అయితే ఈ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ను స్వతంత్రంగా తీసుకొస్తారా? లేదా చాట్‌జీపీటీలో విలీనం చేస్తారా? అనే విషయం తెలియలేదు. శామ్ ఆల్ట్‌మన్, ఎలాన్ మస్క్‌ల మధ్య గత కొంతకాలంగా విభేదాలు ఉన్న సంగతి తెలిసిందే. లాభాపేక్ష లేని సంస్థను తీర్చిదిద్దుతామని చెప్పి మాట తప్పారంటూ శామ్ ఆల్ట్‌మన్‌పై విమర్శలు చేసిన మస్క్, ఈ వ్యవహారంలో దావా కూడా వేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌కు పోటీగా కొత్త వేదికను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.